15-07Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:33 AM Page 1

fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

15-7-2023 శనివారం సంపుటి : 29 సం
చిక : 165, పేజీలు : 10+6 వెల : 6.50

PUBLISHED FROM SRIKAKULAM
VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM



శుక్రవారం ప్యారిస్‌లో ప్రధాని మోడీని ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ ది లెజియన్ ఆఫ్ ఆనర్'తో సత్కరిస్తున్న దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్

## ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

**ప్యారిస్, జులై 14:** ప్రధాని మోడీకి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆదేశ అత్యున్నత పురస్కారం ప్రధానం చేసింది. రెండురోజుల అధికార పర్యటనలో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్యారిస్‌లో అనేకకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం గ్రాండ్‌క్రాస్ ఆఫ్‌ది లెజియన్ ఆఫ్ ఆనర్ పురస్కారం ఆదేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేతులమీదుగా ప్రధానం చేసారు. ఇండో ఫ్రెంచ్ భాగస్వామ్యానికి నిదర్శనంగా ప్రధాని మోడీకి ఈ పురస్కారం ప్రధానం చేసినట్లు ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అత్యున్నతస్థాయి దేశసేవలు అందించి నందుకుగాను ఈపురస్కారం ప్రధానం చేస్తారు. భారత్, ఫ్రాన్స్ మధ్య విభిన్నరంగాల్లో ఏర్పడిన మైత్రీబంధం, ఇరుదేశాల మధ్య ≫2

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం

### అధిక ఉత్పత్తికి నూతన యాజమాన్యపద్ధతులు

### కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి జాతీయ అవార్డు

### చిరుధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం: సీఎం జగన్

**విజయవాడ.జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం రంగంలో అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్ధతులు అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం ఉండాల న్నారు. వ్యవసాయ. ఉద్యానశాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం సీఎంజగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వందశాతం సూక్ష్మ సేద్యాన్ని అమలు చేస్తూ ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించి నందుకు వైఎస్సా ఆర్‌కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి కేంద్ర వ్యవసాయశాఖ అవార్డును ప్రకటించింది. ఆ అవార్డును సూక్ష్మనీటి పథకం పీవో సీబీ హరినాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖాధికారులు సీఎం జగన్‌కు చూపించారు. వారిని సీఎం జగన్ అభి నందించారు. చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్(చిరుధాన్యాల) క్లస్టర్లు, మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు. ఎగుమతి అవకాశం ఉన్న వరివంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. 2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు. రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సీఎం జగన్ వెల్లడించారు. ఆర్బీకెల్లో కియోస్క్‌ల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రయోజనం కల్పిస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా జిల్లాకు ఒక్కటిగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిదిరకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమికస్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారుచేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు ≫2



శుక్రవారం సూక్ష్మసేద్యంలో అవార్డు సాధించిన అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్




## చంద్ర 'యానం'

- 16.6 నిముషాల్లోనే కక్ష్యలోకి
- 'బాహుబలి' రాకెట్ సాధించిన విజయం
- రోవర్ బయటకు వచ్చిన తర్వాత చంద్రునిపై పరిశోధనలు
- ప్రపంచానికి అద్భుతమైన సమాచారం అందించగలమని శాస్త్రజ్ఞుల అంచనా
- ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ ప్రజలు జేజేలు
- ప్రధాని మోడీ, ప్రముఖుల అభినందనలు
- ఇది భారత్ సరికొత్త చరిత్ర: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. 15 ఏళ్ల శాస్త్రవేత్తల కఠోర శ్రమ ఫలించే రోజు దగ్గరయింది. జాబిలమ్మపై పరిశోధనలు 'మీరే కాదు మేము కూడా చేయగలం' అంటూ మరోసారి అమెరికా, రష్యా, చైనాలకు భారత్ గట్టిగా సమాధానమిచ్చింది. ముఖ్యంగా మన అంతరిక్ష పరిశోధనలకు అడుగడుగునా అడ్డుతగులుతున్న కొన్ని అగ్రరాజ్యాలకు ధీటైన జవాబిచ్చింది. 2008లో మొదటి చంద్రయాన్-1 ప్రయోగం జరిగినప్పుడు చంద్రునిపై మన మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ పడినప్పుడు భారత పతాకం విచ్చుకునేలా డిజైన్ చేయాలని అంతరిక్ష పితామహుడు అబ్దుల్‌కలామ్ సూచించారు. అది ముచ్చటగామూడోసారి ≫2




గ్లోబల్ ఇ-కామర్స్‌ను శుక్రవారం విశాఖలో ప్రారంభిస్తున్న మంత్రి అమర్నాథ్

## వెయ్యి ఎకరాల్లో టాయ్ పార్క్

### టాయ్స్ ఎక్స్‌పోర్ట్‌హబ్‌గా ఎపి

### గ్లోబల్ ఇ-కామర్స్‌లో అడుగుపెట్టిన పల్స్‌ప్లష్

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వెయ్యి ఎకరాల్లో టాయ్‌పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సంప్రదించి త్వరలోనే దీనిపై ఒకనిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గాజువాక గ్రీన్‌సిటీలో ఉన్న పల్స్‌ప్లష్ బొమ్మల కంపెనీ డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హోస్బ్రో, స్పిన్ మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్ ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను ఎగుమతులు చేసేందుకు వీలుగా గ్లోబల్ ఈ-కామర్స్‌ను శుక్రవారం మంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల తాను శ్రీసిటీలో పర్యటించినప్పుడు దేవంలో బొమ్మల మార్కెట్ ఉన్న ప్రాధాన్య ఏమిటో తెలిసిందని దేశవా ్యప్తంగా ఏడాదికి ఏడునుంచి 8 ఆంధ్రప్రదేశ్ టాయ్స్ ఎక్స్‌ర్ట్ హాబ్‌గా మారనుందని ఆయన తెలిపారు. ఎపిలో టాయ్‌పార్క్ ఏర్పాటుచేయడం వలన 30 నుంచి 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో బొమ్మల ఎగుమతికి తనకెంతో ఆనందంగా ఉందని అమర్నాధ్ చెప్పారు. ఈ సందర్భంగా పల్స్‌ప్లష్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ ప్రెసిడెంట్ అజయ్‌సిన్హా మాట్లాడుతూ బొమ్మలు తయారీపై తనకు మక్కువ ఎక్కువ అని సుమారు 30 సంవత్సరాల నుంచితాను ఈ రంగంలో దేశ, విదేశాలల్లోని అనేకసంస్థలలో కీలక భాద్యతలు పోషించానన్నారు. 1955లో నోయిడాలో బొమ్మలను తయారుచేశామని అప్పట్లో దేశంలో డిస్నీ లైసెన్స్ తనసంస్థకుమాత్రమే ఉండేదని తెలిపారు. 1997 నుంచి 2000 తయారుచేయాలన్నదే తన లక్ష్యమని అయితే ఆ సమయంలో ముడిసుకు సమస్య ఎదుర్కోవలసి వచ్చిందనిఅన్నారు. ఎన్ని కష్టనస్టాలువచ్చినా నాణ్యమైన బొమ్మల తయారీలో వెనుకడగు వేయకూడదన్న లక్ష్యం ఒకపక్క చైనా బొమ్మలకు ధీటుగా భారతదేశ అత్యంత నాణ్యమైన ప్రమాదరహితమైన బొమ్మలు తయారుచేసి మార్కెట్లోకితేవాలన్న సంకల్పంతో తాను రెండువేల 2011-12 మధ్య తిరుపతి దగ్గర ఉన్న శ్రీ సిటీలో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీకి శ్రీకారం చుట్టానని చెప్పారు. శ్రీసిటీలో కేవలం ఐదు ఎకరాల్లో ఏర్పాటుచేసిన పరిశ్రమలో ఎగుమతులకు అనువైన బొమ్మల తయారుచేస్తున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. ఆ తర్వాత కాకినాడలో 300 ఎకరాల్లో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తునజరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెద్ద ఎత్తున రావడంతోతమ కార్యకలాపాలను విశాఖపట్నం నగరానికి మార్చు కున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. విశాఖలో ప్రస్తుతం నడుస్తున్న తమ కంపెనీని మరింతగా విస్త రించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలకోసం ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం విశాఖలో తయారువుతున్న బొమ్మలను స్వదేశీయులేకాకుండా, విదేశాలలో ఉన్న చిన్నారులకు గ్లోబల్ ఈ-కామర్స్‌లోని డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హోస్బ్రో, స్పిన్‌మాస్టర్ తదితర వ్యాపార సం స్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## సంస్కృతం పవిత్రమైన భాష

### కేంద్రప్రభుత్వం సంప్రదాయ భాష ప్రోత్సాహానికి సమకారం: ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**తిరుపతి,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ఐదువేల మాట్లాడే భాషల భాండాగారాన్ని కలిగి ఉన్నప్పటికీ, సంస్కృతం మాత్రమే పవిత్రమైన భాషగా పరిగణించబడుతున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఇది చాలా పురాతన సాహిత్యం, జ్ఞానం ,సంస్కృతి యొక్క ప్రాధమిక మూలంగా నిలిచిందన్నారు. సంస్కృత భాషను ప్రోత్సహించడానికి దేశంలోని వందలాది విద్యాసంస్థల్లో సంస్కృతం బోధించబడుతూ ఒక సబ్జెక్ట్‌గా కొనసాగుతోందని గుర్తు చేశారు. ఈ భాషను ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా తన నోడల్ ఏజెన్సీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ న్యూఢిల్లీ ద్వారా అనేక పథకాలు అమలుచేస్తోందని అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సదస్సు ముగింపుకు ముఖ్య అతిధిగా గవర్నర్ జస్టిస్ నజీర్ ≫11



శుక్రవారం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో తాళపత్రగ్రంథాలను పరిశీలిస్తున్న గవర్నర్ నజీర్

## ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఫలితాలు విడుదల

### ఆగస్టు 2నుంచి ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 5,028 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పూర్తి పకడ్బందీ వాతావరణంలో ఈ పరీక్షలను నిర్వహించారు. అధికారులు పరీక్షల సమయంలో పలు పర్యాయాలు తనిఖీలు నిర్వహించారు. నిఘా ఏర్పాటు చేసారు. అన్ని పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ స్వయంగా తనిఖీలు చేసారు. ఈ పరీక్ష ఫలితాలను రికార్డు స్థాయిలో ప్రకటించి. ఎంపికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు. ఈ పరీక్షా ఫలితాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు విడుదలచేసారు. మొత్తం111 గ్రూపు-1 ఉద్యోగాల కు 259 మందిని ≫2

## నా 'మహాశక్తి' రథసారథులు ఆడబిడ్డలే



శుక్రవారం చంద్రబాబుకు శాలువాకప్పి సత్కరిస్తున్న వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ తదితరులు

### మహిళల జీవితాలు మార్చటమే లక్ష్యం

### జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం నాశనం

### మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో చంద్రబాబు

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఆడబిడ్డల అభివృద్ధి, సంక్షేమం కోసమే 'మహాశక్తి'ని తీసుకురాబోతున్నామని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించినపుడు ఈ మహాశక్తి రథసారధులుగా ఎంతోమంది ముందుకు పోవటానికి ఎంతోఉత్సాహంగా వచ్చారని అందుకు శుభాకాంక్షలు అని అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో మహిశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభ సభలో చంద్రబాబు మహిళల నుద్దేశించి ప్రసంగించారు. తెదేపా రాకముందు, వచ్చిన తర్వాత మహిళల ప్రాధాన్యత గతాన్ని గుర్తుచేసుకుని భవిష్యత్తుకు నాంది పలకాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. తాను అధికారంలోని ఉండగా పలు పబ్లిక్ పాలసీలు తీసుకొచ్చానని, వాటి విధానాల వల్ల ఇవాళ హైదరాబాద్ భారతదేశంలో నెంబర్1 గా తయారైందంటే ఆరోజు నేనిచ్చిన విజన్‌యే కారణమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన తెలుగు జాతిబిడ్డలు ప్రపంచం అంతా వెళ్లారంటే ఆరోజు వారికి ఐటిని ఒక ఆయుధంగా ఇచ్చానన్నారు. ఇవాళ ఆ ఐటి ఆయుధం నాలెడ్జ్ ఎకానమీలో ఎక్కడిపోయినా బ్యాక్‌బోన్‌గా తయారై ప్రపంచంలోనే ఒక పారిశ్రామికవేత్తలు కావాలన్నా, ఒక సంపద సృష్టించాలన్నా సునాయా సంగా చేయగలుగుతున్నారంటే 25 ఏళ్లకిందట నేనిచ్చిన విజన్ అదిఅన్నారు. ఇవాళ అందుకనే ఆన్నీ ఆలోచించి ఒక కార్యక్రమం తీసుకున్నానని, అదో మహాశక్తి' అని అన్నారు. ఈ పేరు కూడ నా మనసులోంచి వచ్చిందేనని అన్నారు. ≫2

## మద్య నిషేధం పేరుతో కోట్లు గడిస్తున్న సర్కార్

### తణుకు 'వారాహి' యాత్రలో పవన్

6లో



శుక్రవారం తణుకులో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్

15-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1



# చంద్ర 'యానం'

≫ భారత్ జెండా జాబిల్లిపై రెపరెపలాడే రోజు వచ్చేస్తోంది.. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 2గంటల 35 నిమిషాల 13 సెకన్లకు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్వీఎం3-ఎం4 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. అది అలా దూసుకెళ్లడమే కాదు. 150కోట్ల దేశ ప్రజల ఆశలను మోసుకెళ్లింది. మన బాహుబలి రాకెట్‌కువిజయాలు కొత్తకాదు. ప్రయోగ సమయాన 43.5 మీటర్ల ఎత్తు 642 టన్నుల బరువు, 4మీటర్ల వ్యాసంతో కూడిన ఈ భారీ రాకెట్.. 3895కిలోలబరువున్న చంద్రయాన్-3నిఅంతరిక్షంలోకివడివడిగా తీసుకెళ్లింది.

**దూసుకెళ్లో తగ్గేదేలే..**

ఘన, ద్రవ, క్రయో ఇంధనాలతో కూడిన మూడు దశల బాహుబలి రాకెట్ శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిమిషాల్లోనే నిలబెట్టింది. ఇటీవల రెండుసార్లు ఏకంగా ఒకటి కాదు 36 చొప్పున ఉపగ్రహాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు మోసుకెళ్లిన ఈ రాకెట్‌కు కేవలం ఒక్క ఉపగ్రహం ఒక లెక్కా.. ఏమిటి.. అంటూ ఇది దూకుడు ప్రదర్శించింది. లాంచ్ వెహికల్ మార్క్3-మిషన్4 రాకెట్ అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జీఎస్ఎల్వీ మార్క్3 పేరుతో ఉన్న ఈ రాకెట్‌ను ఎల్వీఎం3-ఎం4గా పేరు మార్చారు. పేరు మారిన తర్వాత వరుసగా ఈ సిరీస్‌లో ఇది నాలుగో విజయం కావడం విశేషం.

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన రాకెట్ ఒక్కో దశను విజయవంతంగా ముగించుకొని అంతరిక్ష యానం చేసింది. కౌంట్‌డౌన్ పూర్తవగానే రాకెట్‌కు ఇరువైపులా ఉన్న బలమైన ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనాన్ని కలిగి ఉన్న స్ట్రాపాన్ మోటార్లు అంటుకున్నాయి. ఆ తర్వాత 108 సెకన్లకు ఎల్110గా పిలిచే 110 టన్నుల ద్రవ ఇంధనం కౌంట్‌డౌన్ సమయంలో కూర్చిన రెండో దశ అంటుకుంది. 127 సెకన్లకు రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. అప్పటి రాకెట్ అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరం వెళ్లిపోయింది. 194 సెకన్లకు రాకెట్ పైభాగంలో ఉపగ్రహానికి మూతగా ఉన్న హీట్ షీల్డ్ విడిపోయింది. రాకెట్ ప్రయోగం జరిగిన 305 సెకన్లకు రెండవ ద్రవ ఇంధన దశ విడిపోయింది. మరో రెండు సెకన్ల వ్యవధిలోనే కీలకమైన క్రయో ఇంధన దశ మండుకుంది. ఈ దశ ప్రయాణం మీదనే ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు దృష్టి పెట్టారు. సి25గా పిలిచే మూడవ దశలో క్రయో ఇంధనం కూర్చి ఉన్నారు. ఈ దశ అత్యంత చేసవతంగాను, సుదూరంగాను నడిచింది. నిర్దేశించిన కక్ష్యకు ఉపగ్రహాన్ని చేర్చాలంటే క్రయో ఇంజన్ దశ అత్యంత కీలకమైనది. మన శాస్త్రవేత్తలను ఇబ్బందులు ఇబ్బంది పెట్టిన దశ కూడా ఇదే. అయితే శుక్రవారం నాటి ప్రయోగంలో క్రయో ఇంజన్ దశ శాస్త్రవేత్తల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నడిచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 954 సెకన్లకు ఈ క్రయో దశ విడిపోయింది. ఆ తర్వాత 15 సెకన్లలో చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలు రాకెట్‌లోని కీలక కెమెరాలు చిత్రీకరించి భూకేంద్రానికి పంపించడం శ్రీహరికోటలో పెద్ద తెరల మీద శాస్త్రవేత్తలు, మీడియా వారు వీక్షించడం, చప్పట్ల మోత వినిపించడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతరిక్షంలోని భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 36500 కిలోమీటర్ల భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహం క్షేమంగా చేరింది.



ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపిస్తున్న జితేంద్రసింగ్, సోమనాథ్

**ఇక సాఫ్ట్ ల్యాండింగే మిగిలింది**

ప్రస్తుతం అంతరిక్షంలోని భూబదిలీ కక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం 24రోజుల పాటు భూమిని చుట్టి చంద్ర కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. చంద్రుని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉపగ్రహంలోని ప్రొపల్షన్ మాడ్యూల్ క్రమంగా చంద్రుని సమీప ప్రాంతానికి వెళ్లి అక్కడ ల్యాండర్‌ను విడిచిపెడుతుంది. ఈ ల్యాండర్ చంద్రుని దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా ఆగస్టు 23 లేదా 24 తేదీలలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ప్రపంచంలోని ఏ దేశమూ పరిశోధన చేయని చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ క్షేమంగా, భద్రంగా దిగితే మనం మిగిలిన మూడు దేశాలతో సమానమవుతాం. చంద్రయాన్-2 ఉపగ్రహప్రయోగంలో అదిజరగలేదు.క్రాష్ ల్యాండింగ్ జరగడంతో అప్పట్లో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పేలిపోయాయి. అయితే రాకెట్ వేగం ఎంత ఎక్కువగా ఉంటుందో సాఫ్ట్ ల్యాండింగ్ సమయాన శాటిలైట్ అంత తక్కువవేగంగా చంద్రునిపై దిగాల్సి ఉంది. శుక్రవారంఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మన రాకెట్ వేగం సెకనుకు 10 కిలోమీటర్ల కన్నా ఎక్కువగా ఉంది. చంద్రునిపై ల్యాండర్ దిగే సమయాన దాని వేగం సెకనుకు కేవలం 0.5 మీటర్లుగా ఉంటుంది. ఇంత సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ దిగిన తర్వాత కొన్ని సెకన్ల వ్యవధిలో అందులోని బుల్లి రోవర్ బయటకు వస్తుంది. ఆ రోవర్ కొంతమేర చంద్రునిపై నడిచి పరిశోధనలు చేస్తుంది. ఇప్పటికే మనం చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు కనుగొన్నాం. ప్రస్తుత ప్రయోగించిన రోవర్‌కూడా చంద్రునిపై దిగి పరిశోధన చేసే అందులోని కెమెరాలు ల్యాండర్‌కు సమాచారమిస్తాయి. అదే సమయాన ల్యాండర్‌లో అమర్చిన కెమెరాలు రోవర్‌కు సమాచారం అందిస్తాయి. ఈ రెండు సమాచారాలను అందుకున్న ఇస్రోశాస్త్రవేత్తలు విశ్వ వ్యాప్తంగా ఉన్న ఎందరో శాస్త్రవేత్తలకు ఈ అరుదైన సమాచారం అందించనుండటంతో అది అద్భుతంగా జరగాలని శుక్రవారం దేశ ప్రజలంతా కోరుకుంటున్నారు.

**ప్రధానితో పాటు పలువురు అభినందనలు**

చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీతో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలను అభినందించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి జితేంద్రసింగ్ మొదట సోమనాథ్‌ను అభినందించారు. అనంతరం ఇద్దరూ వేదిక పైకెక్కి విజయానికి చిహ్నంగా ఫొటోలకు ఫోజులిచ్చారు. శ్రీహరికోటలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లేటప్పుడు భారత్ మాతాకీ జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రయాన్-3 కక్ష్యకు చేరిన వెంటనే టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అక్కడికి కొంచెం దూరంలోని వీక్షకుల గ్యాలరీలో ఎండలో క్రిక్కిరిసిన జనం ఈ ప్రయోగాన్ని అద్భుతంగా ఆనందంగా పులకించిపోయారు.

# ఎక్కువ ఫలసాయం

≫ మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటా యన్నారు.టమోటోను నిత్యావసర వినియోగం తో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎం పికచేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్ప త్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు.ఈ పరిస్దితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ., టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పం టల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటిం గ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టు బాటు ధర రాని పక్షంలో ధర స్దిరికరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం లో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సీఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సీఎం జగన్ స్పష్టం చేసారు.రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చి తంగా అమలు చేయాలన్నారు రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు అం దించినట్లు తెలిపారు.రైతు భరో,కిసాన్ యోజన కింద రూ.7,220 కోట్లు అందించామన్నారు. రైతులకు యూనివర్శల్ బీమా పథకం కల్పించిన ఒకే ఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.ఏపీ సీడ్స్‌కు జాతీయ స్దాయిలో అవార్డులు లభిం చాయన్నారు.విత్తనాల రాయితీకి రూ.200కోట్లు కేటాయించామన్నారు.ఆర్బీకెల ద్వారా రూ.450 కోట్లు విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నా మన్నారు.ఆర్బీకెల్లో 50వేలటన్నుల ఎరు వు లను నిల్వ చేస్తున్నామన్నారు.వ్యవసాయ సలహా మండళ్ళను ఏర్పాటు చేసామన్నారు.వాటర్ గన్స్ అవసరమే రాలేదన్నారు. రూ.6.01లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసామన్నారు. 9లక్షల మంది కౌలు రైతులకు లబ్ది చేకూరింద న్నారు.3.50లక్షల మంది సన్నకారు రైతులకు రాయితీలపై స్ప్రేయర్లు,డ్రోనుల ద్వారా పురుగుమందుల పిచికారి చేసేలా చర్యలు,ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తా మన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు.చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సహకం అంది స్తామన్నారు.రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధా నాలను అభినందించిందన్నారు.ఈ అంశాలను సీఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావిం చారు.వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్దిక బడ్జెట్‌లో కేటాయిం చారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436కోట్ల కేటాయించారు. 8,837 రైతుభరోసా భవనాలు,వివిధ స్దాయిలో ఉన్నా యన్నారు. 155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలాకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు.మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూ రయ్యాయన్నారు,2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవా ర్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబ డ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తిం చామన్నారు.మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్దాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు.ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేప ట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిం దన్నారు.అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరి త్రను సృష్టిస్తున్నాయన్నారు..ఆర్‌బికెఛానల్,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్దాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సం వత్సరంలో గులాబ్ తుఫాను,నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155లక్షల మెట్రిక్‌టన్నులు నమో దైందన్నారు. 2022-23ఆర్దిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. వ్యవసాయ శాఖమంత్రి గోవర్దన్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కెఎస్ జవహారెడ్డి,అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,వ్యవసాయశాఖసలహాదా రుడు తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖముఖ్య కార్య దర్శి గోపాలకృష్ణదివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ పి,హారికిరణ్,ఉద్యానవన శాఖ కమి షనపర్ ఎస్ఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించడానికి శ్రీహరికోటలో క్రిక్కిరిసిన జనం

# ఇస్రోకి 'మూడొచ్చింది'

## చంద్రయాన్-3 ప్రయోగంలో అంతా మూడు సంఖ్యే

**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి శుక్రవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఈ సారి మూడు సంఖ్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉపగ్రహం పేరే చంద్రయాన్-3. ఇందులో ల్యాండర్, రోవర్‌తో పాటు ప్రొపల్షన్ మాడ్యూల్ అనే మూడు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిండిన పరికరాలను పంపించారు. దీనికి తోడు మన రాకెట్ పేరు కూడా ఎల్‌వీఎం3 అని వేరే చెప్పక్కర్లేదు. చంద్రయాన్ ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత మూడు ప్రయోగాలకు ముగ్గురు ప్రముఖులు ఛైర్మన్లుగా వ్యవహరించారు. మొదటి ప్రయోగానికి జి.మాధవన్ నాయక్, చంద్రయాన్-2కు కె.శివన్, ప్రస్తుతం ముచ్చటగా మూడవ ప్రయోగానికి ఎస్.సోమనాథ్‌లు ఇస్రో ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మూడు చంద్రయాన్ ప్రయోగాలు చేపట్టిన రాకెట్లు మూడు పేర్లతో రూపొందించడం మరో విశేషం. తొలి ప్రయోగం పిఎస్ఎల్‌వి సి-11 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. రెండవ చంద్రయాన్ జిఎస్ఎల్‌వి మార్క్3 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. మూడవ ప్రయోగం ఎల్‌వీఎం3-ఎం4 పేరుతో రాకెట్‌ను నిర్మించి శుక్రవారం గగన తలానికి గురిపెట్టి వదిలారు. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగంలో మూడు కీలక పరిశోధనలు ఉన్నాయి. అందులో ఒకటి ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలోని భూకక్ష్యలో పరిభ్రమిస్తోంది. రెండవది చంద్రుని కక్ష్యలో ప్రవేశించి కొన్నిరోజుల పాటు జాబిల్లి చుట్టూ తిరగాల్సి ఉంది. మూడోది చంద్రునిపై దిగే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై తిరుగుతూ పరిశోధనలు చేయాల్సి ఉంది. ఈవిధంగా చంద్రయాన్-3 పేరుకు తగ్గట్లే మూడు సంఖ్య ఈ సారి ప్రాధాన్యతను కలిగి ఉంది.

# ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

≫ నెలకొన్న దౌత్యబంధాలకు నిదర్శనంగా మోడీకి ఈపురస్కారం ప్రధానం చేసారు. మానవహక్కులు, పత్రికా స్వేచ్ఛ, మానవతాదృక్పథం, ప్రభుత్వ పరంగాపర్యటనలు వంటివాటినిఈ పురస్కారానికి కొలమానంగా తీసుకుంటారు. శుక్రవారం మోడీ ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. బాసి ల్లీడబేగా పిలిచే ఈ కార్యక్రమాల్లో మోడీ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఫ్రాన్స్ సెనేట్ నాయకులను కలుసుకున్నారు. ఫ్రెంచ్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్‌తో భేటీ అయ్యారు. భారతీయ సంతతి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మాక్రాన్ ఇచ్చిన ప్రైవేటు విందులో పాల్గొన్నారు. మాక్రాన్‌తోపాటు ఆయన భార్య బ్రిగెట్టి మాక్రాన్‌కూడా ఈ విందులో పాల్గొన్నారు. ప్యారిస్‌అధ్యక్ష భవనం ఎలిసీ ప్యాలెస్‌లో మోడీ గౌరవార్థం ఈ విందు ఇచ్చారు.

# ఫలితాలు విడుదల

≫ మౌఖిక(ఇంటర్వూ)లకు ఎంపిక చేసారు. వీరిలో 39మందిని స్పోర్ట్ కోటా ఎంపిక చేసినట్లు తెలిపారు.అభ్యర్దులకు ఆగస్టు 2నుంచి ఇంటర్వూలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షా ఫలితాలు ,ఇంటర్వూలకు ఎంపికైన అభ్యర్దుల జాబితాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచారు.ప్రతి అభ్యర్ధి పేరును ఊరును నెంబరును పూర్తి వివరాలతో పొందు పరిచారు.

## వారం - వర్జ్యం

**15-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
త్రయోదశి రా.08-08; మృగశిర రా.12-45
శేష వర్జ్యం ఉ.07-09
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# నా 'మహాశక్తి' రథసారధులు ఆడబిడ్డలే

≫ ఈ మహాశక్తి ఈ రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళల జీవితాన్ని మార్చటమేకాకుండా మీకుటుంబాలను అభివృద్ధి చేసే శక్తి మీ చేతికి ఇస్తున్నానని అన్నారు. తొలిసారిగా 1986లో మన నాయకుడు ఎన్టీఆర్ ఆలోచించి బిడ్డలంతా సమానమని, మగ, ఆడపిల్లలకు సమానంగా ఆస్తిహక్కులు ఉండాలని నిర్ణయించారన్నారు. ఆపై 30 ఏళ్లకు దేశంలో అది చట్టంగా వచ్చిందన్నారు. అంతేకాకుండా పద్మావతీ మహిళా యూనివర్సిటీని పెట్టి దేశంలోనే గొప్ప ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి కి.మీకు ఒక ఎలిమెంటరీ స్కూల్ పెట్టామని, 2 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5 కి.మీకు ఒక హైస్కూల్‌ను పెట్టింది తెదేపా ప్రభుత్వమే అన్నారు. అదేవిధంగా మండలానికి ఒక జూనియర్ కళాశాల, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కళాశాల,జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 8,9,10 చదువుకునే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చామన్నారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33శాతం రిజర్వేషన్లు అమలుచేశామన్నారు. మన జనాభాలో సగం మహిళే అని, వీరికి తిరుగులేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలను కండక్టర్లుగా నియమించినట్టు గుర్తుచేశారు.. ఇపుడైతే ఏకంగా బస్సులను నడిపే శక్తి మహిళలకు వచ్చేసిందన్నారు. మన ఇళ్లలో గమనిస్తే కొడుకు కంటే కోడలికే ఎక్కువ జీతం వస్తోందని అన్నారు. ఒక బిడ్డకే రూ.15వేలు ఇచ్చి ఆ బిడ్డనే చదివిస్తే మరో బిడ్డ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు.. ఆ తల్లి ఒప్పుకుంటుందా? అందుకే మహాశక్తిలో భాగంగా ఇంట్లో ఎందరు ఆడపిల్లలుంటే అందరికీ ఆర్థికసాయం అందించబోతున్నామని తెలిపారు. ఆడవారికి సహనం, తెలివితేటలు ఎక్కువ అని చెబుతూ, పిల్లలను కని,పెంచే శక్తి మహిళలకే ఉందన్నారు. ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు.. బ్యాంకుల ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చామని, ఆ తర్వాత ఆ సాయం వారి చదువుకు ఉపయోగపడిందని అన్నారు. పెళ్లికి రూ.20వేలు ఆడపిల్లలకు ఇచ్చామని తెలిపారు. ప్రతిభా భారతిని మహిళా స్పీకర్‌గా పెడితే, వైఎస్ రాజశేఖరరెడ్డి 'స్పీకర్ మహోదయ' అని సంబోధించారని అన్నారు. ఇళ్ల పట్టాలు మహిళల పేరు మీదనే ఇచ్చామని గుర్తుచేశారు. ఇళ్లు కట్టించామని, రుణాలు మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు.. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశామన్నారు. నా తల్లి వంటిల్లో పడిన ఇబ్బందులు చూశానని, దీపం పథకం తెచ్చి మహిళల జీవితాల్లో పండగలు తెచ్చామన్నారు. నేడు గ్యాస్ సిలిండర్ ధర చూసి మళ్లీ కట్టెల పొయ్యి దగ్గరకు పోయే స్థితి వచ్చిందన్నారు. అందుకే తెదేపా అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. తాను డ్వాక్రా సంఘాలను పెడితే చాలా మంది ఎగతాళి చేశారని, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చామన్నారు.

రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళలు ముందుకు వచ్చి అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, అన్ని సమస్యలకు పరిష్కారం మహాశక్తి సంకల్పం అన్నారు. మహాశక్తి దసరా బ్యాండ్లు వేసుకుని ప్రజల్లోకి వెళ్లండని, 41 రోజులు దీక్ష చేస్తామని సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ దసరా రోజు భారీ సభ పెట్టుకుందామని, మహిళా శక్తి చూపించాలని అన్నారు.

**ఆడపడుచుల కోసమే మహాశక్తి పథకం: అచ్చెన్నాయుడు:** మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మహానాడు సాక్షిగా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా భవిష్యత్ గ్యారెంటీని ప్రకటించారన్నారు. ఈ పథకాన్ని ఏపిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ, మహిళకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే నేడుమహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభించుకుం టున్నామని తెలిపారు.

**మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్, టిడిపిదే: వంగలపూడి అనిత**

మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత దివంగత ఎన్టీఆర్‌దే అని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు.. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించింది తెదేపానే అని అన్నారు. వైకాపా మహిళా నేతలు వారి తండ్రి ఆస్తిలో సమాన వాటా తీసుకుంటున్నారనంటే అది తెదేపా పెట్టిన భిక్షే అని అన్నారు.. తెదేపాకు ఎవరి సంక్షేమ పథకాలను కాపీ కొట్టాల్సిన అవసరం లేదన్నారు.. మహిళల స్వయం శక్తికి చంద్రబాబు ఎంతగానో కృషిచేశారని తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** గృహ సౌఖ్యం. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**మిథునం:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ధన యోగం.

**సింహం:** శుభ వార్తలు వింటారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** తీర్థ యాత్రలు చేస్తారు. ధన వృద్ధి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సమస్యలు పరిష్కారమవుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. వ్యతిరేకతలున్నా ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 486188
2nd Prize Rs.7000/- 68175
3rd Prize Rs.3500/-
04673 05890 09697 32185 39870
46589 67889 69139 76755 89804
4th Prize Rs.200/-
0709 1882 2509 4077 4248 6655 6963
7304 7745 8489
5th Prize Rs.100/-
0727 1145 1349 1658 2614 4939 5094
5379 7578 8226
6th Prize Rs.50/-
0009 0863 2467 3630 5034 6822 8664
0115 0895 2505 3738 5257 6916 8777
0160 0908 2533 3775 5290 7182 8861
0224 1011 2560 3862 5318 7211 9076
0250 1059 2791 3893 5342 7245 9446
0255 1107 2797 3941 5385 7330 9494
0407 1181 2865 4177 5750 7853 9499
0425 1188 2873 4326 5799 7986 9545
0469 1303 2907 4482 5820 7997 9645
0516 1674 3014 4510 5905 8415 9970
0554 1896 3111 4548 6219 8482
0556 2011 3333 4585 6223 8485
0574 2115 3414 4801 6246 8509
0663 2292 3440 4838 6303 8545
0685 2410 3580 4886 6389 8546

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 695827
2nd Prize Rs.7000/- 75815
3rd Prize Rs.3500/-
20260 28449 32688 34052 36606
40372 43068 64458 73204 81427
4th Prize Rs.200/-
0953 1010 1115 2774 2829 3616 4831
6373 7624 8218
5th Prize Rs.100/-
0202 1066 1616 4671 5085 7026 7622
8193 9627 9691
6th Prize Rs.50/-
0252 1957 3436 4840 6157 7712 9347
0316 2036 3437 4873 6206 7716 9351
0324 2308 3494 4912 6285 7781 9395
0565 2384 3508 5040 6375 7961 9436
0631 2445 3526 5070 6380 7981 9507
0663 2495 3539 5130 6658 8108 9512
0825 2566 3640 5162 6905 8301 9522
0920 2627 3718 5195 6913 8435 9670
1095 2645 3756 5356 6984 8472 9855
1258 2743 3877 5427 7125 8977 9865
1357 2858 3893 5656 7201 8980
1454 2932 4485 5745 7397 9043
1591 2991 4526 5829 7485 9059
1659 3136 4710 6001 7513 9219
1894 3351 4783 6131 7585 9332

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 371849
2nd Prize Rs.7000/- 61628
3rd Prize Rs.3500/-
01644 10285 24231 26985 28060
28163 37584 44017 60141 99064
4th Prize Rs.200/-
0755 0773 1995 2921 4186 4931 4999
6952 7022 8852
5th Prize Rs.100/-
2368 2684 2937 3359 3719 5404 5956
6356 7288 7949
6th Prize Rs.50/-
0187 1187 2693 4201 5958 7285 8954
0189 1189 2742 4267 6065 7632 9012
0249 1220 2792 4447 6090 7881 9430
0258 1313 2827 5064 6132 7959 9459
0389 1363 3066 5163 6272 8038 9478
0494 1410 3158 5165 6297 8201 9616
0639 1509 3219 5318 6328 8283 9647
0683 1629 3256 5397 6527 8325 9725
0721 1694 3446 5442 6551 8351 9854
0777 1884 3627 5483 6657 8426 9940
0789 2006 3745 5584 6869 8629
0810 2145 3761 5634 6880 8690
1012 2234 3795 5677 6928 8699
1061 2282 3815 5752 7204 8771
1100 2424 4085 5762 7235 8801

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 927685
2nd Prize Rs.7000/- 97576
3rd Prize Rs.3500/-
08621 25432 38408 45326 48857
55783 72514 77583 89501 94809
4th Prize Rs.200/-
0261 1730 2559 3314 6029 6210 7085
7921 9319 9407
5th Prize Rs.100/-
1071 2132 3461 4488 7433 7587 8781
9380 9461 9736
6th Prize Rs.50/-
0003 1351 2800 4026 6261 8010 9525
0004 1382 2946 4126 6308 8022 9678
0036 1399 3061 4144 6472 8035 9742
0165 1464 3146 4211 6487 8125 9744
0421 1557 3151 4218 6516 8143 9762
0486 1615 3494 4249 6606 8256 9807
0552 1801 3503 4370 6908 8580 9850
0569 1882 3510 4711 6917 8588 9901
0675 1957 3550 4866 6940 8690 9947
0707 2098 3607 4967 7525 8793 9969
0772 2275 3627 5101 7581 8861
0857 2597 3774 5179 7792 8864
0966 2629 3834 5930 7925 8992
1054 2671 3838 6028 7926 9309
1249 2758 3888 6214 8007 9481

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 176594
2nd Prize Rs.7000/- 85448
3rd Prize Rs.3500/-
07743 11763 20862 28171 30840
37176 39896 46692 53843 53968
4th Prize Rs.200/-
0157 0894 2510 2942 3182 3918 4292
4478 5068 6634
5th Prize Rs.100/-
0110 0131 2118 2605 3861 5745 6340
6956 7599 7622
6th Prize Rs.50/-
0042 1641 3190 4940 6116 7390 8782
0138 1851 3339 4978 6156 7562 9001
0338 1872 3440 4986 6160 8091 9144
0342 2006 3509 5041 6238 8160 9238
0491 2072 3723 5139 6354 8166 9515
0525 2225 3798 5381 6356 8180 9618
0661 2290 3819 5406 6426 8193 9669
0715 2353 4053 5490 6789 8432 9803
0743 2447 4165 5584 6809 8587 9876
0811 2701 4489 5608 6823 8598 9926
0842 2735 4498 5655 6853 8615
1105 2859 4584 5822 7039 8668
1152 2887 4585 5958 7121 8742
1349 2898 4813 5970 7181 8746
1503 2904 4851 6104 7317 8772

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 622922
2nd Prize Rs.7000/- 62356
3rd Prize Rs.3500/-
13498 16111 34595 45201 45954
60862 72578 86122 88999 97832
4th Prize Rs.200/-
0398 0486 3508 3724 5217 7473 7813
8530 8935 9133
5th Prize Rs.100/-
2210 2252 2378 3183 5854 5958 6300
7078 8745 8887
6th Prize Rs.50/-
0034 1419 2842 4165 5977 7045 8790
0099 1578 2912 4223 5991 7049 8975
0128 1658 2971 4241 5993 7050 9205
0180 1698 3187 4435 6005 7051 9268
0309 1856 3281 4438 6069 7219 9389
0325 1869 3325 4677 6123 7242 9584
0331 1873 3339 4726 6234 7304 9593
0513 1876 3362 4797 6567 7552 9615
0664 2086 3497 4874 6653 7693 9660
0792 2096 3609 4884 6701 8252 9800
0835 2204 3691 5415 6768 8392
0852 2347 3694 5671 6792 8395
0928 2464 3783 5857 6798 8733
1188 2660 3925 5922 6837 8749
1273 2833 4155 5931 6865 8764

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 286514
2nd Prize Rs.7000/- 46017
3rd Prize Rs.3500/-
09658 10675 21852 30007 48872
79584 82759 87530 88186 88461
4th Prize Rs.200/-
0534 0774 1558 2452 6714 6996 7256
8521 8750 9719
5th Prize Rs.100/-
1094 1354 1904 2491 2606 4519 6109
7263 7918 7984
6th Prize Rs.50/-
0243 2279 3586 4753 5913 6938 8911
0350 2282 3688 4755 5935 7067 9046
0451 2591 3690 4767 6015 7112 9150
0631 2615 3947 4848 6128 7658 9390
0681 2730 4046 4868 6164 7695 9412
0860 2770 4159 4871 6360 7710 9502
0903 2851 4165 4873 6385 7822 9622
0908 3017 4242 5028 6436 7991 9689
1178 3050 4249 5048 6516 8020 9793
1184 3069 4296 5185 6545 8187 9936
1248 3263 4339 5314 6549 8428
1323 3314 4411 5370 6665 8561
1776 3479 4526 5529 6696 8764
1809 3496 4593 5709 6846 8799
1949 3556 4662 5786 6921 8906

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 743313
2nd Prize Rs.7000/- 14713
3rd Prize Rs.3500/-
06012 25841 31289 33217 35850
35909 44275 48356 61146 72826
4th Prize Rs.200/-
0359 0382 1311 2498 4207 4355 6472
6770 8198 9990
5th Prize Rs.100/-
0205 0503 0515 2362 3803 5144 5759
5944 6416 8543
6th Prize Rs.50/-
0135 1407 2822 4507 5945 7958 9462
0144 1455 2873 4668 5994 8072 9481
0178 1633 3110 4726 6111 8156 9489
0200 1691 3262 4799 6196 8468 9494
0262 1719 3277 4881 6474 8471 9504
0367 1768 3546 5150 6598 8493 9570
0518 1823 3618 5160 6685 8517 9696
0575 1846 3666 5420 7449 8770 9780
0586 1921 3670 5435 7546 8867 9781
0774 2070 3682 5445 7587 8902 9989
0912 2139 3748 5458 7664 8922
1055 2372 3788 5719 7689 9096
1364 2526 4161 5744 7718 9104
1373 2674 4177 5822 7739 9323
1398 2793 4299 5922 7820 9375

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 522746
2nd Prize Rs.7000/- 54354
3rd Prize Rs.3500/-
05991 28051 32191 48084 53513
57472 59297 66269 87342 95786
4th Prize Rs.200/-
0535 1652 4652 5061 5268 5870 7433
7929 9181 9581
5th Prize Rs.100/-
0051 1893 1945 5314 5496 6058 6155
7880 7923 9664
6th Prize Rs.50/-
0029 1651 3197 4731 6446 7965 9227
0128 1665 3214 5018 6459 8118 9408
0149 1668 3384 5047 6685 8214 9482
0507 1697 3471 5088 6717 8362 9619
0574 2016 3557 5218 6771 8387 9633
0599 2053 3591 5371 6907 8461 9732
0897 2070 3742 5431 6977 8518 9822
0984 2080 3837 5444 7072 8579 9827
1110 2097 3885 5840 7114 8590 9866
1173 2133 3942 5927 7266 8630 9964
1248 2138 3956 5933 7283 8777
1364 2205 4009 5960 7296 8804
1383 2402 4322 6041 7416 8915
1472 2472 4460 6222 7678 8974
1530 2854 4571 6366 7696 9130

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 937683
2nd Prize Rs.7000/- 47262
3rd Prize Rs.3500/-
10738 24442 36501 47775 58842
60394 66131 68789 74722 86980
4th Prize Rs.200/-
0355 1377 3458 3523 5776 6478 7394
7847 7864 8999
5th Prize Rs.100/-
0709 1019 4107 4577 5027 5293 7141
7506 8637 9721
6th Prize Rs.50/-
0227 1230 3270 5086 6423 7962 9088
0237 1495 3334 5146 6451 7994 9209
0318 1524 3477 5230 6491 8021 9608
0435 1679 3627 5392 6547 8030 9748
0442 1788 3643 5474 6737 8033 9771
0615 2011 4008 5599 6772 8224 9781
0741 2034 4011 5709 6927 8242 9783
0769 2149 4036 5850 6950 8252 9817
0784 2600 4402 5949 7148 8422 9854
0868 2664 4598 6023 7149 8554 9855
0921 2732 4607 6108 7251 8675
1004 2747 4647 6182 7535 8729
1033 3142 4678 6216 7601 8730
1069 3163 4802 6325 7729 8984
1145 3267 4854 6367 7833 9047

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 468824
2nd Prize Rs.7000/- 35835
3rd Prize Rs.3500/-
13970 24741 35144 35522 46215
57504 68301 79431 81428 92234
4th Prize Rs.200/-
0635 2496 2975 4684 5264 6765 7020
7259 8103 9920
5th Prize Rs.100/-
1198 2670 4086 5262 5295 6007 6036
6038 6690 7932
6th Prize Rs.50/-
0169 2528 4600 5466 6703 7962 9138
0475 2651 4716 5487 6793 7972 9204
0872 2844 4745 5562 6800 8092 9269
1044 3009 4936 5629 6801 8234 9326
1046 3071 4963 5776 6922 8273 9440
1060 3515 5015 5819 7010 8319 9524
1077 3669 5127 5851 7141 8344 9551
1265 3792 5184 6088 7320 8480 9564
1812 4053 5187 6123 7333 8507 9644
2048 4076 5194 6144 7519 8710 9865
2098 4217 5240 6233 7549 8721
2102 4473 5341 6318 7652 8752
2130 4486 5351 6368 7758 8783
2503 4509 5427 6389 7873 8870
2514 4589 5443 6619 7917 8989

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 967110
2nd Prize Rs.7000/- 12813
3rd Prize Rs.3500/-
12363 23821 34401 34754 45615
56482 67979 78654 89940 91556
4th Prize Rs.200/-
0868 1373 2772 3697 4882 6602 6655
8128 8400 9294
5th Prize Rs.100/-
0540 1330 1877 3108 3164 6730 7345
8486 9740 9818
6th Prize Rs.50/-
0008 1883 3617 4835 6316 7786 8988
0023 1904 3623 4876 6359 7807 9089
0175 2184 3643 4997 6399 7833 9191
0242 2251 3646 5039 6495 7947 9421
0300 2358 3741 5065 6751 7974 9473
0453 2456 3962 5200 7094 8043 9513
0631 2494 4217 5444 7170 8093 9598
0864 2502 4282 5493 7228 8188 9644
0898 2796 4341 5545 7230 8196 9666
1029 3038 4367 5593 7268 8442 9906
1224 3082 4458 5649 7274 8468
1251 3233 4626 5761 7357 8571
1466 3408 4650 5950 7521 8759
1626 3415 4745 5993 7570 8789
1627 3589 4833 6137 7693 8904

15-07Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1



# రాకెట్ ప్రయోగాల రాచబాట..శ్రీహారికోట

## ఒకప్పుడు పౌరాణిక, చారిత్రక ప్రాధాన్యం, నేడు గ్రహాల పరిశోధన కేంద్రం



చంద్రయాన్-3 ప్రయోగ సమయాన సెల్ఫీలు తీసుకుంటున్న వీక్షకులు

**శ్రీహరికోట (తడ), జులై 14 ప్రభాతవార్త: గ్రహాంతరాలను అధిగమించి ఘనతారల పథమును నుంచి గగనాంతర రోదసిలో గంధర్వగోళ గతులు దాటి చంద్రలోకమైనా.. దేవేంద్ర లోకమైనా....**

అంటూ చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రగోళంపైకి చక చకా చేరుకునే రోజులు వచ్చేశాయి. ఇందుకు ఎందరో మహానుభావులు కృషి చేశారు. అయితే ఎన్నో పరిశోధనలు జరిగినా ప్రపంచంలోనూ, దేశంలోనూ ఎంతో శిక్షణ పొందినా చివరకు మన శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి మాత్రమే ఈ గ్రహ పరిశోధనలకు రాకెట్లు ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు పురాణ ప్రసిద్ధి చెందినా, చారిత్రక ప్రాధాన్యత కలిగినా ఆ తర్వాత పెద్దగా దోమలకు, దోపకాలు వ్యాధులు సోకిన గ్రామీణులకు, ప్రపంచ జ్ఞానం తెలియని గిరిజనులకు నిలయమై ఉన్న శ్రీహరికోట నేడు అంతర్జాతీయ ప్రముఖులు,ఇంకా చెప్పాలంటే దేశ రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు తిరుగాడే నేలగా దినదినాభివృద్ధిచెందింది.



రాకెట్‌లో ఘన ఇంధన స్ట్రాపాన్ మోటార్లు అందుకుంటున్న దృశ్యం

ఆరు దశాబ్దాల క్రితం విక్రమ్ సారా బాయ్ అనే ఒక మహానుభావుడు ఈ శ్రీహరికోటను కనిపెట్టి ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆయన పేరుతో ప్రస్తుతం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి మధ్యనున్న రహదారికి విక్రమ్ సారా బాయ్ పేరే పెట్టారు. శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగ సమయాన తెల్లవారుజామునుండే కాశ్మీర్ నుంచి కన్యా కుమారి దాకా ఈ మార్గంలో వీక్షకులు పోటెత్తారు. దీనికి ఇంత ప్రాధాన్యత పెరిగింది. ప్రస్తుతం శ్రీహరికోట ఒక విజ్ఞాన కేంద్రమే కాకుండా వినోదకేంద్రంగా, విహార కేంద్రంగా అభివృద్ధి చెందింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి పైగా ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. ఈ కారణంగా సమీపంలోని సూళ్లూరుపేటతో సహా పలు పట్టణాలు బాగా అభివృద్ధి చెందాయి.



సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో బారులుతీరిన వాహనాలు

**గ్రహ పరిశోధనలకు...**

2002 సెప్టెంబర్ 5న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ జ్ఞాపకార్థం శ్రీహరికోటకు సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)గా నామకరణం చేశారు. అప్పటి నుంచి ప్రపంచ ప్రముఖ అంతరిక్ష ప్రయోగ కేంద్రాల్లో ఒకటిగా దినదినాభివృద్ధి చెందింది. ఇప్పటికే మూడుసార్లు చంద్ర గ్రహంపై పరిశోధనలు చేశారు. మంగళయాన్ ప్రయోగం కూడా విజయవంతంగా జరిపారు. త్వరలోనే సూర్య, శుక్రగ్రహాలపై పరిశోధనలు చేపట్టనున్నారు. అనేక అంతరిక్ష ప్రయోగాలకు ఉపకరించే వాతావరణం, ప్రాంతం ఇక్కడ ఉంది. తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన పులికాట్ సరస్సు ఉండటంతో రాకెట్ ప్రయోగ సమయాలలో ఏమైనా అవాంతరాలు జరిగినప్పటికీ జనావాసాల మీద అవి పడకుండా రక్షణ కవచంగా ఉపయోగపడుతున్నాయి. తూర్పు వైపు ప్రయోగించబడే ప్రయోగాలకు ఉపకరించే అనుకూల భూభ్రమణ దిశ, భూమధ్య రేఖకు సమీపంలో ఉండటం దీనికి మరింతసానుకూల అంశం. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సూళ్లూరుపేట పట్టణం నుంచి తూర్పుదిశగా పులికాట్ సరస్సులో కేవలం శ్రీహరికోట కోసం 20కిలోమీటర్ల రహదారి వేశారు. సుమారు 43, 360 చదరపుఎకరాలలో అంటే 175 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న శ్రీహరికోట 50 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగిఉంది. ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఘన ఇంధన ఉత్పత్తి ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతున్నారు. ఇప్పటికే ఇక్కడ మొదటి, రెండవ ప్రయోగవేదికలు ఉన్నాయి. ప్రారంభంలో రోహిణి అనే చిన్న రాకెట్లను విడిచిపెట్టే ప్రాంతం, అనంతరం ఎస్ఎల్‌వి, ఎఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి వంటి విభిన్న రాకెట్లను ఇక్కడ రెండు ప్రయోగ వేదికల నుంచి అంతరిక్షంలోకి అలవోకగా పంపిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను సైతం ప్రయోగించి శ్రీహరికోట దేశానికి వాణిజ్య లాభాలను కూడా అందిస్తోంది.

## రేపు 'డయల్ యువర్ ఇఒ'



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం (రేపు) ఆదివారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877-2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

## అన్నప్రసాదానికి దాతలు ముందుకు రావాలని టిటిడి పిలుపు



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచిగా శుచిగా ఉచిత అన్నప్రసాదం వడ్డిస్తున్నారు. ఇదే తరహాలో తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని అన్ని ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రుచికరమైన అన్నప్రసాదాలను భక్తులకు వడ్డిస్తున్నారు. ఇక్కడ భక్తుల సంఖ్య పెరగడం, టిటిడి నిధులు కేటాయించడంతో తిరుచానూరులోకూడా ఇకపై సాయంత్రం6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు వడ్డించే దిశగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రోజువారీగా తిరుచానూరులో 6వేలమంది భక్తులు ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. రాత్రిపూట కూడా భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేయడంతో పలువురు అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులు ప్రైవేట్ హోటళ్ళపై ఆశ్రయించాల్సిన అవసరం ఉండదు. ఇక తిరుపతి పరిసరాల్లోని శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం,అప్పలాయగుంట ఆలయం,ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయం, నాగలాపురం ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు అందించే దిశగా టిటిడి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.దాతలు కూడాఇందుకు తమవంతు సహకారం అందించాలని కోరుతున్నారు.ఇప్పటికే తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్ర సాదం భవనంలో నిత్యం నిరంతరాయంగా 1.30లక్షలమంది భక్తులకు అన్నప్ర సాదాలను వడ్డిస్తున్న విషయం విదితమే.



## నాలుగేళ్లలో ఎన్నో పాఠాలు ఇబ్బంది లేకుండా ఎగిరిన రాకెట్

**శ్రీహరికోట (తడ), జులై 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అమ్ములపొదిలో ఎంతో బలశాలిగా పేరుపొందిన బాహుబలి రాకెట్ ఈ సారి ఎటువంటి ఇబ్బంది లేకుండా గగనతలంలోకి ఘనంగా దూసుకెళ్లింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 జులై 14న అర్ధరాత్రి జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ ద్వారా చంద్రయాన్2 ఉపగ్రహాన్ని ప్రయోగించ తలపెట్టారు. అప్పుడు శాస్త్రవేత్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రాకెట్ ప్రయోగం ఆఖరు క్షణంలో నిలిచి పోయింది. జిఎస్ఎల్‌వి రాకెట్లలో ఉపయోగించే క్రయోజనిక్ దశ మళ్లీ ఒడిదు డుకులకు గురైనట్లు భావించారు. అయితే గ్యాస్ లీక్ వల్లే ప్రయోగం ఆగిందని కూడా అన్నారు. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి నిపుణుల కమిటీ వేశారు. మళ్లీ రాకెట్‌ను సరిచేసి జులై 22న చంద్రయాన్-2ను ప్రయోగించారు. అప్పట్లో ఆ ప్రయోగం విజయవంతమైంది. భూకక్ష్యను దాటి చంద్ర కక్ష్యను చేరుకుంది. ఆర్బిటర్ పనిచేసినప్పటికీ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగలేదు. ఆ రోజున ఇస్రో వర్గాలు పూర్తి నిరాశ చెందినప్పటికీ దేశ ప్రధానితో పాటు కోట్లాది ప్రజానీకం వారికి అండగా నిలిచారు. అప్పట్లో 98 శాతం ఆ ప్రయోగం విజయవంతమైనట్లు పెద్దలు ప్రకటించారు.

## చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు


విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:భారత్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. శ్రీహరి కోట కేంద్రం నుంచి శుక్రవారం చంద్రయాన్3ని ప్రయోగించారు. చంద్రుని మీద అడుగుపెట్టే దిశలో మిషన్ 2019 సంవత్సరం చంద్రయాన్2 తదుపరి మిషన్‌గా బారతదేశం ఈ మూడవ మిషన్‌లో శాస్త్రవేత్తలు చంద్రునిపై ఉపరితలంపై ల్యాండర్ 'సాఫ్ట్ ల్యాండింగ్' లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ఇది విజయవంతం కావాలన్నారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ ప్రాజెక్టు ఎల్వీఎం3ఎం4 రాకెట్‌తో అంతరిక్షంలోక ఇ వెళ్ళడం సంతోషంగా ఉందన్నారు.ఈ మిషన్ విజయవంతమైతే అటువంటి ఘనత సాధించిన అమెరికా, చైనా, మాజీ సోవియట్ యూనియన్ వంటి దేశాల క్లబ్‌లో :భారతదేశం చేరుతుందన్నారు.ఈ లక్ష్యం నేరవేరాలన్నారు.ఈదిశలో ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారన్నారు.ఇది భారతదేశానికే కాకుండా ఏపీకి కుడా పూర్తి గర్వకారణమన్నారు.

### కియా ఇండియాకు సీఎం జగన్ అభినందన

కియా ఇండియా గత నాలుగేళ్ళలో 10లక్షల కార్లను ఉత్పత్తి చేయడంపై సీఎం జగన్ అభినందనలు తెలిపారు.స్వల్ప కాలంలోనే మిలియన్ కార్లను ఉత్పత్తి చేయడం ద్వారా కియా ఇండియా చరిత్ర సృష్టించిందన్నారు.ఇందుకు కియా ఇండియాకు హృదయ పూర్వక అభినందలంటూ ఆయన ట్విట్ చేసారు.ఏపీ ఆటో మొబైల్‌రంగం పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానమని ఈ మైలురాయి చాటి చెప్పిందని పేర్కొన్నార, ఈ రికార్డు ద్వారా పెట్టుబడులకు తగినట్లు ఆయా పరిశ్రమలకు పుష్కల వనరులన్న రాష్ట్రమని మరోసారి రుజువైందన్నారు.భవిష్యత్తులో కియా ఇండియా మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

## స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి సిఎం జగన్ అభినందన






**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.థాయిలాండ్ వేదికగా జరిగిన 25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్ షిప్‌లో జ్యోతి 100 మీటర్లు హర్డిల్స్ స్వర్ణం సాధించింది.ఆమె విజయం పట్ల సీఎం జగన్ ట్వీటరు వేదికగా స్పందిస్తూ వైజాగ్‌కు చెందిన జ్యోతి యర్రాజీకి శుభాకాంక్షలు తెలిపారు.25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్‌షిప్‌లో స్వర్ణం సాధించి ఎవరికి సాధ్యంగాని రికార్డును అందుకున్నావు.మీ ప్రదర్శరతో అందరిని గర్వపడేలా చేసారు. కంగ్రాట్స్ జ్యోతి యర్రాజీ అంటూ ట్వీట్ చేసారు.థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో జ్యోతి 100మీటర్లు హర్డిల్స్ ఫైనల్ రేసును 13.09 సెకనుల్లో ముగించి చాంఫియన్‌గా నిలిచింది.తదా ్వరా 50 ఏళ్ళ ఈ పోటీల చరిత్రల 100 మీటర్లు హర్డిల్స్‌లో బంగారు పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. విశాఖ జిల్లాకు చెందిన జ్యోతి ఈ ప్రదర్శనతో వచ్చే నెలలో బుడాపెస్ట్‌లో జరిగే ప్రపంచ చాంఫియన్‌షిప్ పోటీలకు కుడా అర్హత సాధించింది. భువనేశ్వర్‌లోని రిలయన్స్ అథ్లెటిక్స్ హై పెర్ఫారెన్స్ సెంటర్‌లో ఇంగ్లండ్‌కు చెందిన కోచ్ జేమ్ హీలియర్ వద్ద జ్యోతి శిక్షణ తీసుకుంటుంది. గత రెండేళ్ళగా జ్యోతి జాతీయ, అంతర్జాతీయ మీట్‌ళక్ష నిలకడగా పతకాలు సాధిస్తోంది.ఆమెను ఏపీ సీఎం జగన్ అభినందించారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరుకు పూర్తి కావాలి

### నిధులు పుష్కలంగా ఉన్నాయి... పనులు వేగవంతం చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ




శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గంపై సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ

**శ్రీకాకుళం, జులై 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరు నాటికి పూర్తి కావాలని సూచించారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని, పనులు వేగవంతంగా చేసి నిర్దేశించిన సమయానికి భవనాలు అప్పగించాలని గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమదాలవలస నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సం బంధిత అధికారులతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ సమీక్షిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయిం చామని మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర గ్రాంటుల కింద మంజూరైన పనులు ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. శాసనస భాపతి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆ దిశగా అందరూ అడుగులు వేసి ముందుకు వెళ్లాలని సూచిం చారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా చేపడుతున్న పనులు పురోగతిపై మంత్రి సమీక్షించారు. అనంతరం గృహ, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసా య రంగాలు, ఇతర శాఖల్లో జరు గుతున్న అభివృద్ధి పనులను అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదే శాలతో వారానికి ఒక నియోజకవర్గం చొప్పున సమీక్ష సమావేశం నిర్వహి స్తామని మంత్రి అన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఈ సమీక్ష ఉంటుందని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే స్పీకర్, జిల్లా కలెక్టర్‌కి తెలియజేస్తే ఎ ్ రి ష్ ౭ రి ం చ ్ డ ్ ం జరుగుతుందన్నారు. అలాగే గడప గడపకి మన ప్రభుత్వం పనులపై సమీక్షించారు. ఎన్ఆర్‌జిఎస్ ద్వారా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆగిన పనులకు సంబంధించిన ఫైనాన్స నివేదికలు అందజేయాలన్నారు. అనంతరం విద్యుత్‌శాఖకు సం బంధించిన చేపట్టిన పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్నపనులు వేగ వంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సూచించగా ఎస్ఈ రానున్న నాలు గైదురోజుల్లో పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఆమదాలవలసను తయారు చేయుటకు అన్ని రకాల సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తే ప్రభుత్వం చేపడుతున్న ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు పెద్దఎత్తున నిర్మిస్తున్నామని స్పీకర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు స్వాగతం పలికారు. జిల్లాలో నియోజకవర్గ పరిధిలోని సమీక్షలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, శ్రీకాకు ళం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, సిపిఓ లక్ష్మిప్రసన్న, ఆమదాలవలస నియోజకవర్గంలో వివిధ శాఖల మండల అధికారులు, జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య : మంత్రి అంబటి




**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహుళ మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య ఉందన్నారు.ఆయన ఏమీ మాట్లాడతారో ఆయనకే తెలియని చిత్ర,విచిత్ర స్వభావాలు కలిగిన వ్యక్తి అన్నారు.ఆయన ఏపీ సీఎం జగన్‌పైన, గ్రామవలంటీరు వ్యవస్థను ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.శుక్రవారం ఆయన వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుని పడ్డారు.పీఆర్పీలో ఉన్నప్పుడై వైఎస్సార్‌ను పంచలు ఊడదీసి కొడతానన్నారు.తెలంగాణాలో వెర్రిగా ప్రవర్తించానా న్నరు.అప్పుడే పవన్ రాజకీయాలకు పనికిరాడని ప్రజలు అనుకున్నారన్నారు.మాటపై నిలబడని మానసిక రోగి పవన్ అన్నాడు,పవన్ వ్యక్తిత్వంలో విభిన్న కోణాలు కన్పిస్తున్నాయన్నారు.అసభ్యపదజాలం వాటిన నువ్వు సంస్కారం గురించి మాట్లాడటమేమీటి పవన్ అంటూ వ్యాఖ్యానించారు.సంస్కారం గురించి పవన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాపులను రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారన్నారు.మిస్టర్ గాలి కల్యాణ్ వలంటీర్లపై నీ అభ్యంతరం ఏంటన్నారు. పవన్ కల్యాణ్ యాత్రలు చేయడం అలవాటు అన్నారు. వారాహి అనే అమ్మవారిని వాహనంగా పెట్టుకోవడం సరికాదన్నారు.పవన్ ది వారాహి యాత్ర కాదన్నారు.వారాహి యాత్ర చేస్తున్నాడని గుర్తు పెట్టుకోవాలన్నారు.పవన్ కల్యాణ్ గతంలో కామన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టారకు.ఇప్పుడు దుష్ట చతు ష్టయం ప్రొటెక్షన్ .పోర్సు పెట్టారు. చెప్పు తీసు కుని కొడతా అని బూతులు మాట్లాడిన పవన్ కల్యాణ్ సంస్కారం గురించి మాట్లాడతారా? అన్నారు. పవన్ కల్యాణ్ ఎన్ని కుట్రలు చేసినా జగన్మోహనరెడ్డికి అడుగుదూరంలోకి కూడా రాలే రన్నారు.ఆయన జీవితంలో ఎంఎల్ఏ గెలవలేరన్నారు.

## మహిళలను అగౌరవపర్చే వారెవరైనా ఉపేక్షించం: వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను సామాజిక మాధ్య మాల్లో అగౌరపర్చే వారు ఎవ్వరైనా సరే సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏపీ విమెన్ ్స కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రతి శుక్రవారం మహిళా కమీషన్ స్త్రీల ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. సచివాల య మహిళా ఉద్యోగుల సూచనలను మహిళా కమిషన్ తీసుకుందన్నారు.మహిళల ఆత్మ గౌరవ దినోత్సవానికి మద్దతుగా సెక్రెటరియేట్‌లోని మహిళా అధికారులు, ఉద్యోగినీలు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే వ్యక్తుల విషయంలో మహిళా కమిషన్ తీవ్రంగా తీసుకుంటుందన్నారు. మహిళలను కించపర్చే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారన్నారు. మహిళలను గౌరవించలేని సమాజం అభివృద్ధి సాదించలేదన్నారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదనే అమలు చేస్తు న్నారన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వ దిశ యాప్ తీసుకుని వచ్చిందన్నారు.పవన్ కల్యాణ్‌కు మహిళా కమీషన్ అంటే లెక్కలేని పరిస్థితిలో ఉన్నా రన్నారు. ఆయనకు నోటీసు జారీ చేసామన్నారు. స్పందిం చకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక మహిళలను కించపరిచే నైజమున్న పవన్ తగిన మూ ల్యం చెల్లించుకుంటార్నారు.తమపైన పవన్ కల్యాణ్ అనుచరులు జనసేన కార్యకర్తలు ట్రోల్ చేస్తున్నారన్నారు.మరి మీరు పార్టీని రద్దు చేస్తారా? అన్నారు.



## 17న శ్రీవారి ఆలయంలో 'ఆణివార ఆస్థానం'

### సాయంత్రం పుష్పపల్లకి, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం' ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేస్తారు. అనంతరం బియ్యం భిక్షగా స్వీకరించి స్వామివారికి నివేదిస్తారు.జీయరుస్వాములకు, టిటిడిఇఒకు లచ్చన అనే తాళపు గుత్తిని తగిలిస్తారు.రూపాయి దక్షిణ స్వీకరణతో ఆణివార ఆస్థానం ముగుస్తుంది. ఈ పర్వదినం సందర్భంగా ఆరోజుసాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి సుగంధసువాసనలు వెదజల్లేపుష్పాలతో రూపొందించిన పుష్పపల్లకినెక్కి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూభక్తులను కటాక్షిస్తారు.సోమవారం ఆలయంలో జరిగేకల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.



## రోడ్డుప్రమాద క్షతగాత్రురాలికి చంద్రబాబు పరామర్శ

### కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఆమెను ఇంటివద్ద దిగబెట్టిరావాలని సిబ్బందికి ఆదేశం

**అమరావతి, జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు హఠాత్తుగా రోడ్డుపై పడిపోయారు. అటుగా ప్రయాణిస్తున్న టిడిపిఅధ్యక్షుడు చంద్రబాబు గమనించి వారిని పరామర్శించారు. వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం ప్రకాశంబ్యారేజ్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు సీతానగరంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న చంద్రబాబు గమనించి తన కాన్వాయ్ నుంచి దిగి ఇద్దరు మహిళలను పరామర్శించారు. వీరికి కాన్వాయ్‌లోని మెడికల్ ఆఫీసర్ ద్వారా ప్రాథమిక చికిత్స అందించారు. స్వల్పంగా గాయపడిన మహిళకు తాడేపల్లి హెల్త్ సెంటర్‌లో వైద్యంచేయించి,తన కాన్వాయ్‌లోని వాహనంద్వారా గాయపడిన మహిళలను ఆమె ఇంటివద్ద దిగిబెట్టి రావాలని చంద్రబాబు తన సిబ్బందిని ఆదేశించారు.

## విజయవాడలో 28 నుంచి 30 వరకు సీ ఫుడ్ ఫెస్టివల్: మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు

**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని ఏపీ మత్స్యశాఖ కమీషనర్ కన్నబాబు తెలిపారు.శుక్రవారం మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఆయన ఏపీ ఆక్వాహబ్ అన్నారు. రాష్ట్రంలో ఏటా సగటు ఒక వ్యక్తి 8 కేజీల ఫిష్ వినియోగిస్తున్నారని తెలిపారు. ఏపీలో చేపల ఉత్పత్తి ఎక్కు వగా ఉందన్నారు. అయితే వినియోగం అనుకున్న స్థాయిలో లేదన్నారు.ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచాలనే లక్ష్యంతో సీ ఫుడ్ పెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫిష్ ఆంధ్రా అనే బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేయాల్సి న అవసరం ఉందన్నారు.న్యూట్రిషన్ విలువలు ఎక్కువగా ఉండే ఆహారమన్నారు.అయితే అందుబాటు తక్కువగా ఉంటోందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వినియోగదారుల్లో మరింత అవగాహన పెంచడమే ఈ ఫెస్టివల్ ఉద్దేశమన్నారు.భూమి ఆర్గానిక్స్ సంస్థ ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు సహకారం అందిస్తోందన్నారు.20వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఆక్వారైతులు. సీ ఫుడ్ ప్రమోటర్స్, ప్రాసెసింగ్ ఫర్మ్స్. వినియోగదారులు వస్తారన్నారు.అన్‌లిమిటెడ్ సీ ఫుడ్ బఫే రూ.699కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీ ఫుడ్ వంటకాల పోటీలు,ఆహార నిపుణులతో సెమినార్స్., 2కె రన్ వంటి విభిన్న కార్యక్రమాలు మూడు రోజులుంటాయన్నారు. ప్రస్తుతం ఈ ఫెస్టివల్ విజయవాడ కేంద్రంగా



ప్రస్తుతం నిర్వహిస్తున్నామన్నారు.ఇతర రాష్ట్రా ల్లోను నిర్వహిస్తామన్నారు. వైజాగ్ వంటి ఇతర పట్టణాలు, ఇతర రాష్ట్రాల్లోను నిర్వహిస్తామన్నారు.

15-7Pg4 :Layout 1 1/1/02 6:30 AM Page 1



వార్త

మూర్ఖుని హృదయం అతని నోట్లో ఉంటుంది. వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# కాగితాల్లోనే గ్రామస్వరాజ్యం!


గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు పాలకులకు చేతులు రావడం లేదు. 23వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించడంలో గత మూడు దశాబ్దాలుగా జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనం. రాజ్యాంగంలోని 11 షెడ్యూల్డ్ అనుసరించి 29 రకాల విధులను స్థానిక సంస్థలకు బదలీ చేయాల్సి ఉండగా నేటికీ పూర్తికాలేదు. నిధులు, విధులు అనేది స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డారనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, విధులు ఉండేవి. కానీ రాను రాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు చివరకు ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేర్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థనుమరింత పటిష్టంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పాలకులు పదేపదే చెప్పుకున్నారు. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం గూర్చి స్పష్టమైన సిఫారసులు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారనే చెప్పొచ్చు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే పంచాతీయరాజ్ వ్యవస్థను బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. దాదాపు రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. ఆ గ్రామసభల నిర్ణయాలనే అమలుచేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో భారత్‌లో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. ఆ తర్వాత మొదటి పంచవర్షప్రణాళిక నుండి ఎన్నో కమిటీలు, అధ్యయనాలు జరిగాయి. అన్ని కమిటీలు గ్రామ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు, స్వేచ్ఛ స్థానికసంస్థలకు ఉండాలని అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకు మొదట రాజస్థాన్ ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం తీసుకొచ్చారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు అని కొత్త పదం సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు ఉండగా వీరు ఎవరికి ప్రాధాన్యత వహిస్తారో, అసలువారు ఏం చేయాలో ప్రజలకే కాదు ఇప్పటికీ వారికి కూడా తెలియకుండాపోయింది. ఇన్ని చట్టాలు, సవరణలు వస్తున్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలను పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటర్లీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో అసలు సర్పంచ్‌ల ఉనికికూడా ప్రశ్నార్థకంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక పథకాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి.ఇదంతా ఒక ఎత్తైతే ఇప్పుడు కొత్తగానిధులు విడుదల చేయకుండానే పనులు పూర్తి చేయాలని ఒత్తిడిలు పెంచారు.ఒత్తిడులు తట్టుకోలేక అప్పుతెచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచుల్లో కొందరు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. నిధులు సమకూర్చుకునేందుకు వనరులు ఏర్పాటు చేయడంతోపాటు సంపూర్ణ అధికారాలతో స్వతంత్రంగా వ్యవహరించే రీతిలో చట్టాన్ని అమలు చేసి నప్పుడే గాంధీజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మతానికి సామాజిక చట్టాలను శాసించే అధికారం లేదు. మతం తన పరిధిని అతిక్రమించకూడదు.



స్వామి వివేకానంద

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

# ధరల జోరుతో బతుకు బేజారు!

**ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటివారే ప్రజానాయకులు అవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం.**

**దామెర్ల సాయిబాబ**

'దగ్గరకు వస్తే చస్తావ్, లేస్తే బతకవు' అంటూ దారినపోయేవారందరిని బెదిరిస్తూ వెనకటికి ఒకాయన కాలం గడుపుకునేవారట. ఒకనాడు ఒకవ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకువెళ్లి లేచి నిలబడు, ఏం చేస్తావో చేయి అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లు లేవట. ఆ విషయం అందరికి తెలిసిపోవడంతో తమను ఇంతకాలం ఊరికే అలా బెదిరించాడని, దీంతో తమ భయమంతా ఒట్టి భ్రమే అనితేలిపోయింది. ఆ తర్వాత ఆయన మాటను కానీ, ఆయనను కానీ పట్టించుకునేవారే లేకుండాపోయారు అలావుంది పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మాచట్టాన్ని ప్రయోగించి కటకటాల్లోకి పంపుతాం అంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలక పెద్దలను చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పుడే కాదు అధికారంలో ఏపార్టీ ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడే సందర్భాలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలో గతంలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ ఆనాడు నల్లబజారుదారుల గుండెల్లో నిద్రపోయేవాడు. ఆయన పేరుచెబితే చాలు బ్లాక్‌మార్కెటీర్లు గడగడలాడేవారు. చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలపొడిని ఒక బడావ్యాపారి అప్పట్లో బ్లాక్‌చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా రేటు పెంచి అమ్ముకుంటుంటే జాయింట్ కలెక్టర్ స్వయంగా సిబ్బందితో రైడ్ చేసి పట్టుకోవడమే కాదు పాలడబ్బాలు ఆ బడావ్యాపారి నెత్తిన పెట్టించిన్యాయస్థానం వరకు నడిపించుకు తీసుకువెళ్లారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో రాష్ట్రవ్యాప్తంగా కూడా జరిగాయి. వాటి గురించి కథలుకథలుగా చెప్పుకునేవారు.నల్లబజారుదారుల గుండెల్లో కొందరు అధికారులు నిద్రపోయేవారు. అలాంటి అధికారుల పేర్లు చెబితేనే బ్లాక్‌మార్కెటరీలు వణికిపోయేవారు. ప్రస్తుతం అలాంటి అధికారులు లేరని కాదు.కానీ వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదు. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం,తమ సిఫార్సులకు, ఒత్తిళ్లకు లొంగని సమర్థులను బదలీవేటుతో శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారు. ఈనల్లబజారు వ్యాపారులు కూడా తమకు అడ్డువచ్చే అధికారులను బదలీచేయించి తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉండే ఇష్టులైన వారికి పోస్టింగ్‌లు చేయించుకోగలుగుతున్నారు. రాజకీయ సిఫారసులు లేకుండా పోస్టింగ్‌లు రాని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా ప్రస్తుతం తారాస్థాయికి చేరిపోయిందనే చెప్పొచ్చు.అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలే తప్పఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరుపెద్దలు, మరికొందరు అక్రమవ్యాపారులతో మమేకంకావడమే. వారి అండదండలతో ఈ అక్రమవ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యులపేరుతో వ్యాపారాలుచేస్తున్నవారు కూడాఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు.కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది.డబ్బే సంపాదన ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయనాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీంతో ఎన్ని కేకలు

## ఒక్క మాట

పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది.ధరలు పెరగడానికి ఇదో ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. సరుకులు రహస్యంగా నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచడం పరిపాటిగా వస్తున్నది. రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా తగ్గించే ప్రయత్నం చేస్తారు.రైతులు అందరూ తమ ఉత్పత్తులను అమ్ముకున్న తర్వాత గోదాములకు చేర్చుకున్న పిదపనే ఈ ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోవచ్చనే వ్యూహంతో పావులు కదుపుతున్నారు. బియ్యం, నూనెలు, కందిపప్పు, పెసర లాంటి పప్పుదినుసులు రైతులవద్ద సేకరించిన ధరలకు వినియోగదారులకు విక్రయించిన ధరలకు తేడాను పరిశీలిస్తే ఒక్క యేడాదిలోనే వేలాది కోట్లరూపా యలు ఉంటున్నది. ఈ విషయం పాలకులకు కూడా తెలియందికాదు. అప్పుడప్పుడు ప్రజలకోసం వ్యాపారస్తులను హెచ్చరిస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప మరేమీకాదు. ఆ లాబీ పవర్ అలాంటిది. ప్రస్తుతం కనీవిని ఎరుగనిరీతిలో పెరిగిన టమోటధరను పరిశీలిస్తే ఎన్నోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో టమోట వంద నుండి రెండు వందల రూపాయలకుపైగా అమ్ముకుంటున్నా వాస్తవంగా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధర నలభై రూపాయలు మించి ఉండడం లేదు. ఉల్లిధరను తీసుకోండి ప్రపంచవ్యాప్తంగా కన్నీరు పెట్టిస్తున్నది. కానీ మనదేశంలో పండించిన పంటకు ధరలేక మహారాష్ట్రలో రైతులు రోడ్లపై పారబోస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లివ్యాపార కేంద్రంగా పేరున్న నాసిక్ ప్రాంతంలో కిలో ధర రూపాయినుండి మూడు రూపాయలవరకు పలుకుతుంది. సోలాపూర్‌లో రాజేంద్రచౌహాన్ అనే రైతు 512కిలోల ఉల్లిని మార్కెట్‌లో విక్రయించగా ఆయనచేతికి కేవలం రెండు రూపాయల నలభై తొమ్మిది పైసలుమాత్రమే వచ్చాయి.రవాణా, కూలీ, తూకం వేసిన ఖర్చులు,మార్కెట్ కమిషన్‌లు పోను ఆయనకు పదిహేను రోజుల తర్వాత చెల్లించే విధంగా ఆ వ్యాపారి రెండు రూపాయలకు చెక్ ఇచ్చాడు.ఇదొక ఉదాహరణ మాత్రమే. ప్రతిపంట విషయంలోనూ ఇదేపరిస్థితి.బియ్యాన్నే తీసుకోండి తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరిపంట అదనంగా సాగు అవడం, దిగుబడులు కూడా అలాగే వచ్చాయి. ఇప్పుడు బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వాస్తవంగా చూస్తే ఇటు ధరలను అదుపు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించి, మరోకపక్క పేదబడుగు వర్గాలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించే రేషనింగ్ పద్ధతిని మన పెద్దలు ఏనాడో ప్రవేశపెట్టారు.1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటుచేశారు.మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు ఆ రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా కొంత శాతంవిధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరకు 'లెవీ'గా ఇవ్వాల్సిదింగా నిబంధన విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచేందుకు, ఇంకోకపక్క పేద, బడుగు,బలహీనవర్గాలకు సబ్సిడీ కింద అందించే కార్యక్ర మంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటి వారే ప్రజానాయకులవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం. ●

# స్వయంకృతాపరాధాలే వైపరీత్యాలకు మూలం

**పిట్టల రవిబాబు**

అక్రమ కట్టడాలను ప్రకృతి ఎప్పుడూ ఉపేక్షించదు. ఖచ్చితంగా ఏదో ఒక రోజు శాసిస్తూనే ఉంటుంది. గుణపాఠం చెబుతూనే ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు, సిక్కిం వరదలు, ఉత్తరాఖండ్ వరదలు, మునుపటి హైదరాబాద్ వరదల తాకిడికి జరిగిన దుష్పరిణామాలు ఒక ఉదాహరణ. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు జూన్ 24 నుండి ఇప్పటివరకు దాదాపుగా 50కిపైగా కొండచరియలు విరిగిపడ్డాయి. 30కిపైగా అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి. అదే విధంగా కుండపోత వర్షాలు,100కుపైగా మానవ నష్టం అదేవిధంగా పెంపుడుజంతువులు అటవీ జంతువులు నీటిలో ప్రాణాలు వదిలాయి. అనేక కోట్లరూపాయల ఆస్తి నష్టంజరిగింది. ఇది గతకొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కూడా జరుగుతున్న ప్రకృతి ప్రళయ విలయతాండవం. ప్రకృతికి విరుద్ధంగా తీసుకునే మానవ చర్యలే ఈ ప్రకృతి వికృత వైపరీత్యాలకు కారణం. మానవ స్వయంకృతాపరాధం వల్ల జీవ మనుగడను మానవ మనుగడను ఏదో ఒక రూపంలో ప్రకృతి శాసిస్తూనే ఉంటుంది. ఉత్తరభారతదేశం, దక్షిణభారతదేశం, అమెరికాలే అనేకాదు ప్రపంచవ్యాప్తంగా వరదలకు కారణం మానవుని స్వార్థపూరిత ప్రకృతి వ్యతిరేక కార్యకలాపాలే అందుకు ఆ అక్రమ కట్టడ నిర్మాణాలు వరదల ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయిన వైన్యం. ప్రకృతి ధర్మానికి మానవుడు వ్యతిరేకంగా వెళ్లినట్లయితే ఏ రకమైన సమస్యలను ఎదుర్కొంటాడో అరుణాచల్‌ప్రదేశ్ ఒక మంచి ఉదాహరణ. ప్రకృతి తన ధర్మాన్ని పాటిస్తూ ఈ భూమి మీద ఉన్న సమస్త



జీవరాశులను సమానంగా జీవించేలాతన విధులను నిర్వర్తిస్తుంది. ఈ ప్రకృతి ధర్మాలను లెక్క చేయకుండా మానవుడుమధ్యలో ప్రవేశించి ఆ ధర్మాలను కాలరాస్తూ ప్రకృతికి వ్యతిరేకంగా తనకు అనుకూలమైన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాడు. ఈ తరుణంలో ప్రకృతికి మానవునికి మధ్య అనేక సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఆ సమస్యలకు మానవుడు కారణమై మిగతా జీవులను కూడా కోల్పోయే పరిస్థితులను కల్పిస్తున్నాడు. తమ ధర్మాన్ని మళ్లీ నిలబెట్టుకునేందుకు తమ ధర్మాన్ని కొనసాగించేందుకు ప్రకృతి, పర్యావరణం సమతుల్యం చేసుకోవడానికి చర్యలను చేపట్టుకుంది. అందులోని భాగమే ఈ రకమైన మార్పులనే ప్రకృతి వైపరీత్యాలుగా మనం భావించాలి. ఈ వరదలు రావడానికి ముఖ్యకారణం అడవుల నరికివేత. రెండో కారణంమానవ అక్రమ అశాస్త్రీయ నిర్మాణాలు.నీటికి సరైన దారిని వదలకుండా చేపట్టే ఇళ్లనిర్మాణాలు వరదలకు ఆ తర్వాత ఇల్లు కొట్టుకుపోవడానికి కారణాలు. వాతావరణ మార్పులతో వచ్చే అతివృష్టి వర్షపాతం.స్వార్థపూరిత మానవాపరాధకృతం మార్పుచెందిన వాతావరణంతో వచ్చిన అధికవర్షపాతం అదే కుంభవృష్టి. ఓవైపు భూమిపైన వాతావరణ మార్పులవల్లవచ్చిన అకాల కుంభవృష్టి. ఇప్పటికైనా మనుషులు గుణఫాఠం తెచ్చుకొని తమ ఉనికికోల్పోకుండా ప్రకృతికి విరుద్ధంగా నడవకుండా ప్రకృతికి సయోధ్యగా ప్రకృతి నీడలో శరణుగాబతకాలని లేదంటే మేధావినని అన్నినాకే తెలుసుఅని విర్రవీగితే ఇలాంటి పర్యవసానాలను చవిచూడకతప్పదు. ఈ రకమైన ప్రకృతివైపరీత్యాలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా చూస్తూనే ఉన్నాం. దీనికి మానవ స్వయంకృతాపరాధమే కారణం. ప్రకృతి రక్షణకులోబడి మానవ కార్యకలాపాలు జరగాలని, ఇకమనుంచి అయినా వాటిని దృష్టిలో పెట్టుకుని ముందుకు అడుగులు వేయాల్సి ఉంటుంది. ●

## ప్రజావాక్కు



### చర్యలేవి?

**తాజాగా** రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి చేపట్టిన పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపైపలుఅవినీతి ఆరోపణలుచేశారు.ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన బిజెపి జాతీయఅధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రపాలనలో భారీ అవినీతి చోటు చేసుకుంటున్న వైనాలు నిత్యం దినపత్రికల్లో కూడా వస్తున్నాయి. అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని ప్రధానమంత్రి తరుచూ పలు వేదికలపై నుంచి గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరికేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపివారు తాము చేస్తున్న ఆరోపణలపై కేంద్రదర్యాప్తు సంస్థల చేత విచారణ జరిపించవచ్చు కదా? అదివారి బాధ్యత కూడా! కేంద్రం వివిధ గ్రాంట్ల కిందఇస్తున్ననిధులను కూడా రాష్ట్రప్రభుత్వం దారి మళ్లిస్తున్నా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదు. స్థూలంగా ప్రజలకు అర్థమవుతున్నదేమంటే కేంద్ర పెద్దల ఆశీస్సులతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆడింది ఆట పాటింది పాటగా పాలన సాగుతోంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సంక్షేమ తాయిలాలు

**ఎన్నికలు** వచ్చిన ప్రతీసారి అన్ని పార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి.కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాలవల్ల దీర్ఘకాలిక అభివృద్ధిజరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు,కర్నూలు

### ఫోన్‌పే చెల్లింపులు

ప్రజలు ఫోన్‌పే ద్వారా కేవలం వ్యాపార రంగంలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వ చెల్లింపులకు కూడా బిల్లులు చెల్లించడం, ఫీజులు చెల్లించడం, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్‌వంటి అన్ని ప్రభుత్వం కార్యక్రమాలలో ఈ విధానం పెట్టాలి. బస్ టికెట్ కోసం ఫోన్‌పే విధానం ఉండాలి. విద్యవైద్యసంస్థలలో కూడా ఉండాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇన్ని సమాంతర వ్యవస్థలు అవసరమా?

**ప్రజల** వద్దకే పాలనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని పాలకులు చెబుతున్నారు. అలాగే పట్టణాల్లో, నగరాల్లో కూడా వార్డ్ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులో ఉండగా ఇంకా వలంటీర్ల అవసరం ఏముంది? వృద్ధుల పెన్షన్ చెల్లింపు గ్రామసచివాలయం దగ్గర నిర్వహించవచ్చు. ఇంతకన్నా వలంటీర్లు అందిస్తున్న సేవలు ఏమున్నాయి?ఏదైనాఉంటే అదిసచివాలయ సిబ్బంది చేయొచ్చు కదా. అంతగా అవసరం అనుకుంటే ఒక సచివాలయానికి ఒక వలంటీర్‌ను నియమిస్తే సరిపోతుంది?ఈవలంటీర్లు ప్రభుత్వానికి అదనపుభారమే కాకుండా అసలు వారు ఎవరికీ జవాబుదారీ కాదు. వారిలో కొన్ని అసాంఘిక శక్తులు చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. వారిని రాజకీయ అవసరాలకు వాడుకుందామనుకోవడం సరికాదు.వలం టీర్లకు ఇచ్చేవేతనంతో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తే పేదకుటుంబాల వారి పిల్లలకునాణ్యమైన విద్య బోధించవచ్చు.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

**తరుచుగా** జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి.అత్యవసర పనులపై సుదూరప్రాంతాలకు వెళ్లే వారు ప్రాణాలకు తెగించి జనరల్‌బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల ఒడిశాలోని బాలాసోర్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి, భువనగిరి సమీపంలో ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు చెలరేగడానికి,భద్రతాలోపానికి తోడు మానవ తప్పిదాలే కారణం అంటూ నిపుణుల కమిటీ తేల్చింది. రెండూ ఎక్స్‌ప్రెస్‌రైళ్లే. రెండింటిలో కూడా రైల్వేభద్రత సెస్‌ను వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగాఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయోలేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అంతిమతీర్పు ఇచ్చేది ప్రజలే


గుజరాత్‌రాష్ట్రం మోడీ,షాల స్వస్థలం. అక్కడి ప్రజలేకాదు పోలీసు విభాగం, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం మొత్తం అంతా వారిద్దరి చేతుల్లోనే ఉంటుంది. పనిచేసే వారందరు వారి మనుషులే ఉంటారు. వీరిని అభిమానించే వారేఉంటారు. మోడీ, షాలు చెప్పినట్లే చేస్తారు. గుజరాత్ హైకోర్టులో రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పు వస్తుందని ఏఒక్కరుఅనుకోరు. ఈ తీర్పు ముందు ఊహించినదే.

-మిథునం, హైదరాబాద్

# వలంటీర్ వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఉందా?

**ముత్తిరెడ్డి రవికృష్ణ**

నాలుగేళ్లుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై ఇప్పుడు సర్వత్రా చర్చ కొనసాగుతుంది. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాంతర రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి యాభై కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి పౌరసేవల వరకూ బాధ్యతలను వారికి అప్పగించారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులను సైతం నిమిత్తమాత్రులుగా మార్చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుండడంతో అదో పవర్ ఫుల్ వ్యవస్థగా మారిపోయింది. అందుకే వ్యవస్థలను ప్రశ్నించడానికి ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. ఇటువంటి సమయంలో ఈ తేనెతుట్టను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కదిలించారు. రెండో విడత వారాహి విజయయాత్ర మొదలు పెట్టిన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాన్ వలంటీర్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎపిలో మానవ అక్రమ రవాణాకు వలంటీర్లు కారణమవుతున్నారనిచేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాష్ట్రంలో ఇప్పటికి 18 వేల మంది మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లు కారణమనేలా పవన్ వ్యాఖ్యానించారు. వలంటీర్లపై ఇంతటిస్థాయి ఆరోపణలు చేసిన పవన్ ఈ విషయంపై కేంద్ర నిఘావర్గాల నుంచి తనకు సమాచారం ఉందని, దీని వెనుక వైసీపీ పెద్దల హస్తం కూడా ఉందని చేసిన వ్యాఖ్యలు ఇటు వలంటీర్లలో, అటు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. అయితే ఇందులో వాస్తవాలు ఎంతవరకు అన్నది పక్కనపెడితే రాష్ట్రవ్యాప్తంగా వలంటీరు వ్యవస్థపై చర్చకు పవన్ కారణమయ్యాడు.అసలు వలంటీరు ఎవరు? వారి విధులు ఏమిటి?ప్రజల వ్యక్తిగత డేటా వారి వద్ద ఎందుకు ఉంటోంది? పవన్ చేసిన వ్యాఖ్యల్లో నిజమెంత? వలంటీర్ వ్యవస్థకు ఉన్న నిబద్ధత ఎంత? అన్నదానిపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. నిజానికి ఎపి వ్యాప్తంగా ఉన్న వలంటీర్ల వద్ద నిజంగానే ప్రతి ఇంటికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం మొత్తం ఉంటుంది. ఒక ఇంట్లో ఎంత మంది ఉన్నారు. వారేం చేస్తారు? ఆదాయం ఎంత? యువతీయువకులు ఎంతమంది? వారేం చదువుతున్నారు? ఎక్కడ ఉన్నారు? ఇంట్లో వితంతువులు ఉన్నారా? వారికి ఆదాయం ఉందా? ఎవరిపై ఆధారపడి జీవిస్తున్నారు? ఆస్తులు,అప్పులు, బ్యాంకు వివరాలు ఇలా ఒకటేమిటి ప్రతి మనిషికి సంబంధించి ప్రతి సమాచారం ఒక్క క్లిక్‌తో వాళ్ల కళ్లకి కనిపిస్తున్నది. మరి ఈ ప్రజల వ్యక్తిగత సమాచారం సంఘవిద్రోహశక్తులకు చేరకుండా రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారానికి ప్రభుత్వం భద్రత కల్పించిందా? అనే విషయంపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. పవన్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు కావాలని అడిగే హక్కు ప్రభుత్వానికి ఎంత ఉందో వాలంటీర్ల వద్ద సమా




చారానికి మేము కల్పించిన భద్రత ఇదని ప్రభుత్వం ముందుగా చెప్పాలి.ఉద్యోగులు, వలంటీర్లు ఎంతమాత్రం ఒకటికాదు. ప్రభుత్వ ఉద్యోగులకు, వలంటీర్లకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అందులో సందేహం లేదు. ఎందుకంటే ఉద్యోగులు రాజ్యాంగ వ్యవస్థకు చెందిన వారు. వలంటీర్లు జగన్ సొంత వ్యవస్థకు చెందినవ్యక్తులు వీరి నియామకాలకు ఎటువంటి నిబంధనలూ లేవు. అదే ప్రభుత్వ ఉద్యోగులైతే రాతపరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలి.ఇంటర్వ్యూను ఎదుర్కొని అందులో సెలెక్ట్ కావాలి. అదే వలంటీర్లకు అయితే ఎలాంటి పరీక్షలూ లేవు. ఇంటర్వ్యూలు అసలే ఉండవు.వారికి ఉండాల్సిన అర్హత వైసీపీనేతల ఆమోదం. ఆపార్టీ కార్యకర్త అన్న ముద్ర. వలంటీర్ అనే వ్యక్తికి ఎలాంటి బాధ్యతా లేదు. అంతకు మించి అధికారం లేదు. అది ఏమాత్రం చట్టబద్ధత లేని వ్యవస్థ. వారు ఉద్యోగులు కాదని ప్రభుత్వమే నేరుగా చెబుతోంది. వారు సేవకులని చెబుతున్నారు. మరి ప్రభుత్వం వద్దేఉండాల్సిన రహస్య ప్రజల డేటా వారికి ఎలా ఇస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రధానప్రశ్న. ప్రతియాభై ఇళ్లకు ఓ వలంటీర్‌ను ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేశారు. ఒక్కో వలంటీర్‌కు రూ. ఐదువేలు చొప్పున నెలకు ఇస్తున్నారు. వారిలో 90 శాతం మంది పార్టీ కార్యకర్తలేనని మొదట్లో వలంటీర్ నియామక ప్రక్రియను చూసుకున్న విజయసాయిరెడ్డి ప్రకటించారు. అయితే ఎవరు చెప్పినా చెప్పకపోయినా వలంటీర్లు ప్రతీ సందర్భంలోనూ వైఎస్‌ఆర్‌సిపికి ప్రచారకర్తలుగా ఉన్నారన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం. ఎన్నికలు వచ్చినప్పుడు లేదా సిఎం బహిరంగ సభ పెట్టినప్పుడు ఓటర్లను, ప్రజలను సమీకరించడం కూడా వలంటీర్లు చేస్తున్నారు. వైసీపీ సభకు లేదా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే సభలకుతమ పరిధిలో లబ్ధిదారులు రాకపోతే వారి పథకాలను కట్‌చేసే అధికారం వలంటీర్‌కు ఉంది. అలాగే పథకాలకు లబ్ధిదారుల్ని సిఫారసు కూడా చేయవచ్చు. ఇదే వలంటీర్ అంటే. నిజానికి వలంటీర్‌కు ఇలాంటి వాటిపై ఎలాంటి హక్కు ఉండదు. ప్రభుత్వపరంగా లబ్ధిదారుల్ని తొలగించాలన్నా, కొత్తగా ఇవ్వాలన్నా అనేక విధివిధానాలు ఉంటాయి. వాటిని పాటించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అల్టిమేట్ వలంటీర్ కావడంవల్ల సమస్య వస్తోంది. వారికేం సంబంధం అనే వాదన వినిపిస్తోంది. వలంటీర్లపై ఈనాలుగేళ్లల్లో ఎన్నో ఆరోపణలొచ్చాయి. వలంటీర్లు అనేక రకాల క్రిమినల్‌కేసుల్లో నిందితులుగా మారారు.దీంతో ఈ వ్యవస్థ రానురాను నేరస్తులనిలయంగా మారుతోందన్న ఆరోపణలుగట్టిగా వినిపిస్తున్నాయి. వలంటీర్ అంటే స్వచ్ఛందం కాదా? డబ్బులు ఎలా ఇస్తారు? వలంటీర్లు తప్పు చేస్తే ఎవరు శిక్షిస్తారు? వలంటీర్లు లబ్ధిదారుడిని ఎంపిక చేయడమేంటి?ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సచివాలయసిబ్బంది ఏంచేస్తున్నారు? ఇవి వలంటీర్ల అక్రమాలపై హైకోర్టులో దాఖలైన హైకోర్టు సంధించిన ప్రశ్నలు. ఇప్పటికే ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లు, కౌన్సిలర్ల చేతులు కట్టేసింది ప్రభుత్వం. ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలిచిన, ప్రజాసేవ చేయడానికి నాయకత్వలక్షణాలున్న వార్డు మెంబర్లకు జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు మాత్రం నెలకు ఐదువేల రూపాయలు ఇచ్చి పార్టీకోసం వాడుకుంటోంది. వారు చేసేది పార్టీపని. తీసుకునేది ప్రభుత్వ జీతం. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అమెరికా సెనెట్ కమిటీ తీర్మానం

**న్యూఢిల్లీ, జులై14:** భారత ప్రధాని నరేంద్రమోడీ చారిత్రాత్మక అమెరికా పర్యటన తర్వాత మనదేశానికి అను కూలంగా అమెరికా కాంగ్రెస్ సెనేటోరి యల్ కమిటీ



ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అరుణాచల్‌ప్రదేశ్‌ను భారత్ అంతర్భాగంగా గుర్తిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సెనేటర్లు జెఫ్ మెర్క్లీ, బిల్ హాగెర్టీ, టిమ్‌కైన్, క్రిస్ వాన్ హోలెన్ ప్రవేశపెట్టారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా మెక్‌మాన్ రేఖను యునైటెడ్ స్టేట్స్ గుర్తిస్తుందని తీర్మానం పేర్కొంది. ఇప్పుడీ తీర్మానం పూర్తి ఓటింగ్ కోసం సెనేట్ ఫ్లోర్‌కు వెళుతుంది. అరుణాచల్‌ను భారత్‌లో అంతర్భాగంగా చూడ టంతో పాటు ఒకే రకమైన అభిప్రా యాలు కలిగిన భాగస్వాములతో సహకారాన్ని పెంపొందిచుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు ఆ తీర్మానం పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌ను చైనా దక్షిణ టిబెట్‌గా పిలుస్తోంది. భారత ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది. ఆ రాష్ట్రంతో భారత్‌కు విడదీయరాని బంధం ఉందని, ఇది తమ దేశ అంతర్భాగమని భారత్ చెబుతోంది. ఇక ఇప్పుడీ తీర్మానం అరుణాచల్ ప్రదేశ్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగమని ధృవీకరిస్తోందని, కానీ చైనాలో భాగం కాదని సెనేటర్ మెర్క్లీ అన్నారు. ఈ ప్రాంతానికి మరింత మద్దతు, సహాయాన్ని అందించడానికి అమెరికా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చైనా విస్తరణ వ్యూహానికి వ్యతిరేకంగా భారత్ సహా వ్యూహాత్మక భాగస్వాములకు అండగా ఉంటామని హాగెర్టీ తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండో, పసిఫిక్‌కు యునైటెడ్ స్టేట్స్ మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడుతుందని సెనేటర్ కార్నిన్ అన్నారు. భారత రాష్ట్రమైన అరుణాచల్‌ప్రదేశ్‌ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగంగా అమెరికా గుర్తిస్తోందని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆలస్యం లేకుండా ఆమోదించాలని సహ సెనేటర్లకు విజ్ఞప్తి చేశారు.

# 'మహా' కేబినెట్‌లో అజిత్‌కు 'ఆర్థికం'



**మరో 8 మంది మంత్రులకు శాఖల కేటాయింపు**

**ముంబయి, జులై 14:** బాబాయిపై తిరుగుబాటుప్రకటించి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరిన ఎన్సీపీ నేత అజిత్‌పవార్‌కు కీలకమైన శాఖలు దక్కాయి. అంతేకాకుండా ఆయనతోపాటు ప్రమాణస్వీకారంచేసిన ఎనిమిది మందికిసైతం మెజార్టీశాఖలు దక్కించుకోగలిగారు. సేనబిజెపి ప్రభుత్వంతో కలిసిన అజిత్‌పవార్‌కుకీలకమైన ఆర్థికశాఖను కేటాయించారు. తొమ్మిది మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలను కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఆర్థికశాఖతోపాటు ప్రణాళికశాఖను కూడా అజిత్ తీసుకున్నారు. ఇక చగన్ భుజబల్ ఆహార పౌరసరఫరాలశాఖ, వినియోగారుల పరిరక్షణ విభాగం చూస్తారు. ధర్మారావ్‌బాబా ఆత్రం డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అంటే ఎఫ్‌డిఎ పోర్టుఫోలియో సాధించుకున్నారు. సహకారశాఖను దిలిప్ వాల్సే పాటిల్‌కువెళితే ధనంజయ్‌ముండేకు వ్యవసాయ శాఖను అప్పగించారు. ఇక ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌కు అత్యంత విదేయుడుగా నిలిచితిరుగుబాటు వర్గంలో చేరిన హసన్ ముస్రిఫ్‌కు వైద్యవిద్యశాఖను నిర్వహిస్తారు. అనిల్ పాటిల్‌కు సహాయ పునరావాసం,ఉపద్రవ నివారణ మంత్రిత్వశాఖను కేటాయించారు. ఇక అదితి తత్కారేకు మహిళా శిశుసంక్షేమశాఖను ఇస్తే సంజయ్ బాన్సోడేకుక్రీడలు యువన సంక్షేమం, ఓడరేవుల పోర్టుఫోలియో ఇచ్చారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీలో చీలిక తెచ్చి తన వర్గం మొత్తం ఎమ్మెల్యేలతోకలిసి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసిన అజిత్‌పవార్ ఇపుడు కీలక పోర్టుఫోలియోలు కూడా దక్కించుకున్నారు. ఇక ఇపుడు పార్టీ గుర్తు, పార్టీపేరు తనవర్గానికే కేటాయించాలన్న పోరాటం ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో నిలిచింది. మంత్రివర్గ విస్తరణ పోర్టుఫోలియోల కేటాయింపుపై షిండే వర్గం, బిజెపిలోని ఎమ్మెల్యేలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తిరుగు బాటు ప్రకటించిన ఎమ్మెల్యేలకే పెద్ద పీటవేసి కీలకశాఖలు కేటాయించడంతో తమకు మంత్రిపదవులపై పెరిగిన ఆశలపై నీళ్లు చల్లినట్లయిందని వారిలో వారే మదనపడుతున్నారు.

ఇదే అదునుగా ఉద్ధవ్ వర్గం శివసేన మంత్రి వర్గ కూర్పు సజావుగానే ఉన్నా కొంత సమతుల్యత దెబ్బతిన్నదని, అనేకమంది ఎమ్మెల్యేల మంత్రి బెర్తులకోసం వేచి ఉన్నారని, వారికికాదని కేవలం ఎన్సీపీ రెబెల్స్‌కే కేటాయింపులుచేయడం ఎంతో కాలం ఈ సర్కారు కొనసాగదని స్పష్టంచేస్తోందని విమర్శలుచేసారు. మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు, ఎమ్మెల్యేల్లోకూడా తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని, మూడు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల అంచనాలకు తగ్గట్లు వ్యవహరించడం ఎంతో కష్టమని షిండేకు ఇపుడు ముళ్లబాట తప్పదని పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణలో ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యేలను విస్మరించడం ఆశ్చర్యం కలిగిస్తోందని వీటిపై షిండే ఏమి సమాధానంచెపుతారని శివసేన యుబీటీ నేత సంజయ్‌రౌత్‌ప్రశ్నించారు.

# కన్వర్ యాత్రికుల వాహనాన్ని ఢీకొట్టిన ట్రక్కు

## ఐదుగురు మృతి 19 మందికి తీవ్ర గాయాలు

**హరిద్వార్, జులై 14:** కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఒక భారీ ట్రక్కును ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లోచేరారు. హరిద్వార్‌కు కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఢీకొని ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. అత్యంత వేగంతో వస్తున్న ట్రక్కు అదుపుతప్పి



కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే భయపడిన డ్రైవర్ ట్రక్కును అక్కడే వదిలిపరారయ్యాడు. ఆతర్వాత ఆతడిని వెండబడించి అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీపోలీస్ కమిషనర్ రవికుమార్‌సింగ్ తమకు ప్రమాదం జరిగినట్లు రాత్రి 12.44 గంటలకు సమాచారం వచ్చిందని వెంటనే ఆస్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఢిల్లీవైపు వెళుతున్న ట్రక్కు వేగంగా వచ్చి హైవే డివైడర్‌కు ఢీకొని అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. మొత్తం 23 మంతి కన్వర్ యాత్రీకుల్లో 19 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అందరినీ సత్యవాది రాహా హరిష్ చంద్ర ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆసుపత్రికి వెళ్లేసరికే నలుగురు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.




# మనిషి తలను తిరిగి అతికించిన ఇజ్రాయెల్ వైద్యులు ప్రపంచంలో అద్భుతం సృష్టించిన వైద్యరంగం

**జరూసలెం, జులై14:** జోర్డాన్ వ్యాలీకి చెందిన పన్నెండేళ్ల సులేమాన్ హసన్‌కు సైకిల్ రైడ్ ఎంతో ఇష్టం. రోజు పాఠశాల నుంచి ఇంటికిరాగానే తప్పనిసరిగా తన సైకిల్‌పై వ్యాలీలోని రోడ్లపై చక్కర్లు కొట్టాల్సిందే. నిత్యం బిజీగా ఉండే వ్యాలీ రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని అతడిని తల్లిదండ్రులు తరచూ హెచ్చరించేవారు. అయితే ఓ రోజు హసన్ సైకిల్ రైడ్‌కి వెళ్లిన కొద్దిసేపటికి ఓ వ్యక్తి వాళ్ల ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. హసన్ కారు ఢీకొట్టిందని, తీనరవ గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు చెప్పాడు. ఆ వార్తకు హసన్ తల్లిదండ్రులు ఒక్కసారి షాక్‌కు గురయ్యారు. అల్లారుముదుగా పెంచుకుంటున్న కొడుక్కి ప్రమాదం జరిగిందని తెలియగానే ఏం చేయాలో తోచలేదు. వెంటనే తేరుకుని ఆసుపత్రికి బయల్దేరారు. హసన్ పరిస్థితి గురించి వైద్యులు చెబుతుంటే తమ కొడుకు తిరిగి బతికే అవకాశం లేదనే విషయం వారికి అర్థమైంది. కానీ బతికించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని వైద్యులు చెప్పడంతో తమ కొడుకు ఎప్పటిలానే తిరిగి వస్తాడని వారిలో చిన్న ఆశ మొదలైంది. హసన్ కేసును జెరూసలెంలోని హదస్సా ఈన్ కెరెమ్ ఆసుపత్రి వైద్యులు ఓ సవాలుగా స్వీకరించారు. ప్రమాదంలో హసన్ మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. దాంతోపాటు పొత్తి కడుపులో బలమైన గాయనమైనట్లు గుర్తించారు. దాదాపు తల , శరీరం ఒకదాన్నుంచి మరోటి వేరైన పరిస్థితిలో హసన్‌ను తీసుకొచ్చినట్లు ఆసుపత్రిలో డాక్టర్ తెలిపారు. హసన్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చిన వెంటనే మేమంతా అతడి పరిస్థితి చూసి నివ్వెరపోయాం. తల, మెడ కలిసే చోటులో తీవ్ర గాయమైంది. అక్కడ లిగమెంట్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటితోపాటు పొత్తికడుపులో బలమైన గాయాన్ని గుర్తించాం. అతడి పరిస్థితిపై సత్వర సమీక్ష నిర్వహించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించాం. ఈ ఆపరేషన్‌లో హసన్ తల, వెన్నెముకను తిరిగి కలిపాం. ఇది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. ఈ ఆపరేషన్ కోసం ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ వైద్యుల బృందంతోపాటు, నర్సులు ఆపరేషన్ థియేటర్‌లో కొన్ని గంటలపాటు ఎంతో శ్రమించారు. ఆపరేషన్ సమయంలో వైద్యుల సాంకేతిక అనుభవం ఎంతగానో ఉపయోగపడింది. ఈ కీలక ఘట్టంలో ప్రమాదం జరిగిన వెంటనే ట్రామా సిబ్బంది సత్వరం స్పందించి ప్రాథమిక చికిత్స అందించడం నుంచి ఆపరేషన్ చేయడం వరకు ప్రతి నిర్ణయం హసన్ ప్రాణాల్ని నిలబెట్టేందుకు తోడ్పడింది. మా ప్రయత్నం వృధా కాలేదు. ఆపరేషన్ విజయవంతమైంది అని డా.ఓహద్ ఈనావ్ తెలిపారు. గత నెలలో ఆపరేషన్ చేయగా ప్రస్తుతం హసన్ పరిస్థితి మెరుగవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆపరేషన్ తర్వాత నెలరోజులపాటు హసన్‌ను ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు అనుక్షణం గమనిస్తూ కంటికి రెప్పలా కాపాడారు. అపార అనుభవం ఉన్న వైద్య సిబ్బంది, సాంకేతికత, సత్వర నిర్ణయం, ట్రామా, ఆర్థోపెడిక్ బృందాలే మా అబ్బాయిని కాపాడాయి. ఇందుకు నేను వారికి పెద్ద థ్యాంక్స్ చెప్పడం మినహా ఏమీ చేయలేను అని హసన్ తండ్రి చెప్పారు.

# జమ్ముబేస్‌క్యాంప్‌ల నుంచి బయలుదేరిన అమర్‌నాథ్ యాత్రికులు



**జమ్ము, జులై 14:** వాతావరణం అనుకూలించడంతో జమ్ము నుంచిమరో అమర్‌నాథ్ యాత్ర బృందం బయలు దేరింది. కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య ఏడువేల మంది అమర్ నాథ్ యాత్రీకులు జ్యోతిర్లింగాన్ని సందర్శించేందుకు బయలుదేరారు. శుక్రవారం ఉదయంనుంచే దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో ఉన్న మంచు శివ లింగ సందర్శనకు బయలు దేరారు. మొత్తం 7245 మంది యాత్రీకులు వారిలో 4880 మంది పురుషులు, 936 మంది మహిళలు, 424 మంది సన్యాసులు వివిధ మతాల ప్రతినిధులు, ఆరుగురు చిన్నారులు కూడా భగవతినగర్ బేస్ క్యాంప్‌నుంచి బయలుదేరారు. మొత్తం 226 వాహనాల్లో ఈ కాన్వాయ్ అమర్‌నాథ్ గుహలకు బయలుదేరింది. అధికారులు వివరాలు వెల్లడిస్తూ 4101 మంది యాత్రీకులు పహల్గామ్ బేస్‌క్యాప్‌నుంచి 125 వాహనాల్లో బయలుదేరినట్లు తెలిపారు. మరో కాన్వాయ్ 101 వాహనాల్లో 3144 మంది యాత్రీకులతో బల్టాల్ బేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్‌గుహలకు బయలుదేరినట్లు సరిహద్దుభద్రతా అధికారులు తెలిపారు. దీనితో 12వ బ్యాచ్ యాత్రీకులు బయలుదేరినట్లయింది. ఇప్పటివరకూ మొత్తం 72,789 మంది యాత్రీకులు జమ్ముబేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్ గుహలకు బయలుదేరారు. జూన్ 30వ తేదీనుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. అమర్‌నాథ్ శివలింగం వద్ద ఇప్పటివరకూ 1,62,569 మంది పవిత్ర శివలింగాన్ని దర్శించుకున్నట్లు తేలింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్,గండేర్‌బాల్ జిల్లాలోని బల్టాల్‌ప్రాంతంనుంచి యాత్రీకులు వెళుతున్నట్లు తెలిపారు. అమర్‌నాథ్‌యాత్ర ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది.



# ఉక్రెయిన్‌కు చేరిన విధ్వంసక క్లస్టర్ ఆయుధాలు

**కీవ్, జులై 14:** యుద్ధ భూమిలో అతి భారీ స్థాయిలో విధ్వంసం సృష్టించే క్లస్టర్ ఆయుధాలు ఉక్రెయిన్‌కు చేరాయి. ఈ విషయాన్ని పెంటాన్ ధృవీకరించింది. రష్యా దళాలను సరిహద్దుల నుంచి పారదోలేందుకు వీలుగా ఈ ఆయుధాలను కీవ్‌కు సరఫరా చేస్తున్నట్లు గతంలో అమెరికా వెల్లడించింది. దీనిపై గత వారం జో బైడెన్ నిర్ణయం తీసుకోవడానికి కొన్ని నెలల ముందే అమెరికా అధికారులు వీటి సరఫరాపై మల్లగుల్లాలు పడ్డారు. సాధారణంగా క్లస్టర్ ఆయుధాలు గాల్లో ఉండగానే విచ్చుకొంటాయి. వాటిలోపల ఉన్న చిన్న బాంబులెట్స్ ఆ ప్రాంతం మొత్తం వెదజల్లుతాయి. వీటిల్లో కొన్ని పేలని వాటి శాతాన్ని డడ్‌రేట్‌గా పేర్కొంటారు. ఇవి అలాగే ఉండిపోయి యుద్ధం ముగిసిన తర్వాత ఆ ప్రాంతంలో జనసంచారం పెరిగిన సమయంలో పేలి ప్రమాదాలకు కారణం అవుతాయి. తాజాగా అమెరికా సరఫరా చేసే క్లస్టర్ ఆయుధాల్లో డడ్‌రేట్‌ను గణనీయంగా తగ్గించామని అమెరికా చెబుతోంది. వేల సంఖ్యలో తాము వీటిని ఉక్రెయిన్‌కు ఇస్తామని పెంటగాన్ చెబుతున్నా, కచ్చితమైన సంఖ్యను మాత్రం వెల్లడించలేదు. అమెరికా చివరిసారిగా వీటిని 2003లో ఇరాక్ యుద్ధంలో ఉపయోగించింది. తర్వాతి నుంచి వాటి వినియోగాన్ని ఆపేసింది. అప్పటి నుంచి అమెరికాలో భారీస్థాయిలో ఈ క్లస్టర్ ఆయుధాలు పేరుకుపోయాయి. ఇవి దాదాపు 30 లక్షల దాకా ఉన్నట్లు సమాచారం. వాటన్నింటినీ ఇప్పుడు ఉక్రెయిన్‌కు సరఫరా చేయడం ద్వారా అమెరికా వదిలించుకోబోతోంది. పెంటగాన్‌కు చెందిన డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ డగ్లస్ సిమ్స్ మాట్లాడుతూ, 'క్లస్టర్ ఆయుధాలు ఇప్పటికే ఉక్రెయిన్‌కు అందించేశాం. కానీ వాటిని కీవ్ దళాలు వాడాయో, లేదో తెలియదు' అని పేర్కొన్నారు. మరోవైపు మానవహక్కుల సంస్థ మాత్రం బైడెన్ ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఈ క్లస్టర్ ఆయుధాల వల్ల 2021లో ప్రపంచవ్యాప్తంగా 149 మంది అమామక పౌరులు మరణించడమో, గాయపడడమో జరిగిందని పేర్కొంది

# కొసావో పార్లమెంట్‌లో ఎంపిల మధ్య ఘర్షణ!

**కొసావో, జులై14:** బాధ్యతగల చట్టసభ సభ్యులే వీధి రౌడీల్లా బాహాబాహీకి తలపడ్డారు. అడ్డం వచ్చిన మహిళా సభ్యురాలినీ పక్కకు నెట్టేశారు. ఈ ఘటన కొసావో పార్లమెంట్‌లో చోటు చేసుకుంది. అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగిన ఈ ఘర్షణ వీడియో వైరల్‌గా మారింది. కొసావో పార్లమెంట్‌లో ప్రధాని అల్బిన్ కుర్టి దేశంలోని సెర్బ్ జాతీయులతో ఘర్షలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను సభకు వివరిస్తున్నారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుడు మెర్గిమ్ లేచి కుర్టి వైపు దూసుకెళ్లి నీళ్లు చల్లారు. ఈ చర్యతో పార్లమెంట్ ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దాడికి దిగారు. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఓ లీకైన ఆడియోపై చర్చ సందర్భంగా ఈ గొడవ జరిగింది. దీంతో పార్లమెంట్‌ను రెండు గంటలపాటు వాయిదా వేశారు.



కొన్నాళ్లుగా జాతులపరమైన ఘర్షణలతో ఉత్తర కొసావాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిలో అంతర్జాతీయ శాంతి దళాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మరికొంత మంది సైనికుల్ని నాటో అక్కడికి తరలించింది. కొసావో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యల్ని తీసుకుంటామని చెప్పింది. స్థానిక ఎన్నికలతో కొసావోలో గొడవలు మొదలయ్యాయి.

# సరిహద్దు ఇన్నర్‌లైన్‌లోని 62 గ్రామాలు మావే అస్సాం ప్రభుత్వానికి స్పష్టంచేసిన మిజోరమ్

**ఐజ్వాల్, జులై 14:** అస్సాం సరిహద్దువెంబడి ఉన్న ఇన్నర్‌లైన్ అటవీ ప్రాంతంలో 62 గ్రామాలు మిజోరమ్‌పరిధిలోనివేనని రాష్ట్ర హోంమంత్రి లాల్‌చమ్లియినా వెల్లడించారు. ఏళ్లతరబడి మిజోరమ్ మొత్తం 509 చదరపు మైళ్ల లవిస్తీర్ణ తమ పరిధిలోనిదేనని వాదిస్తోంది. 1875 బెంగాల్ తూర్పు ఫ్రాంటియర్ రెగ్యులేషన్ ప్రకారం వాస్తవ సరిహద్దును నిర్ణయించారని, అప్పటినుంచి తమసరిహద్దు వెంబడి ఇన్నర్‌లైన్‌లో ఉన్న 62 గ్రామాలు తమవేనని వాదించింది. అయితే అస్సాం మాత్రం భారత సర్వేశాఖ 1933లో రూపొందించిన చిత్రపటం ప్రకారం నిర్దేశించిన సరిహద్దే రాజ్యాంగబద్ధమైన సరిహద్దు అని వాదిస్తోంది. మిజోరమ్‌లోని మూడు జిల్లాలు ఐజ్వాల్, కోలాసిబ్, మామిట్ జిల్లాలకు 164.6 కిలోమీటర్ల అంతర్‌రాష్ట్ర సరిహద్దు ఉంది. ఈ జిల్లాలకు మూడు అస్సాం జిల్లాలు ఎదురవుతాయి. కచార్, హైలాకండి, కరీంగంజ్ జిల్లాలు మిజోరమ్ మూడు జిల్లాలతో సరిహద్దు పంచుకుంటున్నాయి. గత ఫిబ్రవరిలోనే తమ డిమాండ్,తమ నివేదికలను అస్సాం ప్రభుత్వానికి నివేదించామని హోంమంత్రి తెలిపారు. ఇక సరిహద్దు వివాదంపై తదుపరి చర్చలకు తేదీ నిర్ధారణ కావాల్సి ఉంటుందన్నారు. ఇవేకాకుండా అనేకపర్యాయాలు రెండు రాష్ట్రాలు వర్చువల్ సమావేశాలునిర్వహించుకున్నాయి. 2021 జులైలో ఈ వివాదం తీవ్రస్థాయికి చేరింది.రెండురాష్ట్రాల పోలీసులు ఒకరిపై ఒకరు సరిహద్దుల్లో కాల్పులుజరుపుకోడం వల్ల ఆరుగురు పోలీసులు, ఒక అస్సాం పౌరుడు చనిపోయారు. మిజోరమ్‌లోని వైరెంట్ గ్రామం వద్ద ఈ ఘర్షణ జరిగింది. ఈ తర్వాత రెండు రాష్ట్రాలు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాలతో చర్చలుజరిపాయి. చివరిసారిగా 2022 నవంబరులో గువాహతిలో చర్చలుజరిగాయి. రెండువైపులా చర్చలుజరిగినతర్వాత మిజోరమ్ తమ గ్రామాల జాబితాను వెల్లడిస్తుందని, వారి భౌగోళిక ప్రాంతం, వివిధ జాతుల ప్రజల వివరాలు, మూడునెలల్లోపు అందిస్తుందని నిర్ణయించారు. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే మిజోరమ్ తన నివేదికను అందించింది. జనవరిలో మిజోరమ్ ప్రభుత్వం అధ్యయన



బృందానికి తమ నివేదికను అందచేసింది. మిజోరమ్‌ముఖ్యమంత్రి జోరామ్‌తంగా అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మలు రెండుసార్లు ఢిల్లీలోనే కలిసి చర్చలుజరిపారు. సరిహద్దు వివాదాన్ని కేంద్రం జోక్యంతోనే పరిష్కరించుకోవాలని రెండురాష్ట్రాలు ఇపుడు భావిస్తున్నాయి.



# భారీ వర్షాలకు పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్ల పంటనష్టం

**చండీఘర్,జులై 14:** దేశ్యాప్తంగా ఉత్తరాది రాష్ట్రాల్లోకురిసిన వర్షాలకు ప్రత్యేకించి పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్లలో వరిపంట దెబ్బ తిన్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. పంజాబ్‌లోనే కాకుండాపరిసరాల్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. దీనితో రాష్ట్రంలో 2.40 లక్షల హెక్టార్ల వరిపంట దెబ్బతినగా వాటిలో 83 వేలహెక్టార్లవరకూ మాత్రమే మళ్లీ నాట్లు పడ్డాయనిరాష్ట్రం వెల్లడించింది. పాటియాలా, సంగ్రూర్, మొహాలి, లూథియానా, జలం ధర్, ఫతేఘర్‌సాహిబ్ జిల్లాల్లోనే ఎక్కువ నష్టం వాటిల్లిందని సర్కారు వెల్లడించింది. రైతులకు వరినారును పంపిణీచేస్తున్నామని, మళ్లీ నాట్లు వేసుకునేందుకు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.ఎక్కువగా పిఆర్ 126 రకం నాట్లు వేస్తున్నారని, వీటితోపాటే బాస్మతి ధాన్యం కూడా సాగుచేస్తున్నట్లు తెలిపారు.

# కొవిడ్‌తో, ఉక్రెయిన్ యుద్ధంతో మరింత పెరిగిన పేదరికం

**మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి**

**న్యూయార్క్,జులై 14:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, కొవిడ్19 మహమ్మారి ఉపద్రవాలతో ప్రపంచ వ్యాప్తంగా 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోనికి నెట్టివేయబడ్డారని ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకటించింది. 2020నుంచి ఈ సంఖ్య పెరుగుతూనే వస్తోందని అందువల్లనే అభివృద్ధిచెందుతున్న దేశాలు తమతమ రుణాల చెల్లింపులను వాయిదా వేసుకోవాల్సి వస్తోందని వివరించింది. 75 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి నెట్టివేయబడ్డారని, రోజుకు 2.15 డాలర్లకంటే తక్కువ సంపాదనతోనే కాలం వెళ్లదీస్తున్నట్లు సమితి నివేదికలోప్రస్తావించింది. 2020 నుంచి 2023 సంవత్సరం వరకూ ఇదేపరిస్థితి కొనసాగింది. 90 మిలియన్ల మంది రోజుకు 3.65 డాలర్లు మాత్రమే దినసరి ఉపాధిని పొందు తున్నారని, దీనివల్ల వీరుసైతం దారిద్ర్యంలో కొనసాగుతున్నట్లు ఐక్యరాజ్య సమితి నిర్ధారించింది. అంతకుముందే ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా 330 కోట్ల మంది తాము తీసుకుంగటున్న రుణాల్లో భారీ మొత్తం చెల్లింపులు చేస్తున్నారని వివరించారు. ఎక్కువ వడ్డీరేట్లకారణంగానే నిరుపేద దేశాల్లోప్రజానీకం తమ రుణభారాన్ని అధిగమించలేకపోతున్నట్లు వాదించింది. ప్రపంచ జిడిపిలో 0.065శాతంగా వీరి రాబడుల నష్టం ఉందని, అంటే 107 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విదేశీ రుణ సేవల్లో నాలుగో వంతు ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అంతకుముందే ఐక్యరాజ్యసమితిసెక్రటరీ జనర్ ఆంటోనియో గ్యుటరెస్ మాట్లాడుతూఅంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, సంస్థలను సంస్కరించాల్సిన అవసర ంఎంతో ఉందని, కాలం చెల్లిన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రాచీన కాలం నాటి చట్టాలు ఇకపై కొనసాగడం ఎంతమాత్రం వీలు కాదని మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవస్థలు అవసరం ఎంతో ఉందని గ్యుటర్రెస్ అభిప్రాయపడ్డారు.

# దేశంలోనే మొదటిసారిగా ఎలివేటెడ్ ట్యాక్సీవే!

**న్యూఢిల్లీ, జులై14:** దేశంలోనే అతిపెద్దదైన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా నిర్మించిన ఎలివేటెడ్ ఈస్టన్ క్రాస్ టాక్సీ వేలతో పాటు నాలుగో రన్‌వేను పౌరవిమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు.



దేశంలో విమానయానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొత్తగా ఇసిటి అందుబాటులోకి రావడంతో కింది నుంచి రోడ్డు మార్గం, పై నుంచి వంతెన తరహా టాక్సీ వే కలిగి ఉన్న దేశంలోని ఏకైక విమాన్శాయంగా ఐజిఐఎ అవతరించింది. ఇదిలా ఉండగా విమానాశ్రయంలోని టర్మినళ్లు, హ్యాంగర్లను రన్‌వేలతో అనుసంధానించే ప్రత్యేక మార్గాలే టాక్సీ వేలు. ఇసిటి పొడవు 2.1 కిలోమీటర్లు. ఇది ఢిల్లీ విమానాశ్రయంలోని ఉత్తర దక్షిణ ఎయిర్‌ఫీల్డ్‌లను అనుసంధానిస్తుంది. మూడో రన్‌వే నుంచి టర్మినల్ 1కి మధ్య దూరాన్ని ఏడు కిలోమీటర్ల మేర తగ్గిస్తుంది. ఏ380, బి 777, బి747 సహా వైడ్ బాడీ విమానాలు దీనిపై నుంచి రాకపోకలు సాగించవచ్చు. ఇప్పటికే ఢిల్లీ యిర్‌పోర్టుకు రోజూ 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మున్ముందు మరింత రద్దీని తట్టుకునేలా ప్రయాణికుల సమయం ఆదా చేసేలా సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# హాలీవుడ్‌లో మోగిన సమ్మె సైరన్

## 63యేళ్లలో తొలిసారి!




**లాజ్ఏంజెల్స్, జులై 14:** హాలీవుడ్‌లో సినిమా షూటింగ్‌లు ఆగిపోయాయి. స్టార్ట్..కెమెరా..యాక్షన్ పదాలు వినిపించట్లేదు. సినీప్రియులు ఎదురుచూస్తున్న ఎన్నో సినిమాలు, సిరీస్‌ల విడుదల ఆలస్యం కానుంది. 63 యేళ్లలో ఎన్నడూలేని విధంగా నటీనటులు, రచయితలు సమ్మె చేపడుతుండడంతో అమెరికా కాలమానం ప్రకారం గురువారం నుంచి చిత్ర పరిశ్రమలో అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయి. కృత్రిమ మేథ నుంచి పొంచి ఉన్న ముప్పు, అరకొర జీతాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నిరవధిక సమ్మె జరుగుతోంది. తమ ఆందోళనపై నిర్మాణ సంస్థలతో జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ ఈ సమ్మె చేపడుతోంది. ఈ గిల్డ్‌కు 1,60,000 మంది నటీనటులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 11 వారాల క్రితమే సమ్మె చేస్తోన్న రచయితలకు వీరు తోడయ్యారు. 1960లో అంటే సరిగ్గా దాదాపు 63యేళ్ల క్రితం అప్పటి ప్రముఖ యాక్టర్, అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ నేతృత్వంలో ఈ రెండు సంఘాలు కలిసి సమ్మె చేశాయి.



# సుప్రీంలో ఇద్దరు కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ,జులై 14:** సుప్రీంకోర్టు న్యాయ మూర్తులుగా జస్టిస్ ఉజ్జల్ భూయన్, జస్టిస్ ఎస్. వెంకట నారాయణ భట్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇద్దరు కొత్త న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. 2011లో గువాహటి హైకోర్టులో భూయాన్ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. తాజాగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తి గా బాధ్యతలు చేపట్టారు. ట్యాక్సేషన్‌లాలో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్సేషన్‌తో పాటు విభిన్న రంగాలకు సంబంధించిన కేసులను విచారించారు. ఆయన తీర్పుల్లో చట్టం, న్యాయానికి సంబంధించి విస్తృత కోణాలను స్పృశించారు. మరోవైపు జస్టిస్ వెంకట నారాయణ భట్ 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తొలిసారి న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో ఆయన్ను కేరళ హైకోర్టుకు బదిలీ చేశారు. అక్కడ ఆయన 2023 జూన్ నుంచి ప్రధాన న్యాయమూర్తిగా అదే కోర్టులో బాధ్యతలను స్వీకరించారు.

# వైఎస్సార్సీ మళ్లీ అధికారంలోకి వస్తుంది

## - పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వే నివేదిక: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగితే జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రముఖ పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వే వెల్లడించిందని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా శుక్రవారం విజయసాయిరెడ్డి పలు అంశాలు వెల్లడించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై రాష్ట్రంలో 56శాతం ప్రజలకు అనుకూలంగా ఉన్నారని సర్వే నివేదికలో వెల్లడించిందని పేర్కొన్నారు. తెదేపా-జనసేన పార్టీలు కలిసినా మళ్లీ అధికారం వైకాపాకే దక్కుతుందని అన్నారు. కేంద్ర పథకాల క్రెడిట్ తీసుకునే ఆసక్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు: కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి క్రెడిట్ తీసుకునే ఆసక్తి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎంత మాత్రమూ లేదని ఎపి భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి గ్రహించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక కేటగిరీ స్టేటస్, రైల్వే జోన్ , వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ సంస్థగానే కొనసాగించటం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయటం, చెన్నై-వైజాగ్ కారిడార్, రైతులకు మద్దతు ధర పెంపు మొదలగునవి త్వరితగతిన మంజూరు చేసేలా చూడాలని కోరారు.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లు: ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లు అని విజయసాయిరెడ్డి కొనియాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలందించే డెలివరీ సిస్టమ్‌లో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు నడిపించే క్రమంలో సైనికుల్లా పనిచేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థలో ప్రజల ముంగిటకే పాలన వచ్చిందన్నారు. దేశం గర్వించే రీతిలో చంద్రయాన్-3 ప్రయోగం: ఆంధ్రప్రదేశ్ నుంచి చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు దేశానికి గర్వకారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రయోగం విజయవంతంగా పూర్తవుతుందని, చంద్రుడిపై సాఫీగా ల్యాండ్ అవుతుందని , ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నాల్గవ దేశంగా ఇండియా అవతరిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని ఆయన పేర్కొన్నారు.



# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం



**శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శుక్రవారం శివభక్తులతో కిట కిట లాడింది.ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు విఐపిల తాకిడి పెరిగింది.ఓ వైపు రాజకీయ నాయకులు,మరో వైపు సినీ నటులతో ఆలయం రద్దీ రద్దీగా కనబడింది.వచ్చిన విఐపిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. విఐపిలకు ప్రోటోకాల్ ఏర్పాటు చేసారు. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించకుండా చక చకా క్యూలైన్ కదిలేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇక్కడకు వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కులేదు. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలనుసజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవి కావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించు కుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ద తరువాత చూపటం లేదు. దాంతో పలు అభివృద్ది కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.శుక్రవారం సుమారు 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు దేవస్థానం విడుదల చేసిన సమాచారం మేరకు తెలిసింది.

మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్థ రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

# పుణ్యక్షేత్రంలో స్వామినారాయణన్ గురుకులం ట్రస్టు ఏర్పాటు

## కేంద్ర మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పర్యవేక్షణ

## సుమారు రూ.100కోట్లతో ఏర్పాటుకు చర్యలు

**తొట్టంబేడు, జూలై 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరో ప్రతిష్టాత్మకమైన గురుకులం ప్రారంభం కానుంది. భారతదేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామినారాయణ్ ట్రస్టు సారథ్యంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ కేంద్రమంత్రి జలగం ప్రసాదరావు పర్యవేక్షణలో స్వామినారాయణ్ (స్వామినారాయణ గురుకుల) గురుకులం ప్రారంభం కానుంది. ఈ గురుకులాన్ని విద్యాలయం కేంద్రంగా ఉన్న ఏర్పేడు మండలంలో మహిళా వైద్యకళాశాల సమీపంలోని వికృతమాల వద్ద ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతించిందని ప్రసాదరావు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేయనున్న గురుకులం ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో శాసనసభ్యుడు మధుసూదన్‌రెడ్డి సహకారంతో 15 ఎకరాల స్థలాన్ని అందించారని ప్రసాదరావు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు శ్రీకాళహస్తి నియోజకవర్గంతో రాజకీయ సాన్నిహిత్యం ఉంది. తండ్రిబాటలోనే తనయుడు కూడా పయనిస్తూ ఇక్కడ గురుకులం ఏర్పాటుకు చొరవ చూపడంపై పలువురు అభినందిస్తున్నారు. చారిత్రాత్మక ప్రసిద్ధిచెందినగుడిమల్లం పరశురామేశ్వరాలయానికి సమీపంలో గల వికృతమాలలో ఆహ్లాదకర వాతావరణంలో గురుకులం ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ కూడా తమకు సహాయసహకారాన్ని అందించి భూమిని అందించడంలో కృషిచేశారన్నారు. రాష్ట్రంలో మూడు గురుకులాలను ఏర్పాటు.. స్వామినారాయణ్ గురుకులం ట్రస్టు ఏర్పాటును నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం వికృతమాల వద్ద ఏర్పాటుచేస్తున్నామని ఇందుకు సంబంధించి ఈనెల 16వ తేదీన వివిధ ప్రాంతాల నుంచి వచ్చే స్వామీజీలు స్థల పరిశీలనకు వస్తున్నారన్నారు. నేటి విద్యావ్యవస్థలో చదువులున్నా, సంప్రదాయాలు, సంస్కృతి, తల్లిదండ్రులను గౌరవించక పోవడం, ముఖ్యంగా యువత గాడితప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన స్వామినారాయణన్ గురుకులం ట్రస్టు ఏర్పాటుకు సంబంధించి తాము రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో చర్చించగా ఆయన ముఖ్యమంత్రితో చర్చించి సంసిద్ధం చేశారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఏర్పేడు మండలంలోని, విశాఖ పట్నంలో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు ప్రతిపాదనలు రాగా అప్పటికప్పుడే పాఠశాల ఏర్పాటుకు అవసరమైన భూమి వికృతమాల వద్ద 15 ఎకరాలు కేటాయించారన్నారు. విశాఖలోను 15ఎకరాలు,పులివెందులలో 12ఎకరాలలో ఏర్పాటుచేయడంతోపాటు నూజివీడు ఎంఎల్ఏ కూడా తమతోచర్చించారని త్వరలోనే ఇక్కడ కూడా పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గురుకుల పాఠశాలలో స్థానికులకు 25శాతం సీట్లు, రాష్ట్ర స్థాయిలో 50శాతం సీట్లు మరో 50శాతం సీట్లు అంతర్జాతీయ స్థాయిలో కేటాయింపు ఉంటుందన్నారు. ఇందులో అత్యంత విద్యాబోధనతో పాటు ప్రధానంగా క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. గురుకులంలో ఇది ప్రత్యేకతమైందన్నారు. ఒక్కొ తరగతిలో 30సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. అరుణాచలంకు చెందిన స్వామిజీలు కూడా వస్తున్నారని వివరించారు. ఇలాంటి పాఠశాల ఏర్పాటుతో విద్యార్థుల్లో చక్కని క్రమశిక్షణ పోటు చేసుకుంటుందన్నారు. నేటి పరిస్థితుల్లో చదువు కోడదం వేరు, వారి ప్రవర్తన వేరన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70 పాఠశాలలు ఉన్నా యన్నారు. గురుకులం లో 150 గోవులతో గోశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గోవులు ఇచ్చే పాలతోనే విద్యార్థులకు పంపిణీచేస్తామన్నారు. ఇవికాకుండా జలగం వెంగళరావు ఛారిటబుల్ ట్రస్టుతో ఎపిఎన్.ఎటిటీ, బీరాలు స్కాలర్షు, మోటార్లు అందిస్తున్నామన్నారు. తమ కుటుంబసభ్యులతో ఇవి సాగుతున్నాయన్నారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాల మారాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేశానన్నారు. తమిళనాడు, ఒరిస్సా, ఏపి, తెలంగాణలో సేవా కార్యక్రమాలు చేపట్టా మన్నారు. నేటి యువతకు ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించగా నేటియువతలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ గురుకులంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈప్రాంతంలో గురుకులం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తిలో పితావరావు కుటుంబసభ్యులతో ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. కళ్యాణిడ్యాం నిర్మాణం చేపట్టింది కూడా తన తండ్రి హయాంలోనే అని గుర్తుచేశారు.



# ఉపాధ్యాయ బదిలీల్లో పైరవీలు, అక్రమాలు

## -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విమర్శ

**అమరావతి, జూలై14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యాశాఖ కార్యాలయాలు వైఎస్సార్సీ కార్యాలయాలుగా మారిపోయాయని, జగన్ ప్రభుత్వం తప్పులమీద తప్పులు చేస్తూ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విమర్శించారు.సాధారణ బదిలీల అనంతరం బ్లాక్ చేసిన పోస్టుల్లో వెంటనే ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అక్రమ బదిలీలు జరపటం సరికాదన్నారు.. విద్యాశాఖలో దొడ్డిదారిన బదిలీలు అధికమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో వందల మందికి ప్రభుత్వ బదిలీ ఉత్తర్వులు వచ్చాయని, మరికొంతమంది బదిలీల కోసం పైరవీలు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల సామాన్య ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మార్మూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయుల సర్వీసు మొత్తం అక్కడే పనిచేయాల్సి వస్తోందన్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంగ్త్ సమస్యలతో జీతాలు చెల్లించటంలో తీవ్రజాప్యం ఏర్పడుతోందని అన్నారు. దీన్ని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో దాదాపు 40శాతం మంది ఉపాధ్యాయులు ఈ నెల జీతాలు అందుకో లేక పోయారని అన్నారు. పిజిటీలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు రెండు నెలలుగా జీతం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. డిఇఒ పూల్‌లో ఉన్న ఎల్‌పీలకు కూడ జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలుగా మారిన పాఠశాలలకు డిడిఓ కోడ్స్ లేని కారణంగా వారికి జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను తొలగించిన కారణంగా ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు.

# నేటి ఉదయం 8.30 గంటలకు బిఎస్ రావు అంతిమయాత్ర

**హైదరాబాద్, జులై 14,ప్రభాతవార్త:** భారత విద్యారంగ దిగ్గజం శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు గురువారం హైదరాబాద్‌లో హార్ట్ అటాక్‌తో కన్ను మూయటం యావత్ విద్యాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. అదే రోజు ఆయన పార్థివ దేహాన్ని విజయవాడ తాడిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్‌కు తరలించి సందర్శనార్థం ఉంచారు. ఆ మహోన్నత వ్యక్తికి నివాళులు అర్పించ దానికి రాజకీయ ప్రముఖులు, విద్యా, వ్యాపారవేత్తలతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు అశేష ప్రజానీకం తాడిగడప విచ్చేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. ఈ రోజు అమెరికా నుంచి ఆయన చిన్న కుమార్తె సీమ విజయవాడ చేరుకోవడంతో ఆయన అంతిమయాత్రను శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నట్టు ఈ అంతిమ యాత్ర విజయవాడ తాగిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్ నుంచి ప్రారంభమై ఈడుపుగల్లులోని వ్యవసాయక్షేత్రం వరకు కొనసాగుతుందనీ.. అక్కడే అంతిమ సంస్కారాలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# నకిలీ ప్రచారం చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టను

## తెలుగుదేశం పై సాగుతున్న విషప్రచారం కుట్రలకి చెక్ పెడతాను

## పోతుల సునీత,గుర్రంపాటి దేవేందర్ రెడ్డిలపై చెరో రూ.50కోట్ల దావా : నారా లోకేష్

**మంగళగిరి, జూలై 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా నలభైఏళ్ళుగా సాగుతున్న నిరాధార ఆరోపణలు,అసత్యాల ప్రచారానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెక్ పెడతానన్నారు.వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్,ఏపి ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్,ఏపి ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి,వైసీపీ ఎమ్మెల్సే పోతుల సునీతలపై మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేసిన లోకేష్,శుక్రవారం వాంగ్మూలం నమోదుకి హాజరయ్యారు.అనంతరం మంగళగిరి టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో నా చదువు,ఫీజులై అడ్డగోలు ఆరోపణలుచేశారు.కాలేజీ ఫిజు చెల్లించిన మాబా ్యంక్ ఖాతాల వివరాలు,రశీదుదు ఆధారాలతో సహ నిరూపించామన్నారు.అంతటితో ఆగని కాంగ్రెస్ నేతలు మా వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు గుపి ్పంచారని,నాకు రెండోపెండ్లి అయ్యిందని,ఇంకో అబ్బాయి ఉన్నాడని,దారుణమైన ఫేక్ ప్రాపగాండ చేశారన్నారు.తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి వైకాపా బాడీ షేమింగ్ చేస్తూ,లేని ఫోటోలు మార్ఫింగ్ చేశారని విమర్శించారు.తన విద్యాభ్యాసమంతా ఇంగ్లీషు మీడియంలో సాగడంతో తెలుగు మాట్లాడేటప్పుడు అటు ఇటు ఒక పదం అనడంవల్ల వాటినే భారీ ఎత్తున ట్రోలింగ్ చేశారని,దారుణమైన భాషతో నన్ను అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు.టిడిపి సర్కారు అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్‌మెంట్,ఫైబర్‌నెట్,వెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్,అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్,ఐటి కంపెనీలకు వచ్చిన ఇన్సెంటివ్ కుంభకోణం పేరుతో వైకాపా ఆరోపణలు చేసిందని తెలిపారు.టిడిపి పాలనలో 6లక్షల కోట్ల అవినీతి జరిగిందని పుస్తకం వేసి 6పైసల అవినీతిని కూడా నిరూపించలేని వైకాపా ఇప్పుడు మరో మార్గంలో ఆరోపణలు ఆరంభించిందన్నారు.జగన్ దళితులకు ఏంపీకారని నేను ప్రశ్నిస్తే...దళితులు ఏం పీకుతున్నారని వీడియో మారి ్ఫంగ్ చేయడం వైకాపా విషప్రచారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు.వైకాపా కోసం పేటిఎం బ్యాచులు చేస్తునన ఈ ఫేక్ ప్రాపగాండకు చెక్ పెట్టాలనే నిర్ణయించుకున్నానని చెప్పారు.వైకాపా నేతల తప్పుడు ప్రచారంపై క్రిమినల్,సివిల పరువునష్టం కేసులు వేస్తున్నానన్నారు.విశాఖ ఎయిర్‌పోర్టులో 25లక్షల చిరుతిండ్లు నేనే భోంచేశానని సాక్షి,డెక ్కన్ క్రానికల్,వీక్ పత్రికల్లో వేయించారు.దీనిపై నోటీసులుపంపితే వీక్ పత్రిక క్షమాపణలు చెప్పగా సాక్షి,డెక్కన్ క్రానికల్ స్పందించలేదన్నారు.సాక్షిపై 75కోట్లు,డెక్కన్ క్రానికల్ పై 25కోట్లు పరువనష్టం దాఖలు చేశానన్నారు.వైకాపా ఎమ్మెల్సీ పోతుల సునీత వ్యక్తిగతంగా నాతండ్రి తల్లి, భార్య బ్రాహ్మణి దూషించడంతోపాటు నీతి నిజాయితీగా వ్యాపారాన్ని నడుపుతుంటే సారా వ్యాపారం చేస్తున్నారని,మా అమ్మ,బ్రాహ్మణి తాగుతారని చెప్పలేని భాషలో ఆరోపించారు.ఆమెకి నోటీసులు పంపితే తీసుకోకపోవడంతో రూ.50కోట్లకి క్రిమినల్ డిఫర్మేషన్ కేసు దాఖలు చేశరన్నారు.మా పిన్నమ్మ కంఠమనేని ఉమామహేశ్వరీ చావుకి నేనే కారణం అని వైసిపీ నేత గుర్రంపాటి దేవేంద్రరెడ్డి అనేక ఆరోపణలుచేశాడు.నాకు అక్కాచెల్లెళ్ళు లేరు,నా పిన్నమ్మ కూతుర్లే నా చెల్లెళ్ళు,వారి పెళ్ళిళ్ళు నా తల్లి ఒక బాధ్యతగా చేసింది. మా పిన్నమ్మపై ఆస్తికోసం దాడి చేశానని,సోషల్ మీడియాలో గుర్రంపాటి దేవేందర్ రెడ్డి పోస్టులు పెట్టాడు.తప్పుడు సర్వే నంబర్లతో తప్పుడు పోస్టులు నాపై పెట్టిన గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి నోటీసులు పంపితే.పిరికి సన్నాసి అవి తీసుకోలేదని ఎద్దేవా చేశారు.అందుకే రూ.50కోట్ల పరిహారానికి పరువునష్టం కేసువేశాను.1982నుంచి ఎన్టీఆర్,చంద్రబాబు, నేను,నాకుటుంబంపైన పథకం చేస్తున్న ఈ విషప్రచారానికి చెక్ పెట్టాలని,సివిల్,క్రిమినల్ కేసులు దాఖలుచేస్తున్నానని వివరించారు.ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేసేవారిని ప్రచురించేవారిని,ప్రసారం చేసే ఏ ఒక్క వైకాపా వాడిని,మీడియాను వదిలిపెట్టను అని హెచ్చరించారు.తాను ఏనాడు ఒక్క తప్పు చేయలేదు.జగన్ తన తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని 43వేల కోట్లు దోచుకున్నాడు అందుకే ఆస్తులు ఈడి ఆటాచ్‌మెంట్లో ఉన్నాయన్నారు.జగన్‌పై మేముచేసిన ఆరోపణలు సిబిఐ నిర్ధారించింది.మాపై వైకాపా చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు.



# మారుడు తండ్రి కామవాంఛకు బలైన మైనర్లు

## - ఏలూరు సమీపంలోని గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసిన వైనం - అయిదేళ్లుగా లైంగిక వేధింపులకు గురి - ఎస్పీ ప్రశాంతి ఆదేశాలతో తల్లి, మారు తండ్రి అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు** రోజు రోజుకు సమాజ పోకడలతో మహిళలకు భద్రత కరువవుతోందనడంతో ఎటువంటి సందేహం లేదు. మహిళలు, మైనర్ బాలికల రక్షణకు ప్రభుత్వం అనేక రక్షణ చట్టాలు తీసుకువస్తున్నప్పటికీ లైంగిక వేధింపులు ఆగడం లేదు. తండ్రి స్థానంలో వున్న సదరు మారుడు తండ్రి వరుసకు కుమార్తెలైన ఇరువురు మైనర్లపై తల్లి ప్రోత్సాహంతోనే గత ఐదు సంవత్సరాలుగా లైంగిక వేధింపులకు పాల్పడి శారీరకంగా లోబర్చుకుని ఇరువురు మైనర్లను గర్భవతులు చేసిన సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. ఎట్టకేలకు సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ సిఐ ఇంద్ర శ్రీనివాస్ సదరు మారుడి తండ్రితో పాటు మైనర్ల తల్లిని సైతం అరెస్ట్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా చోటు చేసుకున్న ఈ సంఘటనతో ఇటు మహిళా సంఘాలు అటు ప్రజాసంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ కేసుకు సంబంధించి దిశ పిఎస్ సిఐ ఇంద్ర శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లాలోని నూజివీడు సబ్ డివిజన్ పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వట్లూరు పంచాయతీకి చెందిన ఒక గ్రామానికి చెందిన పుట్టా సతీష్ పవన్ కుమార్‌కు విశాఖపట్నంకు చెందిన పట్టా విజయలక్ష్మికి 2010వ సంవత్సరంలో రెండవ వివాహమైంది. వాస్తవానికి విజయలక్ష్మికి 2004వ సంవత్సరంలో వేరొక వ్యక్తితో వివాహం జరిగిన అనంతరం భార్య,భర్తలిద్దరూ జీవనోపాధి నిమిత్తం రాజమండ్రికి మకాం మార్చారు. అయితే రాజమండ్రిలో జీవనం సాగిస్తున్న సమయంలో విజయలక్ష్మికి మొదటి భర్తతో ఇరువురు కుమార్తెలు కలిగారు. తదనంతరం 2007వ సంవత్సరంలో విజయలక్ష్మి మొదటి భర్త మృతి చెందాడు. దీంతో వరుసకు బావ అయిన పుట్టా సతీష్‌కు సమాచారం అందడంతో ఆమెకు అండగా నిలిచి 2010వ సంవత్సరంలో అధికారికంగా విజయలక్ష్మిని రెండవ వివాహం చేసుకున్నాడు. వివాహానంతరం విజయలక్ష్మి, ఆమె కుమార్తెలను తీసుకువచ్చి ఏలూరు సమీపంలో సతీష్ కాపురం పెట్టాడు. అయితే గత ఐదేళ్ళ క్రితం పెద్ద కుమార్తెపై కన్నేసిన మారుడు తండ్రి సతీష్ ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. సతీష్ చేస్తున్న అఘాయిత్యాలకు మైనర్ల తల్లి విజయలక్ష్మి కూడా సహకరిస్తుండటంతో సతీష్ మారుడు తండ్రి అనే విషయాన్ని మరచి పెద్ద కుమార్తెను శారీరకంగా లోబర్చుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా ఐదు సంవత్సరాలుగా పెద్ద కుమార్తెపై అత్యాచారాచానికి పాల్పడుతూనే చిన్న కుమార్తెపై కూడా గత మూడేళ్ళుగా అత్యాచారానికి పాల్పడుతున్నాడు. దీంతో 17 సంవత్సరాల పెద్ద కుమార్తె 2021వ సంవత్సరంలో ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తదనంతరం 2022వ సంవత్సరంలో 16 సంవత్సరాల రెండవ కుమార్తె కూడా ఒక మగ శిశువుకు జన్మనివ్వగా పురిట్లోనే ఆ బిడ్డ మృతి చెందింది. ఇదంతా బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా ఎంతో పకడ్బంధీగా తన నీచమైన కార్యకలాపాలను సతీష్ సాగిస్తున్నాడు. ఈ తరుణంలో ఈ అమానవీయ సంఘటన గురించి సమాచారం అందుకున్న ఎస్పీ డి.మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు దిశ పోలీసులు పకడ్బంధీగా మారుడు తండ్రి సతీష్‌ను, తల్లి విజయలక్ష్మిని శుక్రవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



శుక్రవారం సాయంత్రం విజయవాడలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎస్ రావు భౌతకకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

# మద్యనిషేధం పేరుతో కోట్ల గడిస్తున్న సర్కార్

**తణుకు(గణపవరం)ప్రభాతవార్త.** మద్య నిషేధమని కోట్లు గడిస్తూ,రైతులను మోసం చేసిందని పవన్‌కళ్యాణ్ విమర్శించారు.శుక్రవారం తణుకులో జరిగిన వారాహి యాత్ర జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక 60రూ.లు ఉన్న మద్యం 160రూ.లకు పెరిగిందని అన్నారు.మద్యం ధరలు పెంచి పేదల కడుపుకోడుతున్నారని అన్నారు.ఈ ప్రభుత ్వం వచ్చాక 3లక్షల బెల్టు షాపులు పెరిగాయని అన్నారు.మహిళలు జగన్ పాలనలో 3172 మంది హత్యచారానికి గురైయారని అన్నారు.ఈ రాష్ట్రం మహిళ హోం మంత్రి ఏమి చేసో ్తందని అన్నారు.జగన్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోయాయన్నారు.రాష్ట్రం నుండి గంజాయి రవాణా అవుతుందని నివేదికలు వస్తున్నాయని అన్నారు.మహిళ వాలంటీర్ల కడుపుకోడుతున్నారని అన్నారు.తప్పు చేసిన వారు జైలుకు వెళ్ళండం తప్పదని అన్నారు.టిడ్కో గృహాల నిధులు బడ్జెట్లో చూపలేదన్నారు.జగన్ అవినీతిపై పోరాడుతున్నా అని అన్నారు.కాలువలు ఆధునికరణను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.రైతు పండించిన పంటను సైతం రైతులను ఈ ప్రభుత్వం దోచుకోంటుందని అన్నారు.ఉద్యోగులను సిపిఎస్ రద్దు చేస్తామని మోసం చేసిందని అన్నారు.పంచాయితీ నిధులు సర్పంచ్‌లు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు.వాలంటీర్లు.సచివాలయ నిధులు మళ్లించడంపై కోర్టుకు వెళుతున్నామని అన్నారు.సినిమాల్లో రోజుకు రెండు కోట్లు సంపాందిస్తాని అన్నారు.అంత సంపాదన వద్దని ఆంధ్ర ప్రజలకోసం పోరాడుతున్నామని అన్నారు.తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి విడివాడరామచంద్రరావుఅని అన్నారు.ప్రజలలో వచ్చే చైతన్యం వస్తుందని తణుకులో జనసేన జెండా ఎగురవేస్తామని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వేలో వాణిజ్య విభాగం అధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, జులై 14 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే వాణ్యి విభాగం అధికారులకు బదిలీలు, పదోన్నతులతో స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గుంతకల్లు డివిజన్‌లో 1సిఎంగా పనిచేస్తున్న ఎస్ఎస్‌పిరెడ్డిని విజయవాడ డివిజన్‌కు, బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం సికింద్రాబాద్‌లో సిసిఐగా పని చేస్తున్న పి.రవిని గుంతకల్లు ఎసిఎంగా నియమించారు. కాగా నాందేడ్ డివిజన్‌లో ఎసిఎంగా పని చేస్తున్న మోసెస్ క్రిష్టియన్‌ను గుంటూరు డివిజన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లో సిటిఐగా పని చేస్తున్న పిఆర్‌కె రాజును నాందేడ్ డివిజన్‌లో ఎసిఎంగా నియమించారు. వీరితోపాటు గ్రూప్-సి క్యాడర్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పలువురికి గ్రూప్-బి పదోన్నతి కల్పించి జోన్ పరిధిలో ఉన్న ఖాళీలను సర్దుబాటు చేశారు.

# వేధింపులు తాళలేక భర్తను హత్య చేసిన భార్య

## - పోలీసుల ముందు లొంగిపోయిన నిందితురాలు

అయినవిల్లి, జూలై 14, (ప్రభాతవార్త) : తాగొచ్చి చిత్రహింసలు పెడుతున్న భర్తను భరించలేక కడతేర్చిందో భార్య. మద్యానికి బానిసై నిత్యం వేధింపులకు గురి చేస్తుండటంతో ఆ భర్త వేధింపులు భరించలేక విసిగిపోయి, తట్టుకోలేని భార్య భర్తను చెంబుతో కొట్టి దారుణంగా హతమార్చింది. ఈ ఘటన అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంక గ్రామంలో గురువారం అర్థరాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకపట్ల రామకృష్ణ (34)కు సత్యనారాయణమ్మకు గత 15 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరికి కుమార్తె,కుమారుడు ఉన్నారు. కుమార్తె పదవ తరగతి చదువుతోంది. కుమారుడు వికలాంగుడు కాగా చదుకుకుంటున్నారు. రామకృష్ణ మద్యానికి బానిస కావడంతో వారి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. ఇద్దరు చీటికి.. మాటికీ గొడవలు పడేవారు. ఒకానొక దశలో వారి కాపురం విడాకుల వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇరువురు కుటుంబాల గ్రామ పెద్దలు వారిరువురి మధ్య గొడవలను సమర్ధించడంతో కాపురం సజావుగా సాగుతుంది. అయినా రామకృష్ణ మద్యం సేవించడం మానలేదు. తరచూ ఇంటో లోనూ, వీధిలోనూ గొడవలు పడేవాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణపై పలు కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలుపుతున్నారు. కాగా గురువారం రాత్రి పీకలదాకా మద్యం సేవించి ఇంటికి వచ్చిన రామకృష్ణ అర్థరాత్రి సమయంలో తన పిల్లలు పడుకున్న మంచంపై బట్టలు విప్పి మూత్రం పోసి అసభ్యంగా ప్రవరి ్తంచాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణకు, భార్య సత్యనారాయణమ్మకు మధ్య వాగ్వివాదంతో పాటు గలాట జరిగింది. దీంతో విసిగిపోయిన భార్య సత్యనారాయణమ్మ చెంబుతో భర్త రామకృష్ణ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న అయినవిల్లి ఎస్సై ఎస్.నాగేశ్వరరావు, సిఐ ప్రశాంత్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు.


సిఐ ప్రశాంత్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటా ్టరు. కాగా నిందితురాలు సత్యనారాయణమ్మతో పాటు మృతుడు రామకృష్ణ తల్లిదండ్రులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హతుడు రామకృష్ణ తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నట్లు ఎసై ్స నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీలు గుర్తించి భర్తీ చేస్తాం :మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు తెలుసుకుంటున్నామని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తి చేసి,వెంటనే ఖాళీలను భర్తీ చేయాలనేది ప్రభుత్వ విధాన నిర్ణయం అన్నారు.ప్రభుత్వం నిధులను దారి మళ్ళిస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించడంపై తీవ్రంగా స్పందించారు.ఎవ్వరు డబ్బులు,ఎవరు దారి మళ్ళిస్తున్నారని? అన్నారు.ప్రజల కోసం,వారి జీవన ప్రమాణాలతో మెరుగుపరిచేందుకు ప్రజలకు వివిధ పథకాల ద్వారా నిధులు అందిస్తున్నామన్నారు.ఇందులో దారి మళ్ళింపు ఎంటీ అచ్చెన్నాయుడు తెలివి తక్కువ తనంతో మాట్లాడుతున్నారన్నారు.అచ్చెన్న టీడీపీ అధికారంలో ఏం చేసారో చెప్పుకోవాలన్నారు.,ఇటువంటి పనికి మాలిన విమర్శలు చేయడం అచ్చెన్నకు సరికాదన్నారు.వారి హయంలో ప్రభుత్వం నిధులు దోచుకునితిన్నారన్నారు.165 రోజులు కాదు,660 రోజులైన చంద్రబాబ సీఎం కాలేరన్నారు.తెలంగాణా విదా వ్యవస్థపై ఇటీవల చేసిన విమర్శలకు కట్టుబడి ఉంటామన్నారు.దీనిపై తెలంగాణా మంత్రులపై వ్యాఖ్యలపై తన స్పందన రెండ్రోజుల తరువాత మాట్లాడుతానని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.చంద్రబాబు ఎన్ని కువిమర్శలు చేసినా.ఎందరు పవన్ కల్యాణ్‌లను వెంట పెట్టుకుని వచ్చిన సీఎం జగన్ ప్రభుత్వాని ఢోకా లేదన్నారు,విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలకు మంచి ఫలితాలు సాధిస్తున్నాయనా న్నరు.జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో మన విద్యా విధానం ఉందన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 14 జూలై 2023

## ఎంపి విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన బెందాళం పద్మావతి

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విశాఖ విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డిని విశాఖ రైల్వే స్టేషన్లో ఎంసిప, ఎంహెచ్ఆర్ఎం డైరెక్టర్ ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైఎస్ఆర్సిపీ మహిళ జోనల్ ఇన్చార్జి బెందాళం పద్మావతి ఘన స్వాగతం పలికారు.

## రూ. 4.85 కోట్లతో అభివృద్ధి పనులకు మేయర్ శ్రీకారం

బర్మాక్యాంపులో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు



10లో

## ప్రతి మహిళను వ్యాపారవేత్తగా చేయడమే జగనన్న లక్ష్యం

ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి మహిళను వ్యాపారవేత్తగా చేయడమే జగనన్న లక్ష్యమని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్ స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సమన్వయకర్త మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ఆనాడు మిగతా 10లో

## 11వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైనా మేయర్

తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల



10లో

## మళ్లీ వైఎస్సార్సీపికి జైకొట్టిన రాష్ట్ర ప్రజలు

-జగన్ పాలనపై 56శాతం ప్రజలు అనుకూలం - పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వేలో వెల్లడి : ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్సీపి మళ్ళీ అధికారంలోకి వస్తుందని ప్రఖ్యాత పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వే వెల్లడించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై రాష్ట్రంలో 56 శాతం ప్రజలు అనుకూలంగా ఉన్నారని సర్వే నివేదికలో వెల్లడించిందని ఆయన అన్నారు. టిడిపి-జనసేన పార్టీలుకలిసినా మళ్లీ అధికారం వైఎస్సార్సీపికే దక్కుతుందని అన్నారు.

**కేంద్ర పథకాల క్రెడిట్ తీసుకునే ఆసక్తి ఎపి ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు**

కేంద్రప్రభుత్వ పథకాల నుంచి క్రెడిట్ తీసుకునే ఆసక్తి జగన్మోహనరెడ్డి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షురాలు పురందేశ్వరి గ్రహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక కేటగిరి స్టేటస్, రైల్వేజోన్, వైజాగ్‌స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ సంస్థగానే కొనసాగించడం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడం, మిగతా 10లో





ఎంపీ విజయసాయిరెడ్డిని విశాఖ విమానాశ్రయంలో అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు ఘన వీడ్కోలు పలికారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# ఎపిలో వెయ్యి ఎకరాల్లో టాయ్ పార్క్

-టాయ్స్ ఎక్స్‌పోర్ట్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్ -గ్లోబల్ ఈ-కామర్స్‌లో అడుగుపెట్టిన పల్స్‌ప్లష్ - లాంఛనంగా ప్రారంభించిన మంత్రి అమర్నాథ్








10లో

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

- వలంటీర్ల వ్యవస్థపై పవన్‌కు అవగాహన లేదు - మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవంలో టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి



10లో



## సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన విద్యాశాఖ అధికారులు, ఉపకులపతులు



10లో

## పంచకర్లను వదులుకొని వైసీపీ తప్పు చేసిందా !?



- ముఖ్యనేతల అతిథీమాతో పార్టీకి ఎదురుదెబ్బలు - వ్యూహాత్మకంగానే సాగంపరా!? - ముందే తెలిసినా మిన్నకున్నారు - కొత్త అధ్యక్షుడి కోసం వెతుకులాట - డ్యామేజ్ కంట్రోల్ కోసం రంగంలోకి సుబ్బారెడ్డి

10లో

## ప్రజలు ఇబ్బందులు పడకూడదు

-జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు - పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



10లో



## ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారబెట్టిన పురందేశ్వరి

10లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు వెల్లడి



10లో

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు రంజీఎస్టేట్ న్యూ హాస్పిటల్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మిగతా 10లో

## మెప్మా మార్కెట్‌ను ప్రారంభించిన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి





10లో

## ప్రతీ పౌరుడికి మేలు చేయాలనే సంకల్పం

జగనన్న సురక్ష కార్యక్రమం అంటున్న మాజీ మంత్రి ముత్తంసెట్టి





10లో

## పేదల పక్షపాతి జగనన్న అంటున్న మాజీ మంత్రి



10లో

## పంచకర్ల రమేష్‌బాబు చూపు జనసేన వైపు

-అందరి అభిప్రాయమే తన అభిప్రాయం అన్న పంచకర్ల

10లో

## సీతం కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ



మాధవధార, జూలై 14, ప్రభాతవార్త

సీతం కళాశాలలో 1600 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు డిజిటల్ బోధనా పద్ధతుల్లో శిక్షణ పొందుతున్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, ఆండ్రాయిడ్ బాక్స్ మద్దతుతో కొత్త బోధనా పద్ధతులను అవలంభించడంపై శిక్షణ అందించబడింది విజయనగరం జిల్లా, మన్యం జిల్లా యంత్రాంగం ఉపాధ్యాయులకు కొత్త బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయులు రెండు వారాల్లో మెళకువలు నేర్చుకోవాలని డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం క్రింద, ఉపాధ్యాయులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐ.ఎఫ్.పి) మద్దతుతో కొత్త బోధనా పద్ధతులను అవలంబించి, వీటిని దశలవారీగా అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని అన్నారు. విజయనగరం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి డి.లింగేశ్వర రెడ్డి, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఐ.ఎఫ్.పి.లు ఉపాధ్యాయులు పాఠాలను వివరించేటప్పుడు వీడియోలు, చిత్రాలు, గ్రాఫ్లు, ఇతరాలను ఉపయోగించుకునేలా చేస్తాయి. దృశ్య ప్రభావం పాఠాలపై మంచి అవగాహనను కలిగిస్తుందని అందుకే జూలై 16 వరకు సీతం కళాశాలలో జరిగే శిక్షణా కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని కోరుతున్నామని లింగేశ్వర రెడ్డి తెలిపారు. సీతం కళాశాలలో జరిగే శిక్షణా కార్యక్రమానికి కోర్సు ఇన్‌ఛార్జిగా గజపతినగరం రెండవ మండల విద్యాధికారి సాయి చక్రధర్ బాధ్యత తీసుకోవడం జరిగింది. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాంకేతికతను బోధించడానికి సీతంలోని ఉత్తమ అధ్యాపకులు తమ సహాయ సహకారాలను అందిస్తున్నారని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చింతపల్లి, జూలై 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో విద్యుత్ లైన్ మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివిఎస్ఎమ్ అప్పారావు తెలిపారు. శనివారం ఉ.8 గం.నుండి సా.4 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంతో పాటు చౌడుపల్లి, చిలకల మామిడి, బేకులవీధికి చెందిన ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## 130 ఎస్‌హెచ్‌జిలకు రూ.1.52 కోట్ల బ్యాంకు లింకేజీ

పాడేరు, జూలై 14, ప్రభాతవార్త

అరకువ్యాలీ మండలానికి చెందిన 130 స్వయం సహాయక సంఘాలకు రూ.1కోటి 52 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ చేతుల మీదుగా శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజీని సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వి.మురళి, ఏపిఎంలు, ఎస్‌హెచ్‌జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కెరియర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

పాడేరు, జూలై 14, ప్రభాతవార్త



వాణిజ్య శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో కళాశాలలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ద్వితీయ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.కె.రాధాకృష్ణ కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ స్థాయితో చదువు ఆపకుండా పీజీ పీహెచ్‌డి, బ్యాంకింగ్ రైల్వే గ్రూప్ వన్ గ్రూప్ టూ సివిల్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి అబ్బాయి మాట్లాడుతూ యువత ఉన్నత చదువులపై దృష్టి సారించి పోటీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వణుము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపల్ డా.టివిఎ రసూల్ బక్ష్ ఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, ఎయు కామర్స్ ప్రొఫెసర్ ఎల్.రాధాకృష్ణ, కామర్స్ అధ్యాపకులు వి.శంకర్రావు సిహెచ్ అచ్యుత్ లావణ్య హిమబిందు జీవన్ జ్యోతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ జి.గౌరీ శంకర్రావు బి.అమిత్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండలోనే గర్భిణి ప్రసవం.. రోడ్డు సౌకర్యం కల్పించాలి

### టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి

పాడేరు, జూలై 14, ప్రభాతవార్త



పెదబయలు మండలం కోమంగి పంచాయితీ బొడ్డపాట్టు గ్రామానికి చెందిన వంతల జానకమ్మ పురిటి నొప్పులతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేక పోవడంతో తన భర్త ఇతర గ్రామ పెద్దలు కలిసి ఎత్తుకొని వెళ్తుండగా కొండపైన పుట్టునొప్పులు ఎక్కువ అవ్వడంతో కాన్పు చేసి చూడగా గ్రామ మహిళలు ప్రసవం చేశారు. అటుగా వెళుతున్న టిడిపి డివిజన్ నాయకుడు దారల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రసవం అయ్యేంతవరకు అక్కడే ఉండి గర్భిణీ స్త్రీకి ధైర్యం నింపి ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందించి బాలింతను సరిగా చూసు కోవాలని అంగన్వాడి ఆశా వర్కర్లను కోరారు. అనంతరం సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకుడు మాట్లా డుతూ గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయి రోడ్డు లేక కనీసం ఆసుపత్రికి వెళ్లాలన్నా అవకాశంలో పరిస్థితి గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు అంటే కేవలం రోడ్డు లేకపోవ డమే రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిండు గర్భిణీ ఆసుపత్రికి వెళ్లా కొండమీద ప్రసవం కావడం ఎంతో బాధాకరం ఒకపక్క పౌష్టిక ఆహారం లేకపోవడం వల్ల రక్తహీనత ఉండడం దీనివలన శిశు మరణాలు పోయకుండా ఉండడం గర్భిణులు మరణించడం కేవలం ప్రభుత్వం సమాధితో పాలన వలన ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనిసం ఆటో వెళ్ళే మార్గం ఆయిన కలిపించాలని ప్రభుత్వాన్ని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు -16,641, పంపిణీ 6,704 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 14, ప్రభాతవార్త

శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 6,704 ధృవపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 మండలాల పరిధిలోని 22 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 18,854 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 19,922 వినతులు రాగా, 21,190 టోకెన్లు సమాచారం చేయడం జరిగింది. 16,641 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 6,704 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 11 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 9,926 సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## ఆదివాసులను ఉమ్మడి పౌర స్మృతి నుండి మినహాయించండి


### లా కమిషన్‌కు ఆదివాసుల విజ్ఞప్తి -ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు, జూలై 14, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉమ్మడి పౌరస్మృతి వలన భారత దేశ ఆదివాసుల గుర్తింపుకు ముప్పు కలిగే అవకాశం ఉన్నందున ఉమ్మడి పౌరస్మృతి నుంచి షెడ్యూల్ ప్రాంత ఆదివాసులను మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర విజ్ఞప్తి చేశారు. గత నెల 14వ తారీకు నుండి 30 రోజుల పాటు లా కమిషన్ ఆఫ్ ఇండియా పబ్లిక్ నోటీస్ ద్వారా ఆయా వర్గాల ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని, ఈ చట్టం నుంచి ఆదివాసుల మినహాయింపు కోసం ఉమ్మడి అభిప్రాయంగా ఆదివాసులు దేశ నలుమూలల నుంచి గణనీయమైన సంఖ్యలోనే మా అభిప్రాయాలు తెలియజేయగలగాలని రామారావు దొర మీడియాకు తెలియజేశారు. ఆదివాసుల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా ప్రత్యేకంగా ఐదు అండ్ ఆరు షెడ్యూల్‌తో పాటు పెసా, అటవీ హక్కుల చట్టం, 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టంవంటి అనేక ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డాయని, ఈ చట్టాల ద్వారానే ఎంతో కొంత ఆదివాసీల హక్కులు రక్షించబడుతుందని, సాధారణ పరిపాలనలోకి తీసుకువస్తే షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసులు అన్యాయం అయిపోతారని రామారావు దొర వాపోయారు. ఈ దేశంలో ఆదివాసులు అనుసరించే విభిన్న సాంస్కృతిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉంటుంది. వీటిని నాటి బ్రిటీష్ పాలకులు సైతం గుర్తించారని, కేంద్ర ప్రభుత్వం రూపొందించనున్న ఉమ్మడి పౌర స్మృతి చట్టంగా రూపొందితే ఆదిమ జాతులు తమ గుర్తింపును కోల్పోయి ప్రత్యేక రక్షణ వ్యవస్థల నుండి సాధారణ పరిపాలనలోకి రావలసివుంటుందని, విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న అదిమాజాతులు ఉమ్మడి పౌరాస్మృతి చట్టంలో భాగంగా వచ్చే వారసత్వం, వివాహం, విడాకులు, దత్తత వంటి చట్టాల ప్రభావాలకు లోనై తమ మనుగడనే కోల్పోయే ప్రమాదం ఉందని, తద్వారా తమావద్ద ఉన్న భూములు పెద్ద ఎత్తున కోల్పోతారని రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలతో సమానస్థితికి చేరుకునేవరకు ప్రస్తుతం అమలులో ఉన్న అన్ని చట్టాలు యధాతథంగా కొనసాగిస్తూ, కేంద్ర ప్రభుత్వం రూపొందించబోయే ఉమ్మడి పౌరస్మృతి చట్టం నుంచి ఆదివాసులను మినహాయించాలని కోరారు. కిరిసాని కిషోర్ బూడిదే మాధవరావు, నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

పీఎం పాలెం, జూలై 14, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, గాజువాక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈహెచ్‌ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి.అంద చేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ ఎంలు, ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెను అని ఆదేశించారు. డా.ఎన్.రమా రెడ్డి, డిపిఎంఓ ఎన్‌హెచ్‌ఎం, ఆరోగ్య కేంద్ర వైద్యులు, నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.

## భీమిలి సి.ఐ.గా రమేష్ బాధ్యతలు



భీమునిపట్నం, జూలై 14, ప్రభాతవార్త

భీమిలి స్టేషన్ లా అండ్ ఆర్డర్ సి.ఐ.గా డి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గత ఏడాదిగా పనిచేస్తున్న కె.లక్ష్మణ మూర్తి విశాఖ రేంజి వి.ఆర్.కి బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో విశాఖ ఉత్తర మండలం క్రైమ్ విభాగం సి.ఐ.గా పనిచేస్తున్న డి.రమేష్‌ను నియమించారు. ఈయన 2005లో భీమిలి స్టేషన్‌లో ట్రైనీ పి.ఎస్.ఐ.గా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.

## జీవీఎంసీ 2వ వార్డు వలందపేటలో డ్రైనేజీ పనులు ప్రారంభం

భీమునిపట్నం, జూలై 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ రెండో వార్డ్ వలంద పేట గ్రామం రాజన్న కాలనీలో మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు పర్యటించడం జరిగింది. ఆ సందర్భంగా రాజన్న కాలనీ స్థానిక ప్రజలు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుతో గత 20సం.ల నుండి డ్రైనేజీ, రోడ్లు లేక ఎంతో ఇబ్బంది పెడుతున్నామని సమస్యలను చెప్పుకోవడం జరిగింది. ప్రజల బాధలు విన్న అవంతి రాజన్న కాలనీలో ప్రధాన సమస్యలుగా ఉన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికా రులకు ఆదేశాలు ఇవ్వడంతో ఎమ్మెల్సీ నోటిఫికేషన్ అయిపోగానే పనులు ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు 2వ వార్డు ఇన్‌చార్జ్ శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళ రాణి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఒక్క 2వ వార్డులోనే సుమారు 8 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గ్రామాల్లో ప్రజలంతా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకి రుణపడి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వలందపేట వార్డు ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, కొసన శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్ల రాంబాబు, భవిరిశెట్టి సింహాద్రి, కళింగపట్నం రాంబాబు, కంబబు దుర్గయ్య, శీరపు నర్సింగ్ రావు, కొనాడ కనక రాజు, మహిళ ప్రెసిడెంట్ చిల్లా ప్రమీల, సీనియర్ నాయకురాలు జీరు పద్మ, పీతల రాజారావు, కిల్లాడ భరద్వాజ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల దృష్ట్య ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి : జనసేన

వి.ఆర్.పురం, జూలై 14, ప్రభాతవార్త



గోదావరి వరదల దృష్ట్య ప్రభుత్వ యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆ పార్టీ నాయకులు స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సీనియర్ అస్సిస్టెంట్ రవ్వా రామయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మడకం రామకృష్ణలకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడారు. గత ఏడాది జూలై 14న సంభవించిన గోదావరి వరదలకు జరిగిన ఆస్తినష్టం, ప్రభుత్వం ముందు చూపు లేమితో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైన ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, రాజకీయ పార్టీలతో అక్షిల పక్షం కమిటీ ఏర్పాటుచేసి, తగిన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో గత ఏడాది జరిగిన ఘటనలు తిరిగి పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని సాయికృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. రేఖపల్లి, రాయిగూడెం రెండు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లోను సీజనల్ వ్యాధులకు అవసరమయ్యే మందులు, జనాలకు సరిపడ వైద్యులను, ఆసుపత్రిలో బెడ్లు, ఆక్సిజన్, అవసరమైన పరికరాలు సమకూర్చాలన్నారు. అదే విధంగా ఎత్తైన ప్రదేశాల్లో గుడారాల ఏర్పాటుకు అవసమైన సామగ్రి, వరద బాదితుల కోసం బియ్యం, పప్పులు, కిరోసిన్ అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో వరద ప్రభావిత గ్రామాల ప్రజలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, మండల వీర మహిళ విభాగం నాయకురాలు బాగుల ప్రమీళ, ఆ పార్టీ నాయకులు కెచ్చల పోషి రెడ్డి, సోడే గంగాధర్, బాగుల అంజనారావు, మాదిరెడ్డి భూషణం, కోట్ల విజయ రామరాజు, పెట్టా నాగేంద్ర బాబు, పెట్టా రాంబాబు, యూత్ కమిటీ నాయకులు గూటాల సమ్మరాజు, పెడపెట్ల పవన్ కళ్యాణ్, కాపారపు పవన్ కుమార్, కోట్ల సాయిబాబు, గోల్కొండ సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల గురించి అవగాహన



హుకుంపేట, జూలై 14, ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీహెచ్‌ఎస్ సాంబశివరావు కోరారు. మండలంలోని దొంతు రాయి గ్రామంలో శుక్రవారం రెండో విడత స్ప్రేయింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రభలే ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ వాటి భద్రతను పాటించే విధంగా గ్రామస్తులకు తెలియజేస్తున్నామని తెలిపారు. అదే కాక ఆశ వర్కర్లకు డ్రై డే ప్రోగ్రాంని కంటిన్యూ చేయాలని అలాగే దోమతెరలు ప్రతి ఒక్క కుటుంబం ఉపయోగించేటట్టు చూడాలని ఆశా వర్కర్లకు చెప్పడం జరిగిందన్నారు. గ్రామస్తులందరూ నీటిని వేడి చేసి తాగడం వలన వ్యాధుల నుండి కాపాడు గలిగే వారం అవుతామని ఆయన చెప్పారు. ఎటువంటి చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్సల్ట్ హెల్త్ అసిస్టెంట్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నపం



హుకుంపేట, జూలై 14, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి మన్యం సమస్యలపై విన్నవించామని అండిభ సర్పంచ్ టీఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ తెలిపారు. వైఎస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుంచి విద్య వైద్య మౌళిక సదుపాయాలు కల్పనలో విఫల మైందని అలాగే సర్పంచులకు ఇచ్చినటువంటి 14వ ఫైనాన్స్ నిధులు కోల్పోయి ఉత్సవ విగ్రహాంలా మారిపోయారని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా వెనుకబడిపోయాయని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లిన సర్పంచులకు తగిన విలువ ప్రజలు ఇవ్వడం లేదని అందుకు ప్రధాన కారణం వైసిపి ప్రభుత్వమేనని తెలియజేయగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచులకు పూర్వపు వైభవం తీసుకొస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు.

## చొంపిలో డివిజన్ స్థాయి పశుగ్రాస ముగింపు వారోత్సవాలు

అరకులోయ, జూలై 14, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని చొంపి పంచాయితీ కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.నరసింహులు ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పశు గ్రాస ముగింపు వారోత్సవాలు జరిగాయి. దీనిలో భాగంగా రైతులకు పశు గ్రాస, సాగు వాటి ప్రాముఖ్యత, యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా పాడి రైతులు పౌష్టిక విలువలు కలిగిన పశు గ్రాసాలు సాగుచేసి, పాడి పశువులను మేపుట మూలన పాల దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. మేలు రకాలైన పశుగ్రాసాలు ముఖ్యంగా పారా గడ్డిని గడ్డి హైబ్రిడ్ నేపియర్ మరియు సూపర్ నేపియర్ గడ్డి జాతులు హెక్టారుకు 400 టన్నులు దిగుబడి ఇస్తుందని వారోత్సవాల్లో తెలియజేశారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు డా.నరసింహులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ సౌజన్యంతో చొంపి గ్రామంలో డివిజన్ స్థాయి పశుగ్రాస ముగింపు వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఔత్సాహిక రైతులు ముందుకు వస్తే పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అరకు, అనంతగిరి, డుంబ్రిగూడ పశు వైద్యాధికారులు డా.సీనయ్య, డా.గణేశ్వర రావు, డా.సందీప్, డా.గౌతమ్, సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## మొండిగెడ్డలో జగనన్న సురక్ష కార్యక్రమం

### ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన అవకాశాలను వినియోగించుకోండి -అన్ని సంక్షేమ పథకాలకు అర్హతలు సాధించండి : ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, జూలై 14, ప్రభాతవార్త



మండలంలో మొండిగెడ్డ, జర్రిల పంచాయితీ కేంద్రాలుగా గ్రామ సచివాలయలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచులు అడప ప్రియాంక, విరోజి నాగరాజు అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సచివాలయాల పరిధిలో వివిధ అర్హతలకు 754 దరఖాస్తులు చేసుకోగా శుక్రవారం నాటికి 336 మందికి ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరిగిందని మిగతా ధృవీకరణ పత్రాలు పరిశీలన అనంతరం జారీ చేయడం జరుగుతుం దని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జెడ్పిటిసి కిముడు శివరత్నం, సర్పంచుల పోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్ బొజ్జయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం



రంపచోడవరం, జూలై 14, ప్రభాతవార్త

రంపచోడవరం సచివాలయం 2 పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ పథకాలలో అర్హులై ఉండి ధృవపత్రాలు లేని వారు ఉండకూడదని చేపట్టిన ఈ బృహతర కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలని ప్రతి కుటుంబ ప్రయోజనం శ్రేయస్సు లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను మహా ఉద్యమంగా నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. సచివాలయం సిబ్బంది సురక్ష క్యాంప్ నందు 946 హౌస్ హోల్డర్స్‌గా 995 సర్వీసెస్ చేసి అందులో 340 కాస్ట్ సర్టిఫికేట్స్, 396 ఆదాయ ధృవపత్రం, చేసి ఈ క్యాంప్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.ఎస్.శాస్త్రి, మండల రెవిన్యూ అధికారి పి.వి.వి.ఎస్.జె కుమార్, మండల అధికారులు, వైస్ ఎం.పి.పి., ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, గ్రామ పురజనులు, పంచాయితీ కార్యదర్శి వాలంటీర్స్ పాల్గొన్నారు.

## యువతకు భవిత -మహిళలకు భద్రత

### -రైతుకు భరోసా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ముక్కల కళ్యాణి, గుంట బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి, జూలై 14, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద ప్రతినెల రూ.1500లు దీపం పథకం క్రింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం పథకం క్రింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ప్రతి ఏడాదికి అందించడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడినుండి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయుటకు తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, నిరుద్యోగ యువతి యువకులకు నిరుద్యోగ భృతి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వ్యవసాయ అభివృద్ధికి రైతు భరోసా పెంపుకు తెలుగుదేశం పార్టీ మినీ మేనిపోస్టు విడుదల చేసిందని అందుకు యువత యువతి మహిళలు రైతులు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, కొర్ర రాంబాబు, కొర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లో వైసిపి విజయం తథ్యం : వైసీపీ సీనియర్ నాయకుడు సమర్థి రఘునాథ్



అరకులోయ, జూలై 14, ప్రభాతవార్త

2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రం లోనూ, అరకులోయ నియోజకవర్గంలోనూ వైసిపి పార్టీ విజయం తథ్యమని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం సీనియర్ నాయకులు, పెదలబుడు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ సమర్థి రఘునాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం అరకలోయలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమర్థి రఘునాథ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో 2024 సంవత్సరంలో రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శత శాతం జగనన్న ముఖ్యమంత్రి అవుతారని, వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యానంద్, గెమ్మెలి బాబురావు, కొర్రా రామారావు, చినలబుడు పంచాయితీ సర్పంచ్ బురిడి ఉపేంద్ర బురిడి రాంచందర్, కిల్లో లైచోన్, సమర్థి త్రినాథ్, సమర్థి వాసు, సమర్థి మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి : జనసేన

వి.ఆర్.పురం, జూలై 14, ప్రభాతవార్త



గోదావరి వరదల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆ పార్టీ నాయకులు స్దానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మడకం రామకృష్ణలకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జనసేనా పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడారు. గత ఏడాది జూలై 14న సంభవించిన గోదావరి వరదలకు జరిగిన ఆస్తినష్టం, ప్రభుత్వం ముందు చూపు లేమితో ప్రజలు ఎదుర్కొన్న సమశ్యలను ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైన ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, రాజకీయ పార్టీలతో అక్షిల పక్షం కమిటీ ఏర్పాటుచేసి, తగిన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో గత ఏడాది జరిగిన ఘటనలు తిరిగి పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని సాయికృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. రేఖపల్లి, రాయిగూడెం రెండు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లోను సీజనల్ వ్యాధులకు అవసరమయ్యే మందులు, జనాలకు సరిపడ వైద్యులను, ఆసుపత్రిలో బెడ్లు, ఆక్సిజన్, అవసరమైన పరికరాలు సమకూర్చాలన్నారు. అదే విధంగా ఎత్తైన ప్రదేశాల్లో గుడారాల ఏర్పాటుకు అవసమైన సామగ్రి, వరద బాదితుల కోసం బియ్యం, పప్పులు, కిరోసిన్ అన్ని సిద్దంగా ఉంచాలన్నారు. లేని పక్షంలో జనసేన ఆద్వర్యంలో వరద ప్రభావిత గ్రామాల ప్రజలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, మండల వీర మహిళ విభాగం నాయకురాలు బాగుల ప్రమీళ, ఆ పార్టీ నాయకులు కెచ్చల పోషి రెడ్డి, సోడే గంగాధర్, బాగుల అంజనారావు, మాదిరెడ్డి భూషణం, కోట్ల విజయ రామరాజు, పెట్టా నాగేంద్ర బాబు, పెట్టా రాంబాబు, యూత్ కమిటీ నాయకులు గూటాల సమ్మరాజు, పెడపెట్ల పవన్ కళ్యాణ్, కాపారపు పవన్ కుమార్, కోట్ల సాయిబాబు, గోల్కొండ సాగర్, నాగరాజు పాల్గొన్నారు.

## రామకృష్ణ అకాల మరణం పట్ల చలించిన మీడియా



### -బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : మాచినేని చంటి

వి.ఆర్.పురం, జూలై 14, ప్రభాతవార్త

గుండెపోటుతో మరణించిన డైనమిక్ రిపోర్టర్ బండి రామకృష్ణ అకాల మృతి పట్ల చింతూరు డివిజన్ మీడియా చెలించింది. తమ తోటి రిపోర్టర్ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించేందుకు నడుంకట్టింది. ఏపిడబ్ల్యూజె చింతూరు డివిజన్ అధ్యక్షులు మాచినేని చంటి, చింతూరు (ఆంధ్రప్రభ) పిలుపు మరకు డివిజన్ పరిధిలోని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు రామకృష్ణను తమ కుటుంభ సభ్యుడిగా భావించారు. చేయి చేయి కలిపారు. శుక్రవారం నాటికే రూ.అరలక్షకు పైగా అంటే సుమారు రూ.60వేల రూపాయల వరకు సహాయనిధి సేకరించారు. ఈ మొత్తాన్ని రామకృష్ణ దశ, దిన ఖర్మల రోజున రామకృష్ణ భార్యకు అందిస్తామని, వారి కుటుంబానికి అండగా నిలబడతామని చంటి స్పష్టం చేశారు. రామకృష్ణ జీవిత కాలంలో తన కలంతో, రాజీలేని పోరాటం చేసి, ఎందరివో సమశ్యల పరిష్కారానికి పాటుపడ్డాడన్నారు. రామకృష్ణ ద్వార ప్రత్యక్షంగాను, పరోక్షంగాను లబ్ధి పొందినవారు, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రావాలని చంటి పిలుపు నిచ్చారు.

## దామనపల్లి పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమం

### జగనన్న సురక్ష అందరూ వినియోగించుకోండి : సర్పంచ్ కుందేరి రామకృష్ణ

గూడెంకొత్తవీధి, జూలై 14, ప్రభాతవార్త



మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలో ఈనెల 21న నిర్వహించు జగనన్న కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమం స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ నిర్వహించారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న 11 రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గతంలో ఏ ప్రభుత్వం చేయాలేని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మన జగనన్న ప్రభుత్వం చేస్తూ బడుగు బలహీనవర్గాలకు సం క్షేమ పథకాలు అందాలను లక్ష్యంతో నూతనంగా కార్యరూపం దాల్చిన జగనన్న సురక్షణం ప్రవేశపెట్ట డం జరిగిందని అన్నారు. కావున ఇప్పటివరకు ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు కొన్ని పత్రాలు లేక పొందలేకపోతున్నారో ఆ పత్రాలన్నీ పొందటానికి జగనన్న సురక్ష ఎంతగానో దోహద పడుతుందని జగనన్న సురక్ష అనేక సంక్షేమ పథకాలు పొందటానికి అందరికీ శ్రీరామ రక్షలా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంసివై చైర్మన్ అరకు యిర్మీయ, గృహ సారథులు రాజారావు, ప్రసాద్, జోగులామ్మా, వాలంటీర్లు రాధ అరుణ, వార్డు నెంబర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## అరుదైన రంగు రంగుల పది అడుగుల పాము హతం

గూడెంకొత్తవీధి, జూలై 14, ప్రభాతవార్త

మండలంలో పూజారిపాకలు వ్యవసాయ పొలాలలో కొంతమంది కూలీలు పనిచేస్తుండగా భయంకరమైన వింత పాము కూలీలకు దర్శనం ఇవ్వడంతో భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. చాలాసేపటి వరకు పంట పొలాల్లోనే ఉండడంతో సాహసం చేసి స్థానికులు పామును హతమార్చారు. ఇటువంటి పాము గతంలో ఎప్పుడూ చూడలేదని రంగురంగుల ఆకారంలో వింతగా ఉందని చెట్లపై ఉంటూ ఎగురుతుందని వ్యవసాయ కూలీలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

రంపచోడవరం, జూలై 14, ప్రభాతవార్త

ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వ్యాధులకు సంబంధించిన ఫీవర్ సర్వేలు చేయాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. శుక్రవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులతో మలేరియా సబ్‌యూనిట్, మలేరియా అధికారులతో ఎంపీహెచ్ఈఓతో ఎంటిఎస్‌లతో మలేరియా డెంగు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకొనే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లక్ష్మి, డా.రాధిక, డా.కిషోర్, మలేరియా అధికారులు నక్క వెంకటేశ్వరరావు, రామకృష్ణ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, సబ్ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకంతో శుద్ధి చేసిన జనసైనికులు



పాడేరు, జూలై 14,ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై వాలంటీర్ల దుశ్చర్యను నిరసిస్తూ జనసేన సేన పార్టీ అరకుపార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్యరంలో శుక్రవారం పాడేరు పట్టణంలో జనసేన వీరమహిళలు, జనసైనికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసన ర్యాలీ పాడేరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గిరిజన సమస్యలపై ప్రజలకు కరపత్రాలను అందిస్తూ మా డేటా మా హక్కు,జగన్ పోవాలి..పవన్ రావాలి అనే నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి డా.వంపూరు గంగులయ్య పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేసారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ ఇన్‌చార్జి గంగులయ్య మాట్లాడుతూ ఎన్‌సిబి ఇచ్చిన నివేధిక ఆధారంగా పవన్ కళ్యాణ్ మాట్లాడారని దానికి వైసిపి ప్రభుత్వం వక్రీకరించి వైసిపి ముసుగులో ఉన్న వాలంటీర్లు చేస్తున్న అసత్య ప్రచారం కేవలం నమ్మి వాలంటీర్లు చేసే వాఖ్యలను నమ్మినంత కాలం అసలు వాస్తవాలు గిరిజన ప్రజలకు తెలియవని అలాగే వాలంటీర్ల సోదరులకు వస్తున్న జీతభత్యాలు వారి అర్హతకు ప్రతిభకు కొలమానంగా లేవని గిరిజన అస్తిత్వంపై వైసిపి ప్రభుత్వం దాడులు చేస్తుంటే మీరు ఏ నిరసనలు చేసారని జాతి ప్రయోనం కంటే వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమా అంటూ వాలంటీర్లను గంగులయ్య ప్రశ్నించారు.వాలంటీర్ల సోదరుల్లో జనసేనాని అభిమానులు ఉన్నారని వారందరూ ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని పేటిఎం బ్యాచ్‌లు మా త్రమే రకరకాల వదంతులు,వార్తలను ప్రచారం చేస్తున్నారని దీనిని వాలంటీర్లు నమ్మవద్దని జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.గంగులయ్య పిలుపు నిచ్చారు.ఈ సభలో జనసేన వీరమహిళలు కిట్లంగి పద్మ,జనసేన పార్టీ పాడేరు మండల నాయకురాలు,అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత ప్రసంగిచారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు నందోలి మురళీ కృష్ణ,కొర్రా కమలహాసన్,మజ్జి సత్యనారాయణ,పాడేరు పట్టణ అధ్యక్షులు సురేష్,కార్యనిర్వాహక అధ్యక్షులు మజ్జి నరేష్,అశోక్,జి.మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు మాసాడి భీమన్న,తాంగుల రమేష్,కార్యనిర్వాహక అధ్యక్షులు ,చింతపల్లి మండల నాయకులు ఉల్లి సీతారాం,సాయి,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పథకాలకు అవసరమైన పత్రాలు ఉచితంగా అందించడమే జగన్నన సురక్ష లక్ష్యం : మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, జూలై 14, ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలను ఏవిధమైన రుసుం లేకుండా వారికి ఇవ్వడమే జగన్నన సురక్ష కార్యక్రమ లక్ష్యమని మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. శుక్రవారం జెడ్డంగి సచివాలయం వద్ద యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు వివరించారు. 643 అర్జీలు రాగా, వాటిలో 200 పత్రాలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు, ప్రత్యేకాధికారిణి యల్.దేవమణి, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అదపా కామేశ్వరరావు, యంపిటిసి కానెం అప్పయ్యమ్మ, గణజాల తాతారావు, వికర్లో సీతారావు నాగాజ్, పంచాయతీ కార్యదర్శి పావని, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్ కాకర లోవరాన్న, మహిళా పోలీసు చోడి నాగమణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, సచివాలయ ఎఎన్ఎమ్ మంగయమ్మ, పశువైద్య సహాయకులు రమణ, బలిరెడ్డి శ్రీధర్, వలంటీర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు. చికిలింత సచివాలయం వద్ద యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు తహశీల్దారు వై.వి.సుబ్రహ్మణ్యాచారి ఆధ్వర్యంలో జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. 547 అర్జీలు చేసుకోగా వాటిలో 145 ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, వైస్ యంపిపి జల్లా రాజేశ్వరి, తహశీల్దారు వై.వి.సుబ్రహ్మణ్యాచారి, ఇన్‌చార్జి ఇఒపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, ప్రత్యేకాధికారిణి ఎల్.దేవమణి, వార్డుమెంబర్లు సుమ్మర్ల సోమరాజు, దబ్బా సునీత, పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, కె.రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యనారాయణరెడ్డి, వైసిపి నేతలు మాదాసు అబ్బులు, దూరిపల్లి రత్నరాజు, కాకర చంద్రుడు, జల్లా జాన్‌బాబు, దబ్బా రాజామోహన్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం



చింతూరు జూలై 14 ప్రభాతవార్త

చిట్టచివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ ఫలాలను అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని చింతూరు యంపిడిఓ యేసుబాబు అన్నారు.శుక్రవారం తుమ్మల పంచాయితీ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమములో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. తుమ్మల పంచాయతీలో 99.73 శాతంతో జగనన్న సురక్ష కార్యక్రమములో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లు ,సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు. అలాగే వడలవాడ పంచాయితీ పరిధిలో తులసిపాక గ్రామములో సైతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో పంచాయితీ సర్పంచ్, యంపిటిసి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సుకోరే జగనన్న సురక్ష : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్



గొలుగొండ జూలై 14, ప్రభాతవార్త

అధికారిక సేవలను ప్రజల ముంగిట ఉంచేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా చీడిగుమ్మల-1,పోద్దం సచివాలయాల్లో నిర్వహిస్తున్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ధృవపత్రాలు అందజేసారు. ప్రజలకు అవసరమయ్యే 11సేవలను ఇంటివద్దే అందించే కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రజలను దేవుడిగా భావించి ఇంటివద్దకే సేవలు అందించే కార్యక్రమం ఉద్దేశించారన్నారు. ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వం అధికారులను పంపి వారి అవసరాలను గుర్తించి ఉచితంగా సేవలను అందిస్తున్నారు. అవినీతి లేకుండా ఎక్కడా స్వార్థం చూపకుండా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్నారు. ఇంతటి ప్రజా అనుభవంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. అలాగే తప్పుడు మాటలు,తప్పుడు ప్రకటనలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అర్హత ఒక్కటే కొలమానంగా పథకాలు అందిస్తున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,జిల్లా వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచల సుజాత,పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,వైఎస్‌ఎంపిపి సుర్ల ఆదినారాయణ,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నల్లబిల్లి ప్రశాంతరావు,ఎఎసి డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ,సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి,ఎంపీటీసి లెక్కల అప్పలనాయుడు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు,తాహశీల్దార్ జి ఆనందరావు,ఇఓపిఆర్‌డి రఘురాం, కార్యదర్శులు అరిపి తిరుపతినాయుడు,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## వివక్షలేకుండా ఇంటికే ధృవపత్రం.. జగన్ లక్ష్యం

### బంగారంపేట, నడింపాలెం సచివాలయాల్లో 'జగనన్న సురక్ష'



కొయ్యూరు, జూలై14, ప్రభాతవార్త

ఎటువంటి వివక్షకు తావులేకుండా అర్హులైన అభ్యర్థులందరికీ అవసరమైన ధృవపత్రాలను ఇంటికే అందించి, వారిని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులను చేయడమే జగనన్నసురక్ష ప్రధానలక్ష్యమని, అదే సిఎంజగన్ ఉద్దేశ్యమని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పవెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని బంగారంపేట, నడింపాలెం సచివాలయాల్లో జగనన్నసురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా రెండుచోట్ల పలువురికి వివిధ రకాల ధృవపత్రాలు అందజేసారు. ఈ సంధర్భంగా రెండుచోట్ల వేర్వేరుగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో నేతలు మాట్లాడుతూ-నిత్యంప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తున్న సిఎంజగన్‌ను మరలా 2024సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆశీర్వదించాలని కోరారు. కల్లబొల్లికబుర్లు చెప్పే విపక్షనేతలను దరిచేరనీయవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ లాలంసీతయ్య, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, ఎంపిడిఓ చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, గొడ్డేటిమహేష్, సావిత్రి, శరభన్నపాలెం సర్పంచ్ కిముడుసత్యనారాయణ, ఎంపిటిసి సోమగాంధీ, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, పాటిచంద్రశేఖర్, కోడారాజుబాబు, గ్రామసచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు, వైసిపినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐఎ విశాఖ చైర్మన్‌గా రాజేష్ నాగుల



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ విశాఖపట్నం చాప్టర్‌చైర్మన్‌గా రాజేష్ నాగుల ఎన్నికయ్యారు. ఐఐఎ లోకల్ చాప్టర్ కార్యాలయంలో ఇటీవల జరిగిన సర్వ సభ్య సమావేశంలో 2023-2025 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రాజేష్‌నాగుల, వైస్‌చైర్మన్‌గామృదుల, కార్యదర్శిగా రాంజీ అంబేద్కర్ వుతాడా, కోశాధికారిగా సందీప్‌కుమార్ బండారు, కార్యవర్గ సభ్యులుగా లలిత బండారు, రమేష్‌బాబు, జోషిరాజు, ప్రదీప్త, సురేంద్రనాధ్ ఎన్నికయ్యారు.

## రాంబిల్లి మండలం గోవిందపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

### అర్హులైన వారికి సర్టిఫికేట్లను అందజేసిన ఎమ్మెల్యే కన్నబాబు రాజు







విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాంబిల్లి మండలం, సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికీ 11రకాలైన క్యాస్ట్, రెసిడెన్సి, ఇన్కమ్, బర్త్, డేత్, మ్యారేజ్ ముటేషన్, ఫ్యామిలి మెంబర్స్, ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్‌సి పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు హౌస్ హోల్డ్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి సర్టిఫికేట్లును ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా అందజేయడమైనది ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాలని అనుకుంటే మీ వలంటీర్ సచివాలయం సిబ్బందిని సంప్రదించాలని తేజా సమావేశంలో కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 46వ వార్డు స్థానిక మంచినీటి సమస్యలను సత్వరం పరిష్కరించిన కెకె రాజు





విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

ఇటీవలే గడపగగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 46వ వార్డు సంజీవయ్య కాలనీ కొండవాలు ప్రాంతాల్లో పర్యటినప్పుడు స్థానిక ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న 150కుటుంబాలకు చెందిన పలువురు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయమని విన్నవించారు. వెంటనే స్పందించిన కె కె రాజు సంబందిత అధికారులతో మాట్లాడి అక్కడ నివసిస్తున్న 150కుటుంబాలకు కొత్త మంచినీటి కుళాయిలు వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. అదే ప్రాంతంలో 500కుటుంబాలకు నీటి ప్రెషర్ సమస్యను పరిష్కరించారు. శుక్రవారం కె కె రాజు సంజీవయ్య కోలని ప్రాంతంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, తో కలిసి పర్యటించి అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీటి కొళాయిలను పరిశీలించారు. ఇంత వెంటనే స్పందించి మంచి నీటి సమస్యను పరిష్కరించిన కె కె రాజు కి మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి గోవింద్ ఈఈ శేఖర్, ఏఈ మోహన్ వర్క్ ఇన్స్పెక్టర్స్ చైతన్య రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రిలాక్స్ వెల్ మేట్రస్ నూతన షోరూం ప్రారంభం

### ముఖ్యఅతిధిగా హాజరైన రిలాక్స్ వెల్ మేనేజింగ్ డైరెక్టర్ మంజరి మాలని



విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విశాఖలో సీఎం పాలెం వద్ద శుక్రవారం రిలాక్స్ వెల్ మేటర్సేస్ ఔట్లెట్ వేంకటేశ్వర కోయార్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మంజరి మలాని చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రిలాక్స్ వెల్ పేరుతో నాణ్యమైన పరువులను ప్రజలకు అతి తక్కువ ధరలకే అందిస్తున్నాము అని మేడికేటెడ్ పరువుల తయారీలో కూడా తమ సంస్థకు మంచి గుర్తింపు లభించిందని ఇపపటికే ఎంతోమంది కస్టమర్ల మనసు గెలుచుకునము అని తెలిపారు. ఇక మీదట కూడ కస్టమర్లకు అనుగుణంగా నాణ్యమైన అని రకాల పరుపులు అందిస్తామని పీఎం పాలెం వద్ద ఏర్పాటు చేసిన ఔట్లేట్ ను అందరూ సందర్శించి సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు ఈకార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ భరత్‌మలని జనరల్ మేనేజర్ జి ఎస్ పట్నాయక్ ఆర్ ఏం వంశీకృష్ణ ఎఎస్ఎంఎం వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవలకు సత్కారం



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీజగన్నాధ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఇటీవల సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించిన దశావతార మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించి ఉత్సవాల కీర్తిని చాటారు. వీరి సాంస్కృతిక సేవలను గుర్తిస్తూ దేవస్థానం తరుపున స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆలయ ఇఒ టి.రాజగోపాలరెడ్డి ఆలయ అర్చకులు పి.జగన్నాధాచార్యులు ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని దశావతారాలతో కూడిన చిత్రపటాన్ని అందచేసారు. తదుపరి ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌దేవస్థానం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### -రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కంటుభుక్త సత్యలక్ష్మి



జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్‌తో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని జాతీయఅధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలో రాయల్‌ఫోర్ట్ హోటల్లో రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు కంటుభుక్తా సత్యలక్ష్మికి నియామక పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలు రిజర్వేషన్ కల్పిం చినపుడే బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు. బిసిలు కులగణన చేపట్టడానికి ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మాణంచేసారన్నారు. 16 రాజకీయపార్టీలు మద్దతు తెలిపారని అయినా, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు.రాష్ట్రఅధ్యక్షుడు పెబ్బిలి రవికుమార్ మాట్లాడుతూ క్రిమిలేయర్‌ని తొలగించాలని, కేంద్రప్రభుత్వం బిసిలకు మేలు చేయాలనుకుంటే అత్యవసరంగా క్రిమిలేయర్ విధానాన్ని పూర్తిగా తొలగించాలని పెబ్బిలి రవికుమార్ డిమాండ్‌చేసారు. అధేవిధంగా బిసిలకు అట్రాసిటి యాక్ట్ వర్తింపచేసేలా కొత్తచట్టం తీసుకురావాలని ఆయన కోరారు. బిసి ఉద్యోగు లకు ప్రమోషన్‌లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు మహిళా భాధ్యత స్వీకరించిన సందర్భంగా కంటుభుక్తా సత్యలక్ష్మి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిలకు మంత్రి వర్గశాఖ ఏర్పాటు చేయాలని చదువుకున్న బిసిలకు నిరుద్యోగ భృతి అందించాలని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సత్యలక్ష్మికి నియామక పత్రం అందచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి మహిళలుఅందర్ని ఏకతాటిపైకితీసుకువచ్చి హక్కులసాధనకు తన వంతుకృసిచేస్తానన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి బిసిల అభివృద్ధికి కమిటిలు వేస్తానని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ఈ దేశంలో 50 శాతం పైబడి ఉన్న బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక దృకృధంతో వారి అవసరాల దృష్ట్యా వారి పిల్లల చదువులు దృష్ట్యా కేంద్రప్రభుత్వం స్పందించాల్సి ఉందన్నారు. కె.సత్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. గూడూరు వెంకటేశ్వరరావు జాతీయఅధ్యక్షులు రాష్ట్ర అధ్యఓఉలు పెబ్బిలి రవికుమార్, రాష్ట్ర ఉపాద్యక్షులు కాకర్లరాజారావు, సిహెచ్‌నాగేశ్వరరావుజనరల్ సెక్రటరీ, మహిళా కన్వీనర్ ఆర్.కృష్ణవేణి, రాష్ట్రమీడియాసెల్ అధ్యక్షుడు ఎమ్మెస్సార్‌ప్రసాద్, సశ్చిమనియోజకవర్గం కన్వీ నర్ ఊర్వశిమహాలక్ష్మి, జోనల్ మహిళా కన్వీనర్ వెంకటలక్ష్మి, జోనల్ అధ్యక్షుడు అప్పలరాజు, జాతీయ కార్యవర్గసభ్యుడు వెంకటరమణ, జాతీయకార్యవర్గ సభ్యురాలు నజీమా బేగం, జాతీయకార్యవర్గ సభ్యురాలు బి.పద్మ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ చైదుపల్లి దేవుడు, రాష్ట్ర జిల్లాబిసి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేపాస్‌ల పునరుద్దరణ

జగదాంబ, జూలై 14, ప్రభాతవార్త

అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేపాస్‌ల పునరుద్దరించినట్టు రైల్వే బోర్డు సెక్రటరీ రోహిత్‌కుమార్ జెడిపిఎం ఒకప్రకటనలో తెలిపారు. జూన్‌నెల 15వ తేదీన పంపిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. 2019-'20 సంవత్సరానికి ప్యాసింజర్లకు 59,837 కోట్లు సబ్సిడీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ మొత్తం 53 శాతం కన్సెషన్‌ను ప్రతి రైల్వేలో ప్రయాణించే వ్యక్తికి ఇవ్వబడుతుందన్నారు. రైల్వేలోప్రయాణించే దివ్యాంగులు,విద్యార్ధులు, పేషెంట్లకు కూడా ఈ సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు.

## అసాంఘిక శక్తులకు పోలీసు కవాతు హెచ్చరిక



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అసాంఘిక శక్తులను హెచ్చరిస్తూ పోలీసులుకవాతు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ, డిసిపి 1 విద్యాసాగర్ నాయుడుల ఆదేశాల మేరకు పిఎంపాలెం సిఐ రామకృష్ణ నేతృత్వంలోని పోలీసుల బృందం శుక్రవారం వాంబే కాలనీలో అనుమానిత ప్రదేశాలలో గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వ్యక్తులను హెచ్చరిస్తు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎంపాలెం సిఐ రామకృష్న మాట్లాడుతూ శాంతిభద్రతల సంరక్షణకు పోలీసులు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉంటారని, ప్రజలు నిశ్చింతగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు. పిఎంపాలెం పిఎస్ పరిధిలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రజలు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కవాతులో భాగంగా రికార్డులు లేని 12 వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసారు. ఎస్ఐ వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలుపై జెడ్‌పి చైర్మన్ వినతులు : జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి



రాజవొమ్మంగి, జూలై 14, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో పలుసమస్యలను శుక్రవారం కాకినాడ జిల్లాపరిషత్ సమావేశంలో చర్చించి చైర్మన్‌కు వినతిపత్రాలను ఇచ్చినట్లు జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి వెల్లడించారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేటనుండి జె.అన్నవరం వరకూ 15 కి.మీ ఆర్అండ్‌బి రహదారి మద్యలో పెద్దపెద్ద గోతులు పడి కనీసం నడవలేని స్థితిలో రహదారి తయారైందని జెడ్‌పి చైర్మన్‌కు జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి వినతిపత్రం ఇచ్చారు. ఈరహదారిపై అల్లూరిజిల్లాకు చెందిన రాజవొమ్మంగి, అడ్డతీగల, వైరామవరం మండలవాసులు విద్య, అత్యవసర వైద్యసేవలకు మైదాన ప్రాంతానికి వెళ్ళడం జరుగుతుందని, రహదారి సమస్యను తీర్చాలని కోరారు. వాల్మీకి కులధ్రువపత్రాలు లేక ఉద్యోగ, ఉపాధి, పథకాలను కోల్పోతున్నారని వినతిపత్రంలో వెల్లడించారు. ఒక ఇంటిలో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే ఆకుటుంబం పథకాలను అనర్హులుగా ఉండిపోతున్నారని వినతులుల్లో జెడ్‌పిటిసి జ్యోతి పేర్కొన్నారు.

## అరిల్లోవ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్



గొలుగొండ జూలై 14, ప్రభాతవార్త

మండలంలో అరిల్లోవ అటవీ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్. గత నెలలో ప్రారంభించన అధునికరణ పనులు పురోగతిపై మండల నాయుకులు మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, జెడ్పీటీసి సుర్ల వెంకట గిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణతో పనుల పురోగతిని పరిశీలించారు. 3.4కిలో మీటర్ల రోడ్డు పనులకు ఇటీవలే అన్ని అనుమతులు తీసుకోచ్చి ప్రతిష్ఠాత్మంగా ప్రారంభించారు. మండల ప్రజల చిరకాల వాంచగా మిగిలిపోయిన అరిల్లోవ రోడ్డు అదునీకరణ ఏట్టకేలకు మందకు సాగుతుంది. ఏన్నో ఇబ్బందులను ఏళ్ళతరబడి ఏదుర్కోన్న వాహనదారులు, ప్రయాణికులకు కష్టాలు తీరనున్నాయి. మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయడు,కన్వినర్ పత్తి రమణ,తదితరులు పాల్గోన్నారు.

## పోలీసుల'మాటు'..చిక్కిన అంతరాష్ట్ర గంజాయి ముఠా

### ఒడిశా నుంచి రాజస్థాన్‌కు గంజాయి తరలిస్తున్న ఐదుగురు అరెస్టు



కొయ్యూరు, జూలై14, ప్రభాతవార్త

ఒరిస్సా నుండి రాజస్థాన్‌కు గంజాయితరలిస్తున్న ఐదుగురు నిందితులను ముందస్తు సమాచారంతో వాహనతనిఖీలసాకుతో పోలీసులు మాటువేసిపట్టుకుని, అరెస్టుచేసిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. అల్లూరిసీతారామరాజు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆపరేషన్ పరివర్తనలో భాగంగా గంజాయి నిర్మూలనపై నిఘాపెట్టిన పోలీసులు ఇందులోభాగంగా గంజాయిఅక్రమరవాణాకు సంభధించి ముందస్తు సమాచారంమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్, ఎపిఎస్పీసిబ్బందితో కలిసి కాకరపాడుశివారులో వాహనతనిఖీలపేరుతో మాటువేసి గంజాయితరలిస్తున్న ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. వీరిలో ఒరిస్సాలోని చిత్రకొండకు చెందిన గెమ్మెలినాగేశ్వర్రావు, పాంగిసుబ్బు, వంతలశ్రీను, అలాగే రాజస్థాన్‌చెందిన బూరాం పురోహిత్, ప్రవీణ్‌కుమార్‌జాట్ మొదలగు ఐదుగురు నిందితులు చిత్రకొండనుండి మారుతికారు,ఆటోలో 60కిలోలు గంజాయి పట్టుకునివస్తూ పట్టుబడ్డారు. వీవివద్దనుండి కారు,ఆటోతోపాటు ఐదుసెల్‌ఫోన్లు, రూ.1,06,000లు నగదు స్వాధీనంచేసుకున్నారు. వీరిపై కేసునమోదుచేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

## 17, 18న బకులూరు..19, 20న కొమ్మికల్లో 'గడప గడపకు'

### హాజరుకానున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి..అధికారులు గైర్హాజరు తగదు-ఎంపిడిఒ

కొయ్యూరు. జూలై14, ప్రభాతవార్త

ఈనెల17నుండి 20వరకు మండలంలోని బకులూరు, కొమ్మిక పంచాయితీల్లోని వివిధ గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం'కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఇందులోభాగంగా 17న బకులూరు సచివాలయలోని బకులూరు, అంకంపాలెం, నెల్లిపూడి గ్రామాల్లోనూ, 18న బకులూరు సచివాలయపరిధిలోని మల్లవరం, బాలారం, పాత బాలారం గ్రామాల్లోనూ, అలాగే 19న కొమ్మిక సచివాలయం పరిధిలోని తాళ్లపాలెం, దేగలపాలెం, గంగవరం, ఊరలొద్ది గ్రామాల్లోనూ, 20న కొమ్మిక సచివాలయంపరిధిలోని కర్నికపాలెం, కొమ్మిక, రేవళ్ల, పిటిబంద గ్రామాల్లోనూ గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు, వీటికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా హాజరవనున్నట్టు ఎంపిడిఒ సీతయ్య షెడ్యూల్ వివరించారు. వివిధశాఖల మండలాధికారులు, సంభంధిత గ్రామసచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, గ్రామవాలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు. హాజరుకానివారి వివరాలు జిల్లాకలెక్టర్‌కు నివేదించడంజరుగుతుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హెచ్చరించినట్టు ఎంపిడిఒ తెలిపారు.

## పాడేరు ఐటిడిఎ స్పందనలో 155 అర్జీల స్వీకరణ



పాడేరు,జూలై 14,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో 155 అర్జీల ను స్వీకరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శివ శ్రీనువాసు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ,జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ వివిద మండలాల నంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారి సదుపాయాలు, కళాశాల,పాఠశాలల ప్రవేశాలు, అంగన్‌వాడీ భవనాలు మంజూరు, విద్యుత్ సదుపాయాలు తదితర సమస్యలపై స్పందనలో అర్జీ లను స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఈఈలు డివి ఆర్ఎం రాజు, వేణు గోపాల్, లావణ్య కుమార్, టి.కొండయ్య పడాల్, జిల్లా వ్యవసాయ అధికారి నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్‌రావు, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.


CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAJESH KUMAR JAIN ALIAS RAJESH KUMAR ALIAS R K JAIN S/o Manchalal Jain R/o D.No.37-5-17/1, Patnala Vari Street, Kakinada Urban, East Godavari District, have changed my name to RAJESH KUMAR JAIN

(Ro.No. 16710)

★ I, CHEEPURUPALLI SANDHYA DEVI D/o Cheepurupalli Nagaraju W/o Sabbavarapu Manohar Gandhi R/o H No 3-83, Ravalamma Palem, Near Anganwadi School, Anthakapalli, Sabbavaram Mandal, Anakapalli, Andhra Pradesh, 531035 have changed my name to SABBAVARAPU SANDHYA DEVI vide affidavit dated 12-07-2023 at Sabbavaram for all purposes.

(Ro.No. 16697)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# రూ. 4.85 కోట్లతో అభివృద్ధి పనులకు మేయర్ శ్రీకారం

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరాభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతగానో భరోసా ఇస్తున్నారని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. జోన్ 5, 48వ వార్డు పరిధిలోని రూ. 4.85 కోట్లతో సీసీ రోడ్లు పునర్నిర్మాణం రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం ఆమె శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 48, 49వ వార్డుల్లో ఇప్పటికే రూ. 198.96 లక్షలతో పలు పనులు పూర్తిచేశామని తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని పలు వార్డుల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కమిషనర్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ చైర్మన్ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి కె కె రాజు కార్పొరేటర్ అల్లు శంకర్‌రావు, స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ఎపిలో వెయ్యి ఎకరాల్లో టాయ్ పార్క్

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో వెయ్యి ఎకరాల్లో టాయ్‌పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సంప్రదించి త్వరలోనే దీనిపై ఒకనిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గాజువాక గ్రీన్‌సిటీలో ఉన్న పల్స్ ప్లష్ బొమ్మల కంపెనీ డిస్నీ, వాల్మార్ట్, టెస్కో, హాస్బ్రో, స్పిన్ మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్ ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను ఎగుమతులు చేసేందుకు వీలుగా గ్లోబల్ ఈ-కామర్స్ ను శుక్రవారం మంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల తాను శ్రీసిటీలో పర్యటింఇనప్పుడు దేవంలో బొమ్మల మార్కెట్ ఉన్న ప్రాధాన్య ఏమిటో తెలిసిందని దేశవా ్యప్తంగా ఏడాదికి ఏడునుంచి 8 ఆంధ్రప్రదేశ్ టాయ్స్ ఎక్స్పోర్ట్ హాబ్‌గా మారనుందని ఆయన తెలిపారు. ఎపిలో టాయ్‌పార్క్ ఏర్పాటుచేయడం వలన 30 నుంచి 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో బొమ్మల ఎగుమతికి తనకెంతో ఆనందంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా పల్స్ ప్లష్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ ప్రెసిడెంట్ అజయ్‌సిన్హా మాట్లాడుతూ బొమ్మలు తయారీపై తనకు మక్కువ ఎక్కువ అని సుమారు 30 సంవత్సరాల నుంచి తాను ఈ రంగంలో దేశ, విదేశాలల్లోని అనేకసంస్థలలో కీలక భాద్యతలు పోషించానన్నారు. 1955లో నోయిడాలో బొమ్మలను తయారుచేశామని అప్పట్లో దేశంలో డిస్నీ లైసెన్స్ తనసంస్థకుమాత్రమే ఉండేదని తెలిపారు. 1997 నుంచి 2000 తయారుచేయాలన్నదే తన లక్ష్యమని అయితే ఆ సమయంలో ముడిసుకు సమస్య ఎదుర్కొవలసి వచ్చిందనిఅన్నారు. ఎన్ని కష్టనస్టాలువచ్చినా నాణ్యమైన బొమ్మల తయారీలో వెనుకడగు వేయకూడదన్న లక్ష్యం ఒకపక్క చైనా బొమ్మలకు ధీటుగా భారతదేశ అత్యంత నాణ్యమైన ప్రమాదరహితమైన బొమ్మలు తయారుచేసి మార్కెట్లోకితేవాలన్న సంకల్పంతో తాను రెండువేల 2011-12 మధ్య తిరుపతి దగ్గర ఉన్న శ్రీ సిటీలో పల్స్ ప్లష్ బొమ్మల తయారీకి శ్రీకారం చుట్టానని చెప్పారు. శ్రీసిటీలో కేవలం ఐదు ఎకరాల్లో ఏర్పాటుచేసిన పరిశ్రమలో ఎగుమతులకు అనువైన బొమ్మల తయారుచేస్తున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. ఆ తర్వాత కాకినాడలో 300 ఎకరాల్లో పల్స్ ప్లష్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తునజరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెద్దఎత్తున రావడంతోతమ కార్యకలాపాలను విశాఖపట్నం నగరానికి మార్చుకున్నా మని అజయ్‌సిన్హా తెలిపారు. విశాఖలో ప్రస్తుతం నడుస్తున్న తమ కంపెనీని మరింతగా విస్తరించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలకోసం ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం విశాఖలో తయారువుతున్న బొమ్మలను స్వదేశీయులేకాకుండా, విదేశాలలో ఉన్న చిన్నారులకు గ్లోబల్‌ఈ-కామర్స్ లోనిడిస్నీ, వాల్మార్ట్,టెస్కో, హాస్బ్రో, స్పిన్‌మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# ప్రతి మహిళను వ్యాపారవేత్తగా చేయడమే జగనన్న లక్ష్యం

7వ పేజీ తరువాయి

పాదయాత్రలో మహిళలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి అధికారంలోకి రాగానే ప్రతి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో నాటి ప్రభుత్వం డ్వాక్రా మహిళల రుణాల మాఫీ చేస్తానన్న హామీని నిలబెట్టుకోకపోవడంతో జగనన్న ఆ బాధ్యతను భజస్కంధంపై వేసుకొని డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసిన ఘనత ఆయదేనన్నారు. నవరత్నాలను ఎన్నికల మేనిఫెస్టో పెట్టి వాటిని నూరు శాతం అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నని కొనియాడారు. స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి మహిళలను లక్షాధికారి చేయాలనే సంకల్పిస్తే ఆయన తనయుడు లోఆఇకారి కాదు వ్యాపారవేత్తలుగా చేస్తున్నారని పేర్కొన్నారు. 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు లోపు మహిళలకు వైఎస్సార్ చేయూత ద్వారా ఐదేళ్ళలో 75వేలు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహించడమే కాకుండా వారు తయారు చేసిన ఉత్పత్తులను అమ్ముకునేందుకు మెప్మా ఆధ్వర్యంలో జగనన్న మహిళ మార్ట్లను ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నారని అంతేకాకుండా ఆన్లైన్ ద్వారా ఈ మార్కెట్ ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడైనా మనం తయారు చేసే వస్తువులను అమ్ముకునే విధంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఎంత చేసినప్పటికి ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని వీటిని ఎప్పటికీ ప్రజలు విశ్వసించరని మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ పేదరికం అనే చీకటిని తొలగించి ప్రతి మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడమే జగనన్న లక్ష్యం అని ఇప్పటికే మూడు ధపాలుగా డ్వాక్రా మహిళల రుణమాఫీ చేసి ఆ గ్రూపులను బలపేతం చేశారన్నారు. అంతేకాకుండా నవరత్నాలలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేర్చి సచివాలయ వ్యవస్థను స్థాపించి మహిళల భద్రత కొరకు దిశ చట్టం తీసుకొచ్చిన ఘనత ఆయనదేన్నారు. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ చేతి వృత్తుల వారి నైపుణ్యాన్ని అర్బన్ మహిళా మార్ట్ ద్వారా అమ్మి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. తదుపరి విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా మహిళల కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మహిళలను పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందు ఉంచేవిధంగా వారి కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు సచివాలయ వ్యవస్థపై అనేక విమర్శలు చేస్తున్నారని సచివాలయ వ్యవస్థ వృథా అనడం బావ్యం కాదన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గం అక్రమాన్ని విజయనిర్మల మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపునాయుడు, సభ అధ్యక్షులు, వైఎస్సార్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాలు శ్రీనివాసరావు తదితరులు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు ఆర్థిక లబ్ది పొందినట్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు, పలు సంఘాల చైర్మన్లు ఏపీసీలు సీసీలు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ వైఎస్సార్‌సీపీకి జైకొట్టిన రాష్ట్ర ప్రజలు

7వ పేజీ తరువాయి

చైన్నై, వైజాగ్‌కారిడార్, రైతులకు మద్దతు ధర పెంపు మొదలగునవి త్వరితగతిన మంజూరు చేసేలా చూడాలని కోరారు.

**ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లు:**

ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లని విజయసాయిరెడ్డి కొనియాడారు. నిరంతరంప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలందించే డెలివరీసిస్టంలో వాలంటీర్లకీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండాగ్రామవార్డుసచివాలయ వ్యవస్థను ముందుకు నడిపించే క్రమంలో సైనికుల్లా పనిచేస్తున్నారని అన్నారు. వలంటీర్ వ్యవస్థతో ప్రజల ముంగిటకే పాలన వచ్చిందన్నారు.

**దేశం గర్వించే రీతిలో ఇస్రో శాస్త్రవేత్తల చంద్రయాన్-3 ప్రయోగం**

ఆంధ్రప్రదేశ్ నుంచిచంద్రయాన్-3 ప్రయోగం విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు దేశానికే గర్వకారణమని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రయోగం విజయవంతంగా పూర్తవుతుందని, చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అవుతుందని, ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నాల్గవ దేశంగా ఇండియా అవతరిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని అన్నారు. ఈ మిషన్‌లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు.

# 11వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైనా మేయర్

## తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని గల జీవీఎంసీ 11వ వార్డులో స్థానిక కార్పొరేటర్ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఈ కార్యక్రమానికి హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక నిరుపేదకు న్యాయం జరుగుతుందని ఖచ్చితంగా జగనన్న ప్రభుత్వం మరొక మారు రావాలని ఆమె తెలియజేశారు. విజయనిర్మల మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఈ వార్డులో సుమారు 800 మందికి జగనన్న సురక్ష ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు ప్రభుత్వ అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రతీ పౌరుడికి మేలు చేయాలనే సంకల్పం

## జగనన్న సురక్ష కార్యక్రమం అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యర్యంలో గొట్టిపల్లి పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ 40 లక్షల రూ. నిధులతో గొట్టిపల్లి పంచాయితీలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం అవంతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది ప్రతీ కుటుంబ ప్రయోజనం శ్రేయస్సే లక్ష్యంగా ప్రారంభమైన జగనన్న సురక్ష చరిత్ర సృష్టిస్తోందని గత ప్రభుత్వాలు ఏపీ చేయని తక్షణ పరిష్కారాలు కాని ఏవి ఎరుగని రీతిలో వైసీపీ ప్రభుత్వం సేవలకు ఏవైనా ధృవ పత్రాలు అవసరమైతే లాంటి పొందాలంటే నెలల రోజులు వారాలు సమయం పట్టేవని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గంటల వ్యవధిలోనే ధృవపత్రాలు పైసా రుసుము తీసుకోకుండా అందజేయడం జరుగుతుందని దీనిని రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ హర్షిస్తున్నారని మనిషి సగటు జీవన మనుగడ ప్రమాణం పెంచడంతో పాటు వారి కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం అని దేశ వ్యాప్తంగా ప్రజలందరూ ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతీ పౌరుడికి మేలు చేయడం జరిగిందని వైసీపీ పాలనలో ప్రజలు చాలా సంతృప్తికరంగా ఉన్నారని ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు బాధ్యతగా పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం లో అర్హత పొందిన వందల పంచాయితీలో 420 మందికి గొట్టిపల్లి పంచాయితీలో 330 మందికి ధృవపత్రాలు అవంతి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా డిప్యూటీ కలెక్టర్ సత్యవర్ధన్, మండల ప్రభుత్వ అధికారులు, వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

టీడీపీ ప్రభుత్వం హాయాంలో అప్పటి ముఖ్య చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను రద్దు చేశానని మహిళలను మోసం చేశారని వైసీపీ మూడు జిల్లాల కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ డాక్టర్ వైవి సుబ్బారెడ్డి ఆరోపించారు. నగరంలోని సిరిపురం వద్ద గల గురుజాడ కళాక్షేత్రంలో జీవీఎంసీ యూసీడీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి అక్కడ డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసినపలు స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మహిళాభివృద్ధికి ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రాధ్యానత ఇస్తోందన్నారు. జగనన్న ఆసరా, వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత, సున్నావడ్డీ జగనన్న ఇల్లు తదితర పధకాలను మహిళా సాధికారిత కోసమే సీఎం ప్రవేశపెట్టారన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చి మోసం చేశారన్నారు. డ్వాక్రా మహిళల కోసం చంద్రబాబు నాయుడు తనపాలనలో రూ. 300 కోట్లు విడుదల చేస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూ. మూడువేల కోట్లను డ్వాక్రా మహిళలకు అందించారన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా మారి కుటుంబాలకు అండగా ఉండాలన్నదే జగన్ ఆకాంక్ష అని తెలిపారు. అందులో భాగంగానే ఇళ్లల్లో నుంచి వ్యాపారం చేయడానికి ఇ-కామర్స్ ప్రారభించారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్ల సచివాలయం వ్యవస్థను దేశంలోని వారందరూ ప్రసింసిస్తూ ఉంటే పవన్‌కళ్యాణ్ విమర్శించడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు. నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల వారిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదుకుంటున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను మాట్లాడుతూ డ్వాక్రా మహిళల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సీఎం మాట్లాడుతూ డ్వాక్రా మహిళల కోసం ముఖ్యమంత్రి సీఎం ఆసరా కింద నేడు రూ. 206 కోట్లు విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూ. 2 లక్షల 60వేల కోట్లు విడుదల చేసి వారి ఖాతాల్లోకి పంపించారని వెల్లడించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి డ్వాక్రా మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వీఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, డిప్యూటీ మేయర్ కటుమూరు సతీష్, ఎమ్మెల్యేలు మాజీ ఎమె ్మల్యేలు కార్పొరేటర్లు వివిధ సంస్థల చైర్మన్లు అధికారులు అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారబెట్టిన పురందేశ్వరి

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

కేంద్రం ఆదేశాలో, లేక పార్టీ ప్రముఖుల మార్గదర్శకత్వమో, వీటన్నింటికీ మించి రాష్ట్రంలో కళ్ల ముందు జరుగుతున్న అన్యాయాలపై సగటు మనిషిగా ఆమె స్పందించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే అటాకింగ్ మోడ్‌లో వెళ్లిపోయారు. మేడమ్ వైసీపీని కడిగి పారేశారు. సీఎం ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారబట్టారు. అంతేకాదు పది ప్రశ్నలు సంధించి వైసీపీని ఇరుకున బెట్టారు. నిన్న, మొన్నటి వరకూ నువ్వు కొట్టినట్లు నేను ఏడ్చినట్లు అన్నచందంగా వ్యవహరించిన మాదిరిగా ఇక బీజేపీ అధికార పార్టీతో ఉండబోదని పురందేశ్వరి మొదటి రోజే క్యాడర్‌కు సంకేతాలు ఇచ్చారు. వేదిక మీద ఉన్న నేతలకు కూడా తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరికలు పంపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి గురువారం ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షులు సోము వీర్రాజుతో పాటు పలువురు అగ్రనేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విమానాశ్రయం నుంచి విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకూ పురందేశ్వరికి వందలాది కార్ల ర్యాలీతో కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆమె మీడియాతో మాట్లాడారు. ఏపికి కేంద్ర ప్రభుత్వం చేసిన సాయం, తీసుకొచ్చిన ప్రాజెక్టులు, ఆర్థిక సాయం, తదితర అంశాలను వివరించి రాష్ట్ర ప్రభుత్వానికి పది ప్రశ్నలంటూ విమర్శనాస్త్రాలను సంధించారు. అలాకింగ్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. వేదిక మీద ఉన్న నేతలు కూడా పురందేశ్వరి చేస్తున్న విమర్శలతో ఆశ్చర్యంగా చూశారు. ఏపీలో ఇసుక మాఫియా అరాచకం సృష్టిస్తుందని, ప్రైవేటు భూములకు చుక్కలు పెట్టేసి చుక్కల భూమి అంటున్నారని, భూ దోపిడి పెద్దఎత్తున జరుగుతుందని, చివరకు సుప్రీంకోర్టుకు వెళితే కానీ న్యాయం దక్కడం లేదని వ్యాఖ్యానించారు. పోలవరం కట్టడం చేతకాకపోతే కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జనసేనతో నిన్న ఉన్నాం... నేడు ఉన్నాం... రేపు ఉంటామని క్లారిటీ ఇచ్చారు. ఏపీలో పరిశ్రమలు రావడం లేదని, పెట్టుబడులు వెనక్కి వెళుతున్నాయని, చివరకు బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, చివరకు సొంత బాబాయ్ హత్య కేసును మేము దర్యాప్తు చేయలేమని ప్రభుత్వం చేతులెత్తేసిందని, అధికార పార్టీ ఎంపీ ఇంట్లో రెండు రోజు ఉన్నారంటే వారికే రక్షణ లేదని ఆమె వ్యాఖ్యానించారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసే మహిళల పుస్తలు తెగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మధ్య నిషేధం ఏమైందని ప్రశ్నించారు. నిన్న, మొన్నటి వరకూ రాష్ట్రంలో బీజేపీ నేతలు అధికార పార్టీతో అంటకాగిన వైనంపై ఆ పార్టీ నేతలే హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా నలుగురు నేతల వ్యవహారశైలిపై బీజేపీకి చెందిన కీలక నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. జనసేనతో పొత్తు ఉన్నప్పటికీ, వారితో సరైన సఖ్యత లేకపోవడంతో కలిసి కార్యక్రమాలు చేపట్టలేకపోయారని కూడా హైకమాండ్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై గతంలో ఫిర్యాదులు చేశారు. రాష్ట్రంలో నలుగురు నేతలు వ్యవహారశైలిపై హైకమాండ్‌కు సాక్ష్యాధారాలతో వివరించారు. ఈ నేపథ్యంలో హైకమాండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరిని వ్యూహాత్మకంగానే నియమించింది. ఆమె నియామకం జరిగిన తరువాత ఒక్కసారిగా రాష్ట్ర బీజేపీలో కలవరం ప్రారంభమైంది. 2024 ఎన్నికలు సోము వీర్రాజు నాయకత్వంలోనే బీజేపీ పోటీ చేస్తుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ చెప్పిన తరువాత ఆకస్మికంగా సోము వీర్రాజును తొలగించడంపై ఖంగుతిన్నారు. మరో వైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియామకం జరిగిన వెంటనే ఢిల్లీలో పురందేశ్వరి బీజేపీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ సంతోష్, రాష్ట్ర ఇన్‌చార్జ్ శివప్రకాష్, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిశారు. వారంతా కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై అటాకింగ్ మోడ్‌లో వెళ్లాలని ఆమెకు సూచించారు. దీంతోపాటు, క్షేత్రస్థాయిలో ఉద్యమాలు, పార్టీ విస్తరణ, సంస్థాగతంగా బలోపేతం అయ్యే దిశగా ముందుకు నడవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎక్కడా వెనక్కి తగ్గొద్దని పురందేశ్వరికి దిశానిర్దేశం చేసినట్టు తెలిసింది. మరోవైపు, రాష్ట్రంలో జిల్లా నాయకత్వం, రాష్ట్ర కార్యవర్గంపై కూడా ఆమెకు స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. పలువురికి ఉద్వాసన తప్పదని అంటున్నారు. అందుకనే పురందేశ్వరి మొదటి సమావేశంలో ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు.

# ప్రజలు ఇబ్బందులు పడకూడదు

## -జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం. జూలై 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నంజీవీఎంసీ పరిధి 61వ వార్డు మరిడిమాంబ ఆలయ దరి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్రువపత్రాలు విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధ్రువపత్రాలు ఇతర ఏ సేవలు నిమిత్తమైనా అధికారులు చుట్టూ కారా ్యయలాలు చుట్టూ తిరుగుతూ ప్రజల పడే ఇబ్బందులకు ఈ కార్యక్రమం ద్వారా స్వస్తి పలుకుదామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మాకు ఈ సమస్య ఉందని ఏ ఒక ్కరు బాధపడకూడదు అనే లక్ష్య ంతో ఆడారి ఆనంద్‌కుమార్ ఈకార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్యవున్న తనకు తెలపాలని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమం ద్వారా 100శాతం మంది అర్హులైన ప్రజలకు సంక్షేమ పదకాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు 61, 62, 40 కొణతాల సుధా, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, 63వ వార్డు అధ్యక్షులు పోమాదులు సరేష్, వీరభద్రరావు, పీలా మాధవి కొల్లి నూకరెడ్డి 91వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, రాజ్యలక్ష్మి, నీలకంటారెడ్డి, ఆడారి అప్పారావు, సచివాలయం కన్వీనర్లు కొల్లి నూకరెడ్డి, చట్టి నూకరాజు, పీలీ మాధవి, సోను బాలు బిఏరెడ్డి, స్వప్న అనుదీప్, బాబురావు, సంపత్ సచివాలయం సిబ్బందివాలంటీర్లు, స్థానిక నాయకులు వార్డు ప్రజానీకం, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

7వ పేజీ తరువాయి

పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ తహశీల్దార్ జయ, ఈఈ శ్రీనివాస్, ఏఈ మోహెన్ సీనియర్ నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, విజయ్, గురువోజి, రాఘవులు, ముక్కా రమణ, సాయి, సురేష్, కృపా భోగి, నరసింగ్, నాగరాజు, వాసు, రమేష్, జయకుమార్, లక్ష్మణ్ గోపి, ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన విద్యాశాఖ అధికారులు, ఉపకులపతులు

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విద్యాశాఖ అధికారులు విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం అమరావతిలో సమావేశం అయ్యారు ఈ సమావేశంలో ఏయూ ఉపకలపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం సిరి ధాన్యాలతో తయారుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిల చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి బహుకరించారు. ఈ చిత్రపటాన్ని ఆరు రకాల సిరి ధాన్యాలను ఉపయోగించి తీర్చిదిద్దినట్టు బీసీ ప్రసాద్‌రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్‌కుమార్ దీన్ని తీర్చిదిద్దారు 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ సిరిధాన్యల సంవత్సరంగా యుఎన్ ప్రకటించింది సిరి ధాన్యాలను ఉపయెగించి ప్రముఖుల చిత్రపటాలను తీర్చిదిద్దుతున్నారు.

# మెప్మా మార్కెట్‌ను ప్రారంభించిన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి

విశాపట్నం, జూలై 14, ప్రభాతవార్త

విశాఖ గురుజాడ కళాక్షేత్రంలో శుక్రవారం మెప్మా మార్కెట్‌ను టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచకర్ల రమేష్‌బాబు పార్టీకి రాజీనామా తొందరపాటు చర్య అని అభిప్రాయపడ్డారు. ఏ విషయమైనా నాతో చర్చించుకుంటే బాగుంటేది. రమేష్‌బాబు మంచి నాయకుడు ఆలోచన చేయకుండా రాజీనామా చేయడం నాకు కరెక్ట్ కాదు అని అన్నారు. పార్టీల్లో అవిర్భావ నుంచి చాలామంది ఉన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలవాలి అన్నప్పుడు నాతో మాట్లాడితే తప్పకుండా చర్చించేవాళ్ళం అని తెలిపారు.

# పంచకర్ల రమేష్‌బాబు చూపు జనసేన వైపు

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత పంచకర్ల రమేష్‌బాబు అడుగులు ఎటువైపోనంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. జనసేన పార్టీ నుంచి పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన బరిలోకి దిగనున్నారనే ప్రచారం ఊపందుకుంది వైసీపీ జిల్లా అధ్యక్షుడి స్థానంలో ఉన్న పంచకర్ల తాను ఆ పార్టీకి పదవికి రాజీనామా చేసినట్టు గురువారం ప్రచారం జరగడంతో ఈ ప్రచారం మరింతగా జనంలోకి వెళ్లింది. ఆయన అభిమానులు కూడా రమేష్‌బాబు ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపధ్యంలో పంచకర్ల రమేష్‌బాబు శుక్రవారం తన అభిమానులుతో సమావేశమయ్యారు. మరోవైపు ఆయన గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం ఉంది దీంతో టీడీపీలోకి వెళ్తారేమోనన్న ప్రచారం కూడా జరుగుతోంది.

**మీ అందరి అభిప్రాయమే ..నా అభిప్రాయం**

పెందుర్తిలోని ఇంద్రాణి ఫంక్షన్ హాల్‌లో పంచకర్ల రమేష్‌బాబు తన అభిమానులతో శు క్రవారం ఓ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సైతం హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన తనపై అభిమానులు ఇక్కడకు రావడం తన పూర్వజన్మ సుకృతమేనన్నారు. మీ అందిరికీ చెప్పకుండా విశాఖ వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశానని దాఇనికి కారణం ఆ విషయం ముందే తెలిస్తే ఆమోదించరని స్పష్టత ఇచ్చారు. మీ అందరి కోరికపైనే కోసం లేదన్నారు. కార్యకర్తలు కూడా ఈసందర్భంగా మాట్లాడుతూ పంచకర్ల అన్న ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా ఈ నిర్ణయానికి కట్టుబడే ఉంటామన్నారు. ప్రాణం పోయేంతవరకూ పంచకర్లతోనే ఉంటామంటూ నినాదాలు కూడా చేశారు. వాస్తవానికి మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు పెందుర్తిలో వేలాదిమంది కార్యకర్తల సొంత బలముంది పెందుర్తి నుంచే పోటీ చేయాలనే బలమైన కోరికతో ఉన్నప్పటికి వైసీపీ నుంచి టిక్కెట్ రాదేమోనని వచ్చినా గెలవలేమెమోనని చెప్పడంతోనే ఆయన జనసేన పార్టీలో తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైయినట్టు తెలస్తోంది.

**పంచకర్ల కెరీర్ ఇదే......**

ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేసిన పంచకర్ల తన 14ఏళ్ల పొలిటికల్ కేరీర్‌లో నాలుగు పార్టీలు మారారు. 2009లో పీఆర్‌పీ నుంచి పెందుర్తి ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనమైంది. దాంతో పంచకర్ల కాంగ్రెస్ సభ్యుడిగానే 2014 వరకూ అసెంబ్లీలో ఉన్నారు. రాష్ట్ర విభజన నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికలకు ముందు గంటా శ్రీనివాసరావు ముత్తంశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పంచకర్ల కూడా టీడీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో యలమంచిలి నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి బరిలో దిగి రెండోసారి ఎమ్మెల్యే అయ్యారు. 2019 ఎన్నికల్లో ఎలమంచిలి నుంచి రెండోసారి పోటీ చేసినప్పటికీ వైసీపీ హవాతో ఓటమి చెందారు. ఆగస్టు 29, 2020న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వైసీపీ కూడా ఆయనకు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షత బాధ్యతలు అప్పగించింది.

**పెందుర్తి నియోజకవర్గం నుంచే....**

పెందుర్తి నియోజకవర్గం నుంచే పోటీ చేయాలని పంచకర్ల కృతనిశ్చయంతో ఉన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ బరిలో ఉండటంతో పంచకర్లకు టికెట్ దక్కే పరిస్థితి ఉండట లేదు. అంతేకాకుండా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి కూడా ఆదీప్‌రాజ్‌కు మద్దతుగా మాట్లాడుడంతో పంచకర్లకు అక్కడ టిక్కెట్ ఆశలు అడుగంటిపోయాయి. టీడీపీలో పదవులు అనుభవించి ఆ తర్వాత పార్టీ కష్టకాలంలో బయటకు వెళ్లిన నాయకుల్ని తిరిగి పార్టీలో చేర్చుకునే పరిస్థితి లేదని ఇటీవలే ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన విషయం తెలిసిందే దీంతో పంచకర్లకు టీడీపీ నుంచి కూడా తలుపులు మూసుకుపోయాయని తెలుస్తోంది అందుకే ఆయన జనసేన వైపు దృష్టి సారించారని తెలుస్తోంది మరోవైపు పెందుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే జనసేన పార్టీ సమన్వయకర్తగా పార్టీ ప్రధాన కార్యదర్శి టి శివశంకరరావు ఉండనే ఉన్నారు. ఈ నియోజకవర్గంలోని పలువురు జనసేన టీడీపీ శ్రేణులతో పంచకర్ల సన్నిహిత సంబంధాలున్నాయి. తాను త్వరలోనే తన నిర్ణయాన్ని తెలియజేస్తానని ఇప్పటికే పంచకర్ల మీడియా ద్వారా తెలియజేశారు. ఆయన ప్రస్థానం ఎటువైపుపోనున్నది చూడాల్సిందే.

# పేదల పక్షపాతి జగనన్న అంటున్న మాజీమంత్రి

భీమునిపట్నం, జూలై 14, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం భువనేశ్వరి నగర్ సచివాలం కోడ్ (1086085) శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గంలో పరిధిలో గల జీవిఎంసి మదురవాడ జోన్ సుభాష్ నగర్‌లో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో అవంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా అవంతి భువనేశ్వరి నగర్ సచివాలయం పరిధిలో గల సుభాష్ నగర్‌లో మొదటి రోజు (6 క్లస్టర్ లు) 355 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేశారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనపై అవంతి ప్రజలు అబిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. లబ్ధిదారులతో అవంతి మాట్లాడుతూ నేటి వరకూ రాజకీయ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద మధ్యతరగతి బుడుగు బలహీనుల వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు పాలన అది ఎలాంటి పైసా లంచం లేకుండా నేరుగా మీకే అందేలా చేస్తూ మీ జీవితాల్లో ఆనందం నింపి మీకు అన్నం పెట్టిన కన్న తండ్రిలా చూసుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావాలా లేక అంతా తన వారికే పెద్దపీట వేసిన సున్నం పెట్టె గత ప్రభుత్వాలో నాయకులు కావాలో బాగా ఆలోచించుకొని, రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అక్కడ జగన్ మోహన్ రెడ్డిని, భీమిలి నియోజకవర్గంలో అవంతి శ్రీనివాసరావు అను నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సుభాష్ నగర్‌లో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యార్థం అందిస్తున్న నీరు ఫ్యూరిఫై (పరిశుభ్రం) చేయాలని, త్రాగునీరు కొండ పైకి అందడం లేదు పైప్ లైన్ వేయడానికి కోలనీలో కొంత మంది స్థలం ఇవ్వడం లేదు వారితో అధికారులు నాయకులు చర్చలు జరిపి పైప్ లైన్ వేసేలా చేయాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవిఎంసి వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# పంచకర్లను వదులుకుని వైసిపి తప్పు చేసిందా!?

విశాఖపట్నం, జూలై 14, ప్రభాతవార్త

అధికార వైసిపికి ఆవిర్భావం నుంచి కొరుకుడు పడని విశాఖపట్నంలో బలపడాలన్న ఆ పార్టీ ప్రయత్నాలకు ఎప్పటికప్పుడు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు రాజీనామా రూపంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. పెందుర్తి టికెట్ ఇస్తామని ఎంపీ విజయసాయిరెడ్డి భరోసాతో మూడేళ్ల క్రితం రమేష్ బాబు పార్టీలో చేరారు. టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి రీజనల్ కో-ఆర్డినేటర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత 7 నెలల క్రితం జిల్లా పార్టీ అధ్యక్షుడి బాధ్యతలను రమేష్ బాబుకు అప్పజెప్పారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ నుంచి బాధ్యతలు తీసుకున్న తర్వాత జిల్లా పార్టీని గాడిలో పెట్టడానికి రమేష్ ప్రయత్నించారు. 2009లో పిఆర్పీ తరపున ప్రాతినిధ్యం వహించిన పెందుర్తి నియోజకవర్గం టికెట్‌ను ఆశిస్తున్న రమేష్ పార్టీ అధ్యక్షుడిగా అధిష్ఠానాన్ని మెప్పించే కార్యక్రమాలు నిర్వహించారు.

**ఎమ్మెల్సీ ఓటమి నెపాన్ని ఆపాదించి..!**

ఇదే సమయంలో వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అతిధీమాకు పోయిన అధికార పార్టీ ఘోర పరాజయాన్ని మూట గట్టుకొని బొక్కబోర్లా పడింది. ఉత్తరాంధ్ర అంతటికీ ప్రాతినిధ్యం వహించే ఈ ఎమ్మెల్సీ ఎన్నిక వైఫల్యాన్ని ఏ స్థాయి నాయకుడు కూడా బాధ్యత వహించలేదు. ఇంతటి అవమానకరమైన ఓటమికి కారణాలు విశ్లేషించుకుని పార్టీ పరిస్థితులను చక్కదిద్దే పని సైతం చేపట్టలేదు. ప్రతి మీటింగ్‌లో 175కి 175 అంటూ ప్రసంగాలు ఊదరగొట్టే నాయకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు గాలికి వదిలేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయాన్ని ఒక్క విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడి వైఫల్యంగా సృష్టించే ప్రయత్నం చేసినట్లు సమాచారం.

**పొమ్మనలేక పొగ........**

ఇటీవల పెందుర్తి పర్యటనకు వెళ్లిన పార్టీ ఇన్‌చార్జీ సుబ్బారెడ్డి కావాలనే వ్యూహాత్మకంగా సిట్టింగ్ ఎమ్మెల్యే అదీప్ రాజ్‌ను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. పెందుర్తి టికెట్ ఇస్తామని ఊరించిన అధిష్ఠానం పార్టీ ఇన్‌చార్జీ సుబ్బారెడ్డితో ఇలా చెప్పించడం రమేష్ బాబును పార్టీ నుంచి బయటకు పంపే ప్రయత్నమేనని వైసిపి సీనియర్ నాయకులు అంటున్నారు.

**తైనాలకు బాధ్యతలు!?.....**

రమేష్ బాబు అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వెళ్లే ఆలోచనలో ఉన్నారని మూడు రోజులుగా ముఖ్యనేతలకు సమాచారం ఉన్నప్పటికీ లైట్ తీసుకున్నారు. అయితే రమేష్ రాజీనామా పార్టీ కేడర్‌లో ఒక రకమైన నిస్తేజాన్ని కలుగజేయడంతో సుబ్బారెడ్డి హుటాహుటిన శుక్రవారం విశాఖపట్నం వచ్చారు. రమేష్ స్థానంలో కొత్త అధ్యక్షుడి నియామకానికి మల్లగుల్లాలు పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే తైనాలా విజయ్ కుమార్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కొన్ని అంశాలపై క్లారిటీ వచ్చిన తర్వాతే ఓకే చెబుతానని తైనాల అన్నట్టు సమాచారం.

**జనసేనకు జై...........**

రమేష్ బాబు రాజీనామా చేసి 24గం.లు దాటినా పార్టీ నాయకులెవరూ దాని గురించి మాట్లాడకపోవడం విశేషం. రమేష్ రాజీనామా గురించి శుక్రవారం మీడియా ప్రశ్నించిన తర్వాతే సుబ్బారెడ్డి స్పందించి అది తొందరపాటు నిర్ణయమని వ్యాఖ్యానిస్తూనే రమేష్ మంచి నాయకుడని కితాబునిచ్చారు. వైసిపికి రాజీనామా చేసిన రమేష్ శుక్రవారం పెందుర్తి సుజాతనగర్‌లోని ఓ కళ్యాణ మండపంలో తన మద్దతుదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైసిపి నాయకులు హాజరవకూడదని హుకుం జారీ చేసినప్పటికీ, సమావేశంలో పాల్గొన్న ఇద్దరు వైసిపి నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈనెల 18 తర్వాత రమేష్ బాబు జనసేనలో చేరే అవకాశముందని తెలుస్తోంది. పెందుర్తి నుంచి ఆ పార్టీ టికెట్‌పై పోటీ చేయనున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. మొత్తానికి రమేష్ పార్టీకి రాజీనామా చేయడంతో స్థానిక నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న మరికొందరు ముఖ్య నాయకులు పార్టీని వీడే అవకాశముందని అధిష్టానం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా సుబ్బారెడ్డి బుజ్జగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. రాజీనామాతో షాక్ ఇచ్చిన మాజీ జిల్లా అధ్యక్షుడి నిర్ణయం అధికార పార్టీని షేక్ చేస్తోంది.

# పోలవరం నిర్వాసిత సమస్యపై ఢిల్లీలో ధర్నా

## - వైఎస్సార్సీ టిడిపి, జనసేనకి వ్యతిరేకంగా రాజకీయ ప్రచారోద్యమం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.నివాస్‌రావు



**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో** పోలవరం నిర్వాసితులకు పరిహారమివ్వాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహజంచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయించినట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతపురంలో మూడు రోజులుగా జరుగుత్ను సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆఖరి రోజైన శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఇందులో పోలవరం నిర్వాసితుల సమస్యపై చర్చించినట్లు తెలిపారు. నిర్వాసితులకు పరిహారం అందివ్వడానికి అవసరమైన రూ.33 వేలకోట్లను మంజూరు చేయాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించినట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ నిధులను రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. దీని కోసమై ఇక్కడ కూడా పోరాటం సాగిస్తామని వివరించారు. ఇక మతత్వ బిజెపి, దానికి మద్దతుగా నిలుస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేకంగానూ సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ ప్రచారోద్యమాన్ని చేపట్టాలని ఈ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. యుసిసి పేరుతో బిజెపి మతపరమైన విద్వేశాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తుంటే రాష్ట్రంలోనూ పై మూడు ప్రధాన పార్టీలూ మౌనంగా ఉన్నాయని చెప్పారు. ఈ పార్టీల వైఖరులను కూడా ఈ రాజకీయ ప్రచారోద్యమంలో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఇక మూడవ అంశంగా అక్రమంగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై తమ పోరాటం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గం అసైన్డ్ భూముల విషయంలో చేసిన నిర్ణయం పేదల కంటే పెద్దలకు, అక్రమార్కులకు ఎక్కువ ప్రయోజనం చేకూరే విధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు లక్షల ఎకరాలు భూ స్వాములు, రియల్టర్లు, దురాక్రమణ దారుల వద్ద ఉన్నాయన్నారు. వాటన్నింటి స్వాధీనం చేసుకుని నిజమైన లబ్దిదారులకు అందివ్వాలని డిమాండ్ చేశారు. వాలెంటీర్ల వ్యవస్థను ప్రజా సంక్షమ్రానికి ప్రజలకు చేర్చేదిగా కాకుండా రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూడటమే సరైంది కాదని అన్నారు. సచివాలయాలను పంచాయితీల పరిధిలోకి తీసుకొచ్చి వాటికి అధజకారాలు, విధులివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన ఉద్యమానికి మద్దతు తెలుపుతూ రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసినట్లు తెలిపారు. ఆందోళన చేపడుతున్న ఆ సంఘం నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పురందేశ్వరి రాష్టానికి జరిగిన అన్యాయంపై మాట్లాడాలి.. కొత్తగా బాధ్యతలు చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్టానికి జరిగిన అన్యాయంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.

విశాఖ, ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వీటిని రాష్టానికి సాధించకుండా ఒరగబెట్టేది ఏమి ఉంటుందని ఎద్దేవా చేశారు. విభజన హామీలు అమలు చేయాలని కేంద్రానికి ఆ పార్టీ నేతలు అడిగికి నిధులు రాష్టానికి తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు.

ఇక ఉద్యోగులు ఓపిఎస్ (పాతపెన్షన్) విధానం కావాలని కోరుకుంటే రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ పేరుతో కొత్తది తీసుకొస్తామంటోందన్నారు. ఈ జిపిఎస్ త్రిశంకు స్వర్గం వంటిదని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్ చేస్తున్న ఒపిఎస్‌కే సిపిఎం మద్దతు తెలుపుతోందన్నారు. దీనికై వారు చేపట్టే ఉద్యమానికి మద్దతు కూడా ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ ఉన్నది ప్రజల కోసమా వైఎస్సార్సీ నేతల కోసమా?

## - డిజిపికి జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 14 ప్రభాతవార్త:** గత కొంత కాలంగా శ్రీకాళహస్తి పట్టణంలో సిఐ అంజూ యాదవ్ ప్రవర్తిస్తున్న తీరు దారుణమని,పోలీస్ వ్యవస్థ అనేది రాష్ట్ర ప్రజల కోసం పని చేయాలా? లేకుంటే కేవలం వైసిపి నేతల కోసం మాత్రమే పని చేస్తుందా? అని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర డిజిపిని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జనసేన నాయకుడు,జాతీయ మీడియా ఇన్‌ఛార్జ్ అజయ్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తిలో శాంతియుతంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న జనసైనికులపై స్థానిక సిఐ అంజూ యాదవ్ ప్రవర్తించిన తీరు అమానుషమని మండిపడ్డారు.జనసేన శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబును పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ జనసేన పిలుపు మేరకు కార్యకర్తలు,నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.అయితే సిఐ అంజూ యాదవ్ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిపై దాడి చేసి కొట్టడం దుర్మార్గమన్నారు.గతంలో కూడా ఇదే సిఐ ఒక మహిళ పట్ల అమానుషంగా ప్రవర్తించి,ఆమెను కొట్టినా పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతోనే ఆమె ఈ విధంగా దాడులకు తెగబడుతోందని దుయ్యబట్టారు. ఇలాంటి పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,తక్షణం అంజూ యాదవ్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆమె వ్యవహార శైలిపై న్యాయ పోరాటానికి దిగుతామని,అలాగే మానవ హక్కుల సంఘానికి సైతం ఫిర్యాదు చేస్తామన్నారు.30 పోలీస్ యాక్ట్,144 సెక్షన్లు అమల్లో ఉన్నాయంటున్న పోలీసులు..తమ అధినేత పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తుంటే ఎందుకు స్పందించలేదో సమాధానం చేప్పాలన్నారు.కొట్టే సాయిపై జరిగిన దాడిని జనసేన తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తమ అధినేత దిష్టి బొమ్మను వైసిపి నాయకులు దగ్ధం చేస్తున్నప్పుడు పోలీసులు వారికి బందోబస్తు చేస్తున్నారు.అదే పని జనసైనికులు చేస్తే మాత్రం వారిపైన కఠినంగా వ్యవహ రిస్తూ, కఠినమైన కేసులు పెట్టి వేధించడం ఎంత వరకు సమంజస మన్నా రు. రాబోయేది జనసేన ప్రభుత్వమని గుర్తు పెట్టుకుని వ్యవహరిస్తే మంచిదని పోలీసులకు సూ చించారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మానవ హక్కుల కమిషన్ నుండి సిఐ అంజూ యాదవ్‌కు నోటీసు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డా॥పసుపులేటి హరిప్రసాద్

రావడం ఆనందంగా ఉందన్నారు.సమావేశంలో జనసూన గౌరవాధ్యక్షుడు కృష్ణయ్య,తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి,శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,చంద్రబాబు,జిల్లా కార్యదర్శులు ఆనంద్,బాటసారి, జనసైనికులు ముక్కు సత్యవంతుడు,కొండా రాజమోహన్,రాజేష్ ఆచారి, కిరణ్‌కుమార్, మనోజ్‌కుమార్, ఎస్‌కె.గౌస్‌బాషా, మోహిత్,బాలాజి,ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల ద్వారా వందశాతం లబ్ధి చేకూరాలి

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

**శ్రీసత్యసాయిజిల్లా,జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నవరత్నాలు పథకాల ద్వారా అర్హులైనవారందరికీ వంద శాతం లబ్ధి చేకూరాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ భవనం నందు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరజమ్మ, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఃత, పుడా ఛైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్పటర్తి నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులు తమ దృష్టికి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ మేలు చేసేందుకు తమ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అందుకు అనుగుణంగా అధికారులంతా పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతి జరగకుండా చూడాలని, జిల్లా అభివృద్ధి కొరకు పారిశ్రామిక వేత్తలను మరియు ఎన్‌టిపిసి అధికారులతో జిల్లాలోని శాసన సభ్యుల అంగీకారంతో జిల్లా కలెక్టర్ సమక్షంలో తన ఆధ్వర్యంలో ఆగస్టు నెల నందు సమావేశం నిర్వహించాలన్నారు. మైన్స్ అధికారులు జిల్లా ప్లానింగ్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారులు సంయుక్తంగా కలసి అనంతపురం జిల్లాలో సిపిఓ సంప్రదించి మన జిల్లాకు రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సంబంధితఅధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్‌ఫండ్‌నిధులపై త్వరితగతిన ప్రణాళికలు అమలు చేయాలన్నారు. సిఎస్ఆర్ నిధులద్వారా జిల్లాలోని పలు గ్రామాలను ఎస్‌సి కాలనీలో,గిరిజనుల కాలనీలను అభివృద్ధి చేయవచ్చని, నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయలతో 412 సిసి రోడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, పుట్టపర్తి అండర్‌డ్రైనేజి స్కీమ్, అమృత పథకం ఫేస్-2 నందు, నల్లమాడ నందు ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని, అధికారులంతా వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరందించడం కొరకు భూసేకరణ చేయాలని, గాజుపల్లి,నల్లమాడ రిజర్వాయర్ నిర్మిస్తుండగా, భూసేకరణ పూర్తీ చేసి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టాలన్నారు. ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 342రహదారి పనులు అక్టోబర్ నాటికి పూర్తీ కావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి దీనిపై సమావేశం నిర్వహించాలని, ఎన్‌హెచ్716జి రహదారిలో భాగంగా జంక్షన్‌ల ఏర్పాటు కోసం స్థలసేకరణ చేయాలన్నారు. లోవోల్టేజి కారణంగా విద్యుత్‌మోటార్లు కాలిపోతున్నాయని, వచ్చే అక్టోబర్ నాటికి వేగంగా జగరాజుపల్లి, టి.కుంట్లపల్లి, నల్లమాడ వెస్ట్‌గేట్ సబ్‌స్టేషన్‌లు పూర్తీ చేయాలని ఇందు కోసం భూమిని గుర్తించాలన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ 220కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో మండలానికి 300 నుండి 400 విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని, ఓడి చెరువులో ఏర్పాటు చేస్తున్న 132కెవి సబ్‌స్టేసన్ యుద్ధ ప్రాతిపదిక పూర్తీ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులు చేపట్టడంలో వచ్చే ఒకట్రేండు నెలల్లోగా పురోగతి చూపించాలని, సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి, ఎమ్మెల్యే అందించిన సూచనలు, సలహాలను అధికారులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశం నాటికి అభివృద్ధిలో పురోగతి చూపించాలని, సబ్ స్టేషన్ ఏర్పాటు, ఉపాధిపనులు, కృషి విజ్ఞాన కేంద్రాలకు కేటాయింపు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యుత్ శాఖలో కొత్తగా 971 విద్యుత్‌పోల్‌లు మంజూరుకాగా, వాటిని వెంటనే అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో 220 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. హౌసింగ్ క్రింద జిల్లాలో ప్రాధాన్యత ప్రకారం ఇళ్ళ నిర్మాణం వేగవంతంగాచేపట్టాలని, సమావేశంలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రికి కలెక్టర్‌నంది విగ్రహాన్ని అందించి సత్కరించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఓ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మలజ్యోతి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, నియోజకవర్గ తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఆ శాఖ డిఇలు, ఎఇలు, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతం పవిత్రమైన భాష

≫ పాల్గొని ప్రసంగించారు. సంస్కృతం ప్రపంచంలోని పురాతన భాషల్లో ఒకటని, జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయం ,మైసూర్‌లోని సంస్కృతి ఫౌండేషన్‌ల సహకారంతో జాతీయ సంస్కృత సదస్సు ను నిర్వహించేందుకు ఆధ్యాత్మిక నగరం తిరుపతిని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ఆజాదీకాఅమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీ య సంస్కృత సమ్మేళనం నిర్వహించి, సంస్కృత సాహిత్యం, భాష పునాది అంశంపై ప్రజల్లో అవగాహన పెంచడం దృష్టిలో నిర్వహిం చబడటం సంతోషమన్నారు. మూడురోజుల సదస్సులో పాలొన్న ప్రముఖ సంస్కృతపండి తులు, రచయితలు, కవులు,పరిశోధకులందరికీ అభినందనలు తలెఇపారు. మనరాజ్యాంగంలో భారతదేశం యొక్క 22వ అధికారిక భాషలలలో ఒకటిగా సంస్కృతం పేర్కొనబడిందన్నారు. హిందీ,కన్నడ, మళయాళం వంటి ఇతర భారతీయ భాషలపై సంస్కృతం ప్రధాన ప్రభా వాన్ని చూపిందన్నారు. నేటికీ కర్నాటక, మధ్య ప్రదేశ్‌లోని ఐదు గ్రామాలకు సంస్కృతం ప్రధమ భాషగా ఉందన్నారు. చైనా,థాయ్‌లాండ్, శ్రీలంక, ఇండోనేషియా, మలేషియా ,ఫిలీప్పిన్స్ లో మాట్లాడే భాషలు సంస్కృతం ద్వారా విపరీ తంగా ప్రభావితమయ్యాయన్నారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృతంలో రెండు ప్రసిద్ధ ఉన్నత విద్యాసంస్థలు ఉండటం గర్వకారణమన్నారు. విశ్వవిద్యాలయం లైబ్రరీలో 1,22,946 పుస్తకాలు, సంస్కృతం,తెలుగు, కన్నడ,తమిళం దేవనాగరిగ్రంథం, తెలుగు, కన్నడ, తీగలరి తదితర వివిధ లిపిలలో 6వేల కంటే ఎక్కువ మాన్యుస్క్రిప్ట్‌లు ఉన్నాయన్నారు. దాదాపు 3వేల పురాతన మాన్యుస్క్రిప్ట్‌లు సేక రించి భౌతిక, డిజిటలైజ్డ్ రూపంలో భద్రపరచి పరిశోధకులకు సహాయపడనున్నాయన్నారు. పురాతన, మధ్యయుగ కాలాల్లో సంస్కృతంలో మతపరమైన ,తాత్విక రచనలేగాకుండా వివిధ శాస్త్రాలు,చట్టపరమైన డైజెస్ట్‌లు రాయబడ్డాయన్నారు. మహాత్మాగాంధీ ఒకసారి సంస్కృతం ప్రాధాన్యతను వివరిస్తూ సంస్కృతం అధ్యయనం లేకుండా భారతీయుడు నేర్చుకోలేడని అన్నారు. సుప్రసిద్ధ జర్మన్ ఫిలోలజిస్ట్ ,ఓరియంటలిస్ట్ అయిన మాక్స్‌ముల్లర్ రుగ్వేదాన్ని మొదటిసారిగా అనువధించి 1874,1884 మధ్య 49 సంపుటాలలో తన"ిదిసీక్రెడ్ బుక్స్‌ఆఫ్ ది ఈస్ట్"లో వివరించారన్నారు. అంతకుముందు సదస్సులో పాల్గోనేందుకు విచ్చేసిన గవర్నర్ జస్టిస్ నజీర్‌కు విశ్వవిద్యాలయం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి, వేదిక్‌విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, మాజీ ఉపకులపతి ఆచార్య హరేకృష్ణశతపతి, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 23 ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు చలో విజయవాడ

**విజయవాడ, జులై 14, ప్రభాతువార్త' :** డిమాండ్ల సాధన కోసం 23న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు చలో విజయవాడకు పిలుపునిచ్చారు. ఆ క్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్, టీచర్స్, ఆఫీసర్స్ జెఎసి'గా ఏర్పడినట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షులు పట్టపు శ్రీనీయ్య, కన్వీనర్ ఎన్ జగదీష్, రాష్ట్ర నాయకులు బేతాల సుదర్శన్, మేడికొండ ప్రసాద్, శ్రీనుబాబు, అశోక్, పి.వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 23న అంబేద్కర్ భన్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సభ అనంతరం ప్రతి జిల్లాలో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, అనంతరం లక్షమందితో చలో సెక్రటేరియట్ కార్యక్రమాలు నిర్ణయించామన్నారు.ఎంఎల్‌వో కమిటీలు, నివేదికలను రద్దు చేయాలని ప్రతి విభాగంలోని పదోన్నతుల్లో రిజర్వేషన్లు విధిగా అమలు చేస్తామని, ఎఫ్ఎసి ఇన్‌చార్జుల్లో ఆర్‌వోఆర్‌ను అమలు చేయాలని ఇప్పటి వరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఎస్సీ, ఎస్టీ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలనే తదితర డిమాండ్లతో దశల వారీ ఆందోళనకలకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి లక్షలాదిగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు టీచర్లు అధికారులు తరలివచ్చి విజయవంతం చేయాలని జెఎసి నేతలు కోరారు.

# గ్యాస్ లీకేజీ ప్రమాద బాధితులు మరో ముగ్గురు మృతి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 14, ప్రభాతవార్త:** దోమలగూడలోని రోజ్ కా లనీలో ఒక ఇంట్లో జరిగిన గ్యాస్‌లీకేజీ ప్రమాద ఘట నలో తీవ్రంగా గాయ పడి, చికిత్స పొందుతున్న మరో ముగ్గురు శుక్రవారం ఉద యం మరణించారని దోమ లగూడ పోలీసులు వెల్లడిం చారు. ఈ నెల 11వ తేదీ బోనాల పండుగ సంద ర్భంగా పిండివంటలు చేస్తున్న క్రమంలో గ్యాస్ లీకయి, ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు తీవ్రగాయాల పాలయిన విషయం తెలిసిందే.

# ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలి

## - డైరెక్టర్ ఆఫ్ క్వాలిటీ డాక్టర్ అరుణ వి.బడిగ

**నగరి, జూలై 14 ప్రభాతవార్త:** దేశం స్థిరాభివృద్ధి సాధించడానికి ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలని అబోట్ డయాగ్నో స్టిక్స్(యూఎస్ఏ) డైరెక్టర్ ఆఫ్ క్వాలిటీ డాక్టర్ అరుణ వి.బడిగ సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రసాయన శాస్త్ర వభాగం వైద్య పరిరకాల ఉత్పత్తి నాణ్యత అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్-19 సమయంలో తమ కంపెనీ తయారు చేసిన రక్షణ పరికరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడిందన్నారు. ఉపాధి లభించడానికి దేశం స్థిరాభివృద్ధి సాధించడానికి ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అతిథి ఉపన్యాసమిస్తూ భారతదేశంలో ఉత్పత్తి రంగాన్ని మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో చైనా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం ఉత్పత్తి రంగంలో అనూహ్యమైన ప్రగతిని సాధించడమే అన్నారు. ఉత్పత్తి రంగాన్ని విస్తరిస్తే దేశాభివృద్ధి సాధ్యమంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం ఇన్‌చార్జి డా. ఇందిరాప్రియదర్శిని, డా. నరసయ్య, మునికుమారి, శివ లక్ష్మమ, లాల్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రి ఈవో, చైర్మన్, పాలక మండలి, ఇంజనీరింగ్ విభాగం వారిని స్వాగతిస్తున్న హైదరాబాద్ భాగ్యనగర్ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల చైర్మన్, ట్రస్టుబోర్డు సభ్యులు

# హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు ఇంద్రకీలాద్రి నుండి ఆషాడ పవిత్రసారె

**ఇంద్రకీలాద్రి, జులై 14, ప్రభాతవార్త :** హైదరాబాద్ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి దేవాలయాలలోని అమ్మవార్లకు ప్రతి సంవత్సరం లాగానే ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున పవిత్ర సారె సమర్పించవలసినదిగా ఉమ్మడి దేవాలయాల చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు సారె సమర్పించుటకు ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఉప ఈవో పి.గురుప్రసాద్, చైర్మన్ కర్నాటి రాంబాబు, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, నంబూరి రవి, చింతా సింహాచలం, చింకా శ్రీనివాస్, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ, తొత్తడి వేదకుమారి, వైదిక సిబ్బంది, ఆలయ ఈఈ లింగం రమాదేవి మరియు ఆలయ సిబ్బంది ఉమ్మడి దేవాలయాలకు వెళ్లగా, ఉమ్మడి దేవాలయాల చైర్మన్‌లు మరియు కమిటీ సభ్యులు వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, ఉమ్మడి దేవాలయాల అమ్మవార్ల దర్శనం చేసుకొని, పవిత్ర సారె సమర్పణ, పూజలు నిర్వాహణలో భాగంగా ఉప్పుగూడలోని మహంకాళీ దేవస్థానం, గౌలిపురలోని కోట మైసమ్మ, సుల్తాన్ శాయ్‌లోని జగదాంబ దేవస్థానం, లాల్ దర్వాజలోని సింహవాహిని, బేల ముత్యాలమ్మ, హరిబౌలిలోని బంగారు మైసమ్మ దేవస్థానం, అక్కన్న మాదన్న దేవస్థానం మరియు మిర్యాలమండిలోని మహంకాళేశ్వర దేవస్థానముల్లో కొలువైన దేవదేవేరులకు పూజలు నిర్వహించి, పవిత్ర సారె సమర్పించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మ జక్కిలంగ తనూజ బృందం, కైవల్యాకృతి సేవా బృందం 80మంది, అమలాపురం నుండి గురుభవానీల బృందం, భవానీపురం నుండి వెంకటేశ్వర సేవా బృందం 60 మంది మిరయు ఇతర బృందాలు మొత్తం 700మంది పైగా భక్తులు 6వ అంతస్తులోని అమ్మవారికి సారె సమర్పించుకుని, పూజలు నిర్వహించుకొని, ఆశీర్వచనములు, ప్రసాదములు అందుకున్నారు.

# పంచాయతీ సిబ్బంది ఆందోళనకు ఉద్యమ కార్యాచరణ

## కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12,769 గ్రామాలలో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయితీ సిబ్బంది చేస్తున్న ఆందోళనకు ప్రభు త్వం స్పందించక పోవడం శోచనీ యమని రిటైర్డ్ ఐఏఎస్ అదధికారి జేవి.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా రౌండ్‌టేబుల్ సమా వేశం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. కెవిపిఎస్ నగర అధ్యక్షుడు ఎం.దశరథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేబీ.రాజు మాట్లాడుతూ ప్రజలకు వివిధ రూపాలలో సేవలందిస్తున్న పంచాయితీ సిబ్బందిప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని, నూటికి 80శాతం మంది దళితులే పంచాయితీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని విమర్శించారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలను పణ్ణంగా పెట్టి ప్రజలకు సేవలందిం చారని, మోడీ స్వచ్ఛభారత్ కెసిఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేశారని అన్నారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో 60 ప్రకారంగా గ్రామపంచాయితీ సిబ్బందికి రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ జేఏసీ చైర్మన్, సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేవలం రూ.8500లతో ఎలా జీవిస్తారో ఒక నెల ఇదే జీతంతో సిఎం గడిపితేనే గ్రామపంచాయితీ కార్మికుల జీవితాలు అవగతమవుతాయని అన్నారు. వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెలో గొంతెమ్మ కోర్కెలు లేవని, న్యాయం, ధర్మం, నీతి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె జరుగుతోందని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమని అని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులు వారి పట్ల ఉదాసీనత సరైంది కాదన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, ప్రముఖ ప్రజావైద్యులు డాక్టర్ స్వామి ఆల్వాల్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఎఐపిఎస్ఓ రాష్ట్ర నేత జి.రఘుపాల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర్ల కిరణ్, దళిత హక్కుల పోరాట సమితతి రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరిపోతుల కుమార్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్ద యాదయ్య, టిపిఎస్‌కె రాష్ట్ర నాయకుడు భూపతి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృపాసాగర్, బాలపీరు, గంధం మనోహార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-2 పరీక్ష రెండురోజులు విద్యాసంస్థలకు సెలవులు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష రోజుల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఆగస్టు 29, 30 తేదిల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్ష నిర్వహణ కోసం టీఎస్‌పీఎస్‌సీ పాఠశాలలతోపాటు.. విద్యా సంస్థలను ఉపయోగించుకోనున్న నేపథ్యంలో వచ్చే నెల 29, 30 తేదిల్లో రెండు రోజులు సెలవులను ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మోమో జారీ చేశారు. గ్రూప్-2 పరీక్ష నిర్వహణ కోసం విద్యాసంస్థల భవనాలను టీఎస్‌పీఎస్‌సీ కోరగా.. అందుకు ఆగస్టు 29, 30 తేదిలు పనిదినాలు కావడంతో ఎక్కువ విద్యా సంస్థలు తమ భవనాలను ఇవ్వడానికి సుముఖతను వ్యక్తం చేయలేదు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి ప్రభు త్వానికి లేఖ రాశారు. ఆ రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని కోరుతూ లేఖ రాశారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కోరిన నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షా కేంద్రాలు ఉన్న విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి గురువారం(జులై 13) మోమో జారీ చేశారు.

# ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌కు మాత్రమే పేటెంట్

## టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివవాసరెడ్డి

**హైదరబాద్, జులై 14, ప్రభాతవార్త :** భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన ఘనత మాదేనని దానిపై పేటెంట్ రైట్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిశ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఉచిత విద్యుత్ పై మాట్లాడే హక్కులేదని అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి రైతు పక్షపాతని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పంట ఋణాలను ఒకేసారి ఏకమొత్తంగా మాఫి చేశారని ఇదీ కాంగ్రెస్ చరిత్ర అని ఆయన గుర్తుచేశారు.రైతుకు చాలా రకాల సబ్సిడీలను అందించి రైతును రాజుగాచేసింది కాంగ్రెస్ అని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరాహాదీక్ష చేస్తే, నేటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చంద్రబాబు దగ్గర రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కి సలహాదారుగా ఉండేవాడని ఇపుడు ఆయన పార్టీ నేతలు రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించడం తెలంగాణ సమాజం గమనిస్తుందని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పుజరుపుతుంటే డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసిఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్‌ను పరిశీలిస్తే మీరు 10 లేదా 11గంటలు మించి ఉచిత విద్యుత్ ఇవ్వడంలేదని చాలా చోట్ల రికార్డులు తెలుపుతున్నాయని మద్ది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పెడుతుందని సెప్టెంబర్ 17 టిపిసిసి అధ్యక్షుడు రేవంతరెడ్డి తెలియజేస్తారని ఆయన చెప్పారు.

# అప్పుల వేధింపులతో ఒకరు ఆత్మహత్య

**హైదరాబాద్ (పేట్‌బషీర్‌బాద్), జులై 14, ప్రభాతవార్త:** ఫైనాన్సర్ల వేధింపులు తాళలేక ఓ వ్యక్తి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసు కున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ గ్రామానికి చెందిన పి.లక్ష్మణ్ ఇందిరమ్మ కాలనీ, బహదూర్‌పల్లిలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అయితే లక్ష్మణ్ తనఅవసరాల నిమిత్తం ఫైనాన్స్‌వారి నుంచి కొంత ధనం అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఫైనాన్స్ వారు లక్ష్మణ్‌ను అప్పు చెల్లించాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు.

# ఎస్ఈబి ఆధ్వర్యంలో మోటారు సైకిల్ వేలం పాట



**శృంగవరపుకోట, జూలై 14 ప్రభాతవార్త :**

ఎస్ఈబి ఆధ్వర్యంలో మోటారు సైకిల్ వేలం పాట డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంటు బ్యూరో ఉత్తరువ్ల మేరకు ఎస్.కోట ఎస్ఈబిస్టేషన్‌లో గతంలో ఒక కేసు నమోదైన మోటారు సైకిల్‌ను ఈ నెల 15వ తేదీన ఎస్.కోట ఎస్ఈబి స్టేషన వద్ద వేలం ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ ఎస్.ఐ ఎస్.దర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు వేలం పాటలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# తాత్కాలిక మహిళా అధ్యాపకులు కావలెను : గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

**శృంగవరపుకోట, జూలై 14 ప్రభాతవార్త**



మండలంలోని తాటిపూడి గురుకుల జూనియర్ కళాశాలలో ఇంగ్లీషు, రసాయన శాస్త్రం సబ్జెక్టులలో బోధించుటకు తాత్కాలిక ప్రాతిపదికన మహిళా అధ్యాపకులు కావాలని గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చౌదరి శారదాబాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హతగల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వనిస్తున్నామని ఆమె తెలిపారు. అర్హతలు ఎంఎ (ఇంగ్లీషు), ఎంఎస్‌సి (కెమిస్ట్రీ) ఉండాలని తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని మరిన్ని వివరాలకు 9966559727 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# రానున్నది టీడీపీ ప్రభుత్వమే - రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ



**శృంగవరపుకోట, జూలై 14 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ తెలిపారు. శుక్రవారం మండలలంలోని కృష్ణాపురం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంప కష్ణ మాట్లాడుతూ టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మ్యానోఫెస్టోపను ప్రజల వద్దకు తీసుకుని వెళ్ళాలని, వైసీపీ ప్రభుత్వ అవినీతి ఆరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అలాగే పార్టీ పటిష్టత కోసం ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండాలని నాయకులు, కార్యకర్తలకు గొంపకృష్ణ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, ఎస్.కోట పట్టణ టీడీపీ పార్టీ చీఫ్ సెక్రటరీ ఆడారి రమేష్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, వినాయకపల్లి సర్పంచ్ జి.సన్యాసినాయుడు, మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసరావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ

**విజయనగరం టౌన్, జూలై 14 ప్రభాతవార్త**



సీతం కళాశాలలో 1600 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు డిజిటల్ బోధనా పద్దతుల్లో శిక్షణ పొందుతున్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్‌లు, ఆండ్రాయిడ్ బాక్స్ మద్దతుతో కొత్త బోదనా పద్దతులను అవలంఇంచంపై శిక్షణ అందించడం జరిగింది. విజయనగరం జిల్లా, మన్యం జిల్లా యంత్రాంగం ఉపాధ్యాయులకు కొత్త బోధనా పద్దతుల్లో శిక్షణ ఇవ్వడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయులు రెండు వారాల్లో మెళకువలు నేర్చుకోవాలి. డిజిటల ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ టీచింగ్ అండ్ టెర్నింగ్ ట్రైనింగ్ పొగ్రాం కింద, ఉపాధ్యాయులు ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ మద్దతుతో కొత్త బోదనా పద్దతులను అవలంబించాలి, వీటిని దశలవారీగా అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. విజయనగరం కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి డి.లింగేశ్వరరెడ్డి, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఐఎఫ్‌పిలు ఉపాధ్యాయులు పాఠశాలను వివరించేటప్పుడు వీడియోలు, చిత్రాలు, గ్రాఫ్‌లు, ఇతరాలను ఉపయోగించుకునేలా చేస్తాయి. దృశ్య ప్రభావం పాఠాలపై మంచి అవగాహన కలిగిస్తుంది. అందుకే జూలై 16 వరకు సీతం కళాశాలలో జరిగే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని కోరుతున్నారని లింగేశ్వరరెడ్డి తెలిపారు. సీతం కళాశాలలో జరిగిన శిక్షణా కార్యక్రమానికి కోర్సు ఇన్‌చార్జిగా గజపతినగరం రెండవ మండల విద్యాధికారి శ్రీసాయి చక్రధర్ బాధ్యత తీసుకోవడం జరిగింది. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాంకేతికతను బోధించడానికి సీతంలోని ఉత్తమ అధ్యాపకులు తమ సహయ సహకారాలను అందిస్తున్నారన్నారు.

# 21 నుంచి ఇంటింటి సర్వే



**విజయనగరం, జూలై 14 ప్రభాతవార్త**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 21 నుంచి ఇంటింటి సర్వే ప్రారంబించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. నెల రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమం అనంతరం అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కోరారు. ఎస్.కోట, ఎల్.కోట బూత్‌స్థాయి అధికారులకు ఇంటింటి సర్వేపై ఎస్.కోట శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో ఎక్కాడా తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ఫొటోలు డూప్లికేషన్ లాంటి పొరపాటలను గుర్తించి సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కో ఇఆర్ఒ సుదర్శనదొర, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపిడిఒ శేషుబాు, ఎల్.కోట తహశీల్దార్ ఆదిబాబు, ఎలక్షన్ డిటిలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

# 108 సిబ్బందికి ఆరోగ్యశాఖ కార్యాలయంలో శిక్షణ

**విజయనగరం టౌన్, జూలై 14 ప్రభాతవార్త**



విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆధ ్వర్యంలో 108 సిబ్బందికి గత రెండురోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఎఇఎంఎస్ 108 సంస్థలో పని చేస్తున్న 108 ఇఎంటి సిబ ్బందికి నూతన పొకడలకు అనుగుణంగా జిల్లా ఎఇఎంఎస్ ఉపేంద్ర పర్యవేక్షణలో ఒజెటి అలుబిల్లి శ్రీనివాసరావు బేసిక్ ఎయిర్వేమేనేజ్‌మెంటు,ట్రౌమ ఎమర్జెనీ ్స్ మేనేజ్‌మెంటు ఎలా రక్షణ కల్పించాలి అనే అంశాలపై శిక్షణ, తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు మూడు డివిజన్ల నుంచి 51 ఇఎంటిలు మంది హాజరయ్యారు.

# కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్‌లో మెరిసిన హారిక, అజయ్‌బాబు



**వెయిట్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు కైవశం**

**నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త**



ఉత్తరప్రదేశ్ లోని గ్రేటర్ నొయిడాలోని గౌతమ్ బుద్ద యూనివర్శిటీలో జరుగుతున ్న కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్ 2023 వెయిట్ లిఫ్టింగ్ పోటీలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన బెల్లాన హారిక , వల్లూరి అజయ్‌బాబు బంగారు పతకాలు సాధించారు. హారికి 59 కిలోల కేటగిరీలో పాల్గొని 172 కిలోల బరువును ఎత్తి గ ఈ బంగారు పతకం సాధించగా, అజయ్‌బాబు 81 కిలోల కేటగిరీలో పాల్గొని స్నాచ్‌లో 141 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 168 కిలోలు మొత్తం 309కిలోలు ఎత్తి బంగారు పతకం సాధించాడు. హారిక గతంలో కూడా జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీల్లోనూ,రాష్ట్ర స్థాయివెయిట్ లిఫ్టింగ్ పోటీల్లోనూ పాల్గొని పలు బహుమతులను సాధించింది.కాగా అంతర్జాతీయ స్తాయిలో జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఎపిఎస్ ఆర్‌టిసి విజయనగరం రీజియన్ ఛైర్‌పర్సన్ గదల బంగారమ్మ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, చల్లా రాము , గ్రామ పెద్దలు అభినందించారు.



# డెంగ్యూపై అవగాహన ర్యాలీ

**కురుపాం, జూలై 14 ప్రభాతవార్త**

జూలై 1 నుంచి జూలై 31 వరకు డెంగ్యూ నివారణ మాసోత్సవాలు భాగంగా కురుపాం సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో శుక్రవారం కురుపాంలో వైద్య సిబ ్బంది, ప్రజాప్రతినిదులు, విద్యార్థులు, ఆశావర్కర్లు డెంగ్యూపై కురుపాం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కురుపాం బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన పరిచారు. ఈ ర్యాలీలో మాదలింగి,పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర ఎస్.సుప్రియ, కురుపాం హైస్కూల్ హెచ్ఎం టి.శంకరరావు, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపిటిసిలు బంగారునాయుడు, టీవీఎస్ సోమయాజులు, ఎన్.సంస్థ డైరెక్టర షేక్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

## ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త**

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం వంటిదని ఎంఎల్‌సి డాక ్టర్ పివివి సూర్య నారాయణరాజు(సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన లాంఛనంగా శంకుస్థాపన, భూమిపూజ చేశారు.అనంతరం జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర ్భంగా పలువురు లబ్దిదారులకు సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం చారిత్రాత్మకమైనదేనని అన్నారు. గతంలో ఏ ముఖ్య మంత్రి ఆమలు చేయని అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను జగన్ అమల్లోనికి తీసుకువచ్చారని అన్నారు. వలంటీర్ వ్యవస్థతోనే ప్రధానంగా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను లబ్దిదారులకు వెళ్తున్నాయని అన్నారు. సచివాలయ వ్యవస్థతో సుపరిపాలన సాధ్యమయిందని అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు గ్రామంలోనే అందించడం జరిగిందని అన్నారు. గతంలో సర్టిఫికేట్‌లకు మండల స్థాయి కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చే విషయాన్ని ప్రజలు మరిచిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణమధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు,డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ, ఎంపీటీసీ పెనుమత్స సంతోష్ రాజు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్ ్టర్ రేగాన శ్రీనివాసరావు,గ్రామ సర ్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీడీఓ జి.గిరిబాల, హెచ్‌డిటి దాడిశెట్టి శైలజ, పంచాయితీ కార్యదర్శి యడ్ల రమణ, వైసిపి నాయకుడు అట్టాడ కనకారావు, అట్టాడ శ్రీనివాసరావు,లెంక గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, విఆర్ఓ యడ్ల సన్యాసిరావు,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మహాశక్తి సదస్సుకు జిల్లా అధ్యక్షురాలు వనజాక్షి



**నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త**

జయవాడ మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మహాశక్తి సదస్సుకు టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి హాజరయ్యారు. ఈమె తో పాటు నెల్లిమర్ల నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, నెల్లిమర్ల నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు చిల్లా పద్మ,జిల్లా మహిళా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొంతు ఉమ, పూసపాటిరేగ మండల కమిటి అధ్యక్షురాలు మంగమ్మ, నెల్లిమర్ల మండల మహిళా కమిటి అధ్యక్షురాలు యడ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ మహాశక్తి సదస్సు విజయవంతం అయిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి మహిళలు తరలి వచ్చారని అన్నారు. దీన్ని బట్టి పురుషులతో మహిళలు టిడిపి వైపే మొగ్గుచూపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. నాయకులు, పార్టీ కార్యకర్తలు మరింత చురుగ్గా, కష్టించి పనిచేయాలని అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రజల్లో ఎప్పటికీ ఆదరణ

## వైస్ ఎంపీపీ వైకుంఠంనాయుడు



**నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త**

విధుల్లో అంకితభావం ప్రదర్శించిన వారికి ప్రజల్లో ఎన్నటికీ ఆదరణ ఉంటుందని వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలలో పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన పాఠశాల హెచ్ఎం నల్లా జగదీశ్వరరావును, ఆంగ్ల ఉపాధ్యాయులు తెంటు భాస్కరరావు,గీతాస్రవంతి, తెలుగు ఉపాధ్యాయుడు బి.దామోదరరావులకు పాఠశాలలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సత్కారం చేశారు.వీరికి వైస్ ఎంపీపీ వైకుంఠంనాయుడు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైకుంఠం మాట్లాడుతూ హెచ్ఎం జగదీశ్వరరావుతో పాటు ఉపాధ్యాయులు కష్టించి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను జిల్లా స్థాయికి తీసుకువెళ్లారని అన్నారు.ఉపాధ్యాయుల సేవలను తమ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు వీరిని ఆదర్శంగా తీసుకుని సమన్వయంతో పనిచేయాలని కాంతారావు,గ్రామ సర ్పంచ్ అలుగోలు బంగారమ్మ, పిఎంసి ఛైర్మన్ ఆల్తి కమల, వైస్ ఛైర్మన్ ఆల్తి బాబూరావు,మత్స భోజిమాస్టారు (చక్రపాణి), మత్స వీరదాసు, సిఆర్‌పి బి.వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఇకెవైసి చేయించుకోవాలి



## మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ అప్పలనాయుడు

**నెల్లిమర్ల, జూలై 14 ప్రభాతవార్త**

ప్రతి రైతు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఇకెవైసి చేసుకుని ప్రభుత్వ సదుపాయాలు పొందేందుకు అర్హత సాధించాలని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జమ్ము అప్పలనాయుడు అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కమిటి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటి ఛైర్మన్ అప్పలనాయుడు మాట్లాడుతూ కౌలుకు సాగుచేస్తున్న రైతులు కార్డులు పొందేందుకు ఆర్‌బికెల వద్ద సంప్రదించాలని సూచించారు. రైతులు మెట్టు భూముల్లో రాగి (చోడి)పంట వేసుకోవాలని సూచించారు. రాగి కి ప్రభుత్వ మద్దతు ధర కి ్వంటాలుకు 3860గా నిర ్ణయించారని అన్నారు. రాగి మినీకిట్‌లు 40ఎకరాలకు సరిపడా వచ్చాయని అన్నారు. అర్హులైన రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో కమిటి సభ్యులు గుంటమాని రాజబాబు, కంది శ్రీనివాసరావు, పాలూరి తిరుపతిరావు,నీటిపారుదల అధికారి పి.శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ అధికారి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# అంతర పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**పాచిపెంట, జూలై 14 ప్రభాతవార్త**



ఏక పంట పండించడం కంటే అంతర పంటలు వేసుకుంటే స్థిరమైన నమ్మకమైన ఆదాయం వస్తుందని రైతులు అంతర పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ అదికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. కేసలి కోటికిపెంట, అమ్మవలస గ్రామాలలో పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ ఏకపంట విధానం విపరీత వాతావరణ పరిస్థితులను తట్టుకోలేదని అదే బహుళ, అంతర పంటల విదానం పాటిస్తే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని ఆదాయ వచ్చే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా అంతర పంటల వల్ల వచ్చే అనేక ప్రయోజనాలను రైతులకు వివరించారు. స్థిరమైన నమ్మకమైన దిగుడులు వస్తాయన్నారు. అదనపు ఆదాయం సముపార్జన ఉంటుందన్నారు. వాతావరణ వైపరీత్యాలను ట్టుకోవడం జరుగుతుందన్నారు. ఎరువులు, నీరు సూర్యరశ్మి సమర్థవంతమైన వినియోగం జరుగుతుందన్నారు. తక్కువ భూభాగంలో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. భూమిని పూర్తిగా కప్పి ఉంచడం వల్ల మట్టి సంరక్షణ,నీటి సంరక్షణ వాతాపాములువృద్ధ చెందుతాయన్నారు. అపరాలతో అంతర పంటల వల్ల సింబయాటిక్ ఎఫెక్ట్ వల్ల అదనపు పోషకాల లబ్ది పొందుతామన్నారు. మిత్రపురుగుల సంరక్షణ జరుగుతుందన్నారు. చీడపీడల నుంచి సంరక్షణ వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని కాటిట్టి పత్తి, మొక్కజొన్నలో అపరాలు చిరుధాన్యాలు వంటి అంతర పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు రాకేష్‌కుమార్, మోహన్ కృష్ణ, ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోధమ్మ, బాలకృష్ణ, విజయ్ రైతులు పాల్గొన్నారు.

# జడ్పీచైర్మన్‌కు పరామర్శించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



**కురుపాం, జూలై 14 ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాని శుక్రవారం పరామర్శించారు. చిన్నశ్రీను తండ్రి మజ్జి నర్సింగరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె చిన్నశ్రీను స్వగృహానికి చేరుకుని నరసింహరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిన్నశ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఆగస్టు 15 లోగా ఆరోగ్య కేంద్రాలు అప్పజెప్పాలి

**పార్వతీపురం, జూలై 14 ప్రభాతవార్త**




జిల్లాలో నపూతనంగా నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను వచ్చే నెల 15లోగా పూర్తి చేసి అప్పగించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి అన్నారు. ప్రాధాన్యతా భవనాలు, ఆడుదాం ఆంధ్రా టోర్నమెంటు, ఎస్.సి.డి, సి.డి.సర్వే జగనన్న విద్యా కానుక కిట్‌ల పంపిణీ, నాడు-నేడు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను ఆయా లక్ష్యాలను పదిరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థుల అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలోని పాఠశాలల్లోని, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు ప్రత్యేక దృష్టితో బరువు తక్కువ ఉన్న, రక్తలేమి కేసులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, పార్వతీపుర, సీతంపేట, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు సి.విష్ణుచరణ్, కల్పనాకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్యఅధిఆకరి డాక్టర్ బగాది జగన్నాథరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ఆనందం : ఛైర్‌పర్సన్



**సాలూరు, జూలై 14 ప్రభాతవార్త**

గతంలో ప్రజలు ప్రభుత్వ సర్టిఫికేట్ కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంతో ఏ విధమైన సర్టిఫికేట్లు అయినా ఏ ఇబ్బంది లేకుండా ప్రజలు పొంది ఆనందంగా ఉన్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం శివాలయం రోడ్‌లో ఉన్న కోదండరామ ధర్మశాల కల్యాణ మండలపంలో కమీషనర్ హెచ్.శంకరరావు ఆధ్వర్యంలో 20,21,22 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ ఛైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జగనన్న నవరత్నాలకు సంబంధించి ఈ పథకం అందుకోవాలని 11 రకాల సర్టిఫికేట్లు జగనన్న సురక్ష ద్వారా అధికారులు ప్రజలు వద్దకే తీసుకెళ్ళి అందిస్తున్నారని ఇది వైసిపి ఒక్క ప్రభుత్వానికి సాధ్యమైందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ప్రజల ఆశీర్వదించాలని కోరారు. వివిధ రకాలైన సర్టిఫికేట్స్ అర్హులైన వారికి 380 సర్టిఫికేట్స్ అందించారు. వైసిపి నాయకులు గిరి. రఘు, గొర్లె, వెంకటరమణ, పిరిడి రామకృష్ణ, పిట్టా వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గొడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**పార్వతీపురం, జూలై 14 ప్రభాతవార్త**




ఈవిఎంలను భద్రపరిచి గొడౌన్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు విక్రాంత్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఈవిఎం యంత్రాల స్థితని పరిశీలించారు. గొడౌన్ దగ్గరలో పోలీసు బందోబస్తును, పరిసరాలను, గొడౌన్ లోపల సీలింగ్, గోడలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తవల ఏర్పడిన జిల్లాలో త్వరగా జరగబోయే సాధారణ ఎన్నికలను పకడ ్బందిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ ్బందులు రాకూడదని ముందుగానే ఈవిఎం యంత్రాలను సిద్దం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.హేమలత, తహశీల్దార్ శివన్నారాయణ, జిల్లా అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# చోడీ పంట విస్తీర్ణం పెంచాలి

## ఏడిఎ మహరాజన్



**గజపతినగరం, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలో చోడీ పంట విస్తీర్ణం పెంచాలని గజపతినగరం వ్యవసాయ సంయుక్త సంచాలకులు కె.మహరాజన్ అన్నారు. శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక ఆర్.బి.కె కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చోడి పంట ఎంతో లాభదాయకంగా ఉందన్నారు. చోటి పంట వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వరి లాగానే చోటి పంటను కూడా రైతుభరోసా కేంద్రాల ద్వారా ఎంఎస్పీ ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయ సలహ మంలి ఛైర్మన్ సామంతుల పైడిరాజు మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో రైతులకు ఇబ ్బందులు తలెత్తకుండా విత్తన సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలని అభినందించారు. రైతులకు అందించే ప్రతి పథకంపై అవగాహన కల్పిస్తూ ప్రతి పథకం రైతుకు అందేలా కృషి చేయాలన్నారు. అనంతరం రైతులకు సోడి చిరు సంచులు, కంది విత్తనాల చిరు సంచుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ వైద్యులు డాక్టర్ వెంకటరమణ, సూపరింటెండెంట్ సుదర్శన్, మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష ధ్యేయం

**వేపాడ, జూలై 14 ప్రభాతవార్త**



దశాబ్దాల కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరించడమే ప్రదాన ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. వేపాడ మండలంలోని నీలకంఠరాజపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం మండల తహశీల్దార్ కె.ప్రసన్నకుమార్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సురక్ష కార్యయంలో 11 రకాల సేవలను ప్రజలు ఉపయోగించుకోవచ్చునన్నారు. నీలకంఠరాజపురం గ్రామంలో పలుశాఖలకు సంబంధించి 104 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణ పరిపాలన అందించుటకు గాను సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా డీసీసీబీ ఛైర్మన్ వేచలపు మాట్లాడుతూ మునుపెన్నడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా జగన్మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రామారాజ్యం లాంటి పాలన అందిస్తున్నారన్నారు. ప్రజలు జగనన్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో కొత్త పెన్షన్లు మంజూరు కాగా ఆగస్టులో పంపిణీ చేయడం జరుగుతుందని డీసీసీబీ ఛైర్మన్ తెలిపారు. ఎ.ఎం.సి ఛైర్మన్ మూకల కస్తూరి మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటి నుంచో అతి పెద్ద సమస్యగా ఉన్న రేషన్ కార్డుల సమస్య జగనన్న దయల వల్ల జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారమైదన్నారు. చిన గుడిపాల సర్పంచ భోజంకి రామునాయుడు మాట్లాడుతూ జగనన్న సురక్షలో భాగంగా 11 సర్వీసులలో పట్టాదారు పుస్తకాలు ముటేషన్ సంబంధించి 2, ప్యామిలీ మెంర్ సర్టిఫికేట్లు 2, సమస్య పరిష్కారం కాలేదని తెలుపగా వెంటనే తహశీల్దార్ కలుగుజేసుకుని సాయంత్రకల్లా సమస్యని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని నల్లబిల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి, కూర్మనాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురి ధృవపత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీఅధ్యక్షుడు ముమ్మూలూరి జగ్గబాబు, గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కంటి పల్లి పెదనాయుడు, జెసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, వేచలపు ఈశ్వరావు, నల్లబిల్లి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సూర్యకుమారి, మురళి, చిరంజీవి, ఆర్.ఐ రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు సంధ్య, శ్వేత, అప్పలనాయుడు, సచివాలయ సిబ ్బంది గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యానోఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**గజపతిగరం, జూలై 14 ప్రభాతవార్త :**

టీడీపీ పార్టీ జాతీయ అద్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యాన్‌ఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం గజపతినగరం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రుంకాన అరుణ, టీడీపీ నేతలు లెంక సత్యనారాయణ, మజ్జి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే

## అడిగిన తక్షణమే జగనన్న సురక్షతో పత్రాలు



బొబ్బిలి జూలై14ప్రభాతవార్త

ప్రజలు అడిగినతక్షణమే జగనన్న సురక్షాతో పత్రాలు అందజేయడం జరుగుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయడు అన్నారు. శుక్రవారం పురపాలక పరిదిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో బాగంగాఆయా సచివాలయాల పరిధిలోఉన్న వార్డులలో ప్రజల అవసరాలుగుర్తించి వారికి కావలసిన దృవ పత్రాలను ప్రభుత్వ అధికార్లు వాంటీర్లు సర్వేచేపట్టారు. నేడు వారుకుఅవసరమైన ధృవపత్రాలు ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు,బుడా ప్రతినిధి ఇంటిగోపాలరావు, వార్డు కౌన్సిలర్ తెంటుపార్వతి,బొత్స రమణమ్మ, మున్సిపల్ కమీనర్ ఎస్ శ్రీనివాసరావు, జేయేసి కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బంద్ పాటిస్తున్న కళాశాల సిబ్బంది

## డిగ్రీ కళాశాల బంద్ విజయవంతం



బొబ్బిలి జూలై14ప్రభాతవార్త

డిగ్రీ కళాశాల బందు విజయవంతంగా నిర్వహించామని ప్రవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యం తెలిపారు. ఎపిహెచ్ఆర్ఎంసి కు చెల్లించవలసిన ఫ్రోసెసింగ్ ఫీజు సకాలంలో చెల్లించలేని కాలేజిలు అపరాధ రుసుముతో ఒక్కో కోర్సుకు 75వేలరూపాయులు కటించికొని నేడు జిఓ నెంబర్22లో చేర్పించక పోవడం పై నిరశిస్తు ఆర్డిఓ కార్యాలయం ముందు ప్రవేటు యాజమాన్య ప్రతినిదులు ధర్నాచేసారు. ఈధర్నాలో అన్నిప్రవేటు డిగ్రీ కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్డిఓకు వినతి పత్రం అందజేసారు.

# పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

విజయనగరం, కార్పొరేషన్, జూలై 14 ప్రభాతవార్త



పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు మరోసారి గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందని గ్రంథాలయ ఉద్యమకర్త నారాయణ వేణు అన్నారు. ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరువాత పిల్లల్లో పుస్తక పఠనం తగ్గుతోందన్నారు. దీనివల్ల విషయ పరిజ్ఞానం తగ్గిపోయి యంత్రీకంగా మనుషులు తయారవుతున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సామాజిక అంశాలను తెలుసుకోకుండా మానసిక పరిపక్వత ఏర్పడటం సాధ్యం కాదన్నారు. వీటిన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మేధావులు సిద్ధపడుతున్నారని వేణు చెప్పారు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు విజయవాడలో ఈ నెల 16వ తేదీన గ్రంథాలయ మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. గురజాడ స్వగృహంలో మీడియా సమావేశంలో మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుమాట్లాడుతూ సామాజిక ఉద్యమంగా గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టాలని భావిస్తున్నామని, ఈ నెల 16న జరిగే మహాసభలో భవిష్యత్‌లో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ పరిరక్షణ నాయకుడు, న్యాయవాది ఎస్.ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎం రాజు, రచయిత జి.ఎస్.చలం, సామాజిక కార్యకర్త రవూఫ్, దయానిధి, జగన్నాథస్వామి, సీనియర్ పాత్రికేయులు వి.ఎం.కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజు చెరువు ఆక్రమణ



దత్తిరాజేరు, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని సర్వే నెంర్ 38లో రాజ చెరువును కొంతమంది రైతులు ఆక్రమిస్తున్నారని వైసిపి నాయకులు సుమల వెంకటప్పలనాయుడు చెరువు కింద ఉన్న రైతులు స్థానిక విలేకర్లకు తెలిపారు. చెరువు కింద సుమారు 200 మంది రైతులు వరిపంట, ఇతర పంటలను సాగు చేసుకుని బతుకుతున్నారు. వర్షాధారం తప్ప ఎటువంటి ఆధారం లేదని మాకు చేరువే ఆధారం అని రైతులంటున్నారు. ఆ చెరువు లేకపోతే ఎప్పుడు మాకు పంటలు, పండవని ఎప్పుడు కరువు ఉంటుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు కింద సుమారు 150 ఎకరాలు రైతులకు నష్టమే జరుగుతుందని ఇప్పటికైనా, రెవెన్యూ అధికారులు స్పందించి 32 ఎకరాలు చెరువును సరర్వే చేసి ఆక్రమణ గురైన రైతులు తొలగించి మాకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# బకాయి జీతాలు చెల్లించాలి

రామభద్రపురం, జూలై 14 ప్రభాతవార్త



మండలంలోని ఆరికతోట గ్రామంలో గ్రీన్ అంబాసిడర్‌గా పని చేస్తున్న మామిడి గౌరి చనిపోవడానికి ప్రభుత్వమే కారణం కాబట్టి జిల్లాలో ఉన్న గ్రీన్ అంబాసిడర్స్ అందరికీ బకాయి జీతాలు ఇవ్వాలని కోరూతూ విజయనగరం జిల్లాని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్స్ 10–14 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇవ్వకుండా వెట్టి చాకిరి ప్రభుత్వం చేయించుకుంటుందన్నారు. ఈ ర్యాలీలో పలువురు పాల్గొన్నారు.

# అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేయాలి

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు



లక్కవరపకోట, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని అభివృద్ధి అనుకున్న రీతిలో జరగాలంటే నాయకులు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శుక్రవారం ఎల్.కోట మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపిడిఓ జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాల్గొని అధికారులకు నాయకులు కలిసి పని చేస్తూ అభివృద్ధి పథంలో గ్రామాలను నడపించాలని సూచించారు. ఈ సమావేశంలో గత సమావేశంలోని తీర్మానాలను ఎన్ని పనులు పూర్తి చేసింది ఎంపిడిఓ సభకు వివరించారు. రేగ ఎంపిటిసి బొడ్డు గణపెంప రేగలో రెండో అంగన్వాడీ కేంద్రం అవసరం గురించి సభకు వివరించారు. చందులూరు ఎంపిటిసి యడ్ల కిశోర్ రొంగలి వాని పాలెం ప్రాథమిక పాఠశాల మూసివేతకు అక్కడి ఉపాధ్యాయులు నిర్లక్ష్యమే కారణమని సభకు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల ఎంపిటిసి సర్పంచ్‌లు ఆయా గ్రామాల సమస్యలు దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు శాఖలవారీగా తమ నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆవాల శ్యామల శ్రీను రాజు, ఎంపిటిసి సర్పంచ్‌లు అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన మానవతావాది

దత్తిరాజేరు, జూలై 14 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపిల్లి జాతీయ రహదారి వద్ద లారీ ఢీ కొని నా భర్త నారాయణరావు మృతి చెందాడు. మృతునికి భార్య సన్యసమ్మ ఇద్దరు పిల్లలు కరుణ, ఝాన్సీలు ఉన్నారు. నా భర్త ప్రమాదంలో మరణించగా ఆయన నేత్రాలను, ఇంకోకరికి ఇస్తే ఆయన ఆత్మకు శాంతి కలుగుతాదని మానవత్వాన్ని చూపించింది సన్యాసమ్మ ఈ రోజు వైజాగ్ కేజీహెచ్కుఉ వెళ్ళి ఇంకోకరికి నేత్రాలను దానం చేసింది ఆమె వెంట గ్రామ పెద్దలు ఈశ్వరరావుకుమార్ నాయుడు సత్యం ఉన్నారు.

# ట్రిపుల్ ఐటిలో నలుగురు విద్యార్థినులకు సీట్లు

గరివిడి, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని నలుగురు బాలికల ట్రిపుల్ ఐటిలో ప్రవేశాలు లభించాయి. టైన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంత విద్యార్థినులైన నలుగురికి ట్రిపుల్ ఐటిలో సీట్లు లభించడం పట్ల ఆ విద్యార్థినులకు అబినందనలు వెల్లివెత్తాయి. పాఠశాలల బోధకులు, మండల విద్యాశాఖాధికారులు, పాలకులు విద్యార్థుల తల్లిదండ్రుల అభినందించారు. మండలంలని కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాలను చెందిన బూర్లె వాణికి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో సీటు లభించింది. తోండ్రంగి ఉన్నత పాఠశాలకు చెందిన లెంక ప్రసన్న, కెజిబివికి చెందిన కొత్తవలస సునీత, ఎస్.ప్రసన్నలకు నూజివడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిల్లో సీట్లు లభించాయి. ట్రిపుల్ ఐటిలో సీట్లు పొందిన విద్యార్థులకు ఎంఇఓ పి.రామారావు, ఎంఇఓ 2 దుర్గాసి అప్పన్న ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, కెజిబివి ప్రత్యేక అధికారి శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాన్ని తయారు చేసుకోవచ్చు

వీరఘట్టం, జూలై 14 ప్రభాతవార్త



పంటలోనే మూడు దఫాలుగా కేలీలను తీయడం వలన మంచి నాణ్యమైన విత్తనాన్ని తయారు చేసుకోవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా రిసోర్స్ కోఆర్డినేటర్ ఎడిఎ ఆర్.శ్రీనివాస్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలం ఎస్.నర్సిపురం గ్రామంలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ పథకంలో 25 మంది రైతులకు 50శాతం రాయితీతో ఆర్‌జిఎల్ 2537 ఫౌండేషన్ సీడ్ ఇవ్వడం జరిగిందని విత్తన ఉత్పత్తికి సంబంధించి నారుమడిలో యాజమాన్యం నుంచి విత్తనం ఉత్పత్తి చేసే వరకు మెళకువలను నేర్చుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఫౌండేషన్ సీడ్ నుంచి సర్టిఫైడ్ సీడ్ తయారు చేసుకుని మనమే విత్తనాలను గ్రామాల్లో పంచుకోవచ్చని తెలిపారు. పంట సాగు చేసే ముందు పచ్చిరొట్ట వాడటం వలన మంచి దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. నారుమడులు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ ఏడిఎ బి.శారద, పాలకొండ ఎడిఎ కె.రత్నకుమారి, సైంటిస్ట్ డాక్టర్ లక్ష్మణరావు, స్థానిక మండల వ్యవసాయాధికారి జక్కువ సౌజన్య, ఎఈఓ బి.కృష్ణకాంత్ రైతులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో అధికారులు విఫలం

## ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు

వీరఘట్టం, జూలై 14 ప్రభాతవార్త



ఈ ఏడాది రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎంపీపీ డి.వెంకటరమణనాయుడు వ్యవసాయ అధికారులకు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ అధికారులు తప్పిదం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందని, అలా కాకుండా ముందస్తుగా అధికారులు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఏ విధమైన సమావేశాలు అయినప్పుడు విషయాలను గ్రామస్థాయిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సమాచారం అందించాలన్నారు. మీ నిర్లక్ష్యం వల్ల మాకు ప్రశ్నించవల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విపత్తుల వలన వైకాపా ప్రభుత్వంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించామని గత ప్రభుత్వంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని నష్టం లేని వారికి పరిహారం అందించినట్లు ఆయన అధికారులకు సూచించారు. అలా మీరు తప్పిదాలు చేయవద్దని ఉన్నది ఉన్నట్లుగా పంట నష్టాలను పరిశీలించి రైతులకు పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కర్రి లీలాప్రసాదరావు మాట్లాడుతూ వర్షాభావం పరిస్థితి వలన విత్తనాలు మొలకెత్తకపోవడంతో తేలికపాటి విత్తనాలు తెప్పించి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి జక్కువ సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా రిసోర్స్ ఏడిఎలు శ్రీనివాస్, శారద, పాలకొండ ఎడిఎ కె.రత్నకుమారి, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఉమామహేశ్వరరావు, ఎంపిడిఓ జి.జయంతి ప్రసాద్, గ్రామీణ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు బాసటగా...



గజతినగరం, జూలై 14 ప్రభాతవార్త

ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించి బాసటగా నిలుస్తుందని విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సహకారంతో మెగా జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లాన పాల్గొని మాట్లాడుతూ గతంఓల ఏ ప్రభుత్వాలు కూడా నిరుద్యోగ యువత కోసం ఆలోచించిన విధంగా తమ ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళుతుందన్నారు. అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ప్రతి యేటా మెగా జాబ్ మేళాను నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తుందన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఒక నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దీని ద్వారా ఉచిత శిక్షణ యువతకు కల్పించి ఉద్యోగ అవకాశాలు పెంపొందిస్తుందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళా నిరుద్యోగ యువతకు మంచి సదవకాశం అన్నారు. నైపుణ్యం ఉన్న యువతకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయన్నారు. ఈ జాబ్‌మేళా ద్వారా సుమారు 700 మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం ఆనందదాయకమన్నారు. అనంతరం జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులకు 16 కంపెనీలు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి శాఖాధికారులు, వైఎస్సార్‌సిపి మండలాధ్యఓఉడు బూడి వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధ్, పురిటిపెంట ఎంపిటిసిలు రేగలత, మండల సూర్యకళ, ఉప సర్పంచ్ మండల సురేష్, రేగ సురేష్ పాల్గొన్నారు.

# 11 మంది ట్రిపుల్ ఐటి విద్యార్థులకు సన్మానం



హిరమండలం, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంనకు గాను 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించిన 11 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులు మండల విద్యాశాఖాధికారి కిలారి రాంబాబు, హిరమండలం జిహెచ్ స్కూల్‌లో శుక్రవారం సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కిలారి రాంబాబు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాదు అని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు అందిస్తున్నారని బ్యాగ్‌లు, పుస్తకాలు, బూట్లు, అమ్మఒడి ఇలా ఎన్నో ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికే ట్రిపుల్ ఐటీ సీట్లు కూడా వస్తున్నాయని ఈ ఏడాది అధికమొత్తంలో 11 మంది సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందని ఉపాధ్యాయులను విద్యార్థులను ఈసందర్భంగా ఎంఇఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బి.మురళీమోహన్, కెజిబివి ఎస్ఓ ఎస్.కృష్ణవేణి, హిరమండలం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు, తంప స్కూల్ హెచ్ఎం వై.రామారావు, చైర్మన్ గొర్లె కృష్ణవేణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీకు అపూర్వ ఆదరణ

కంచిలి, జూలై 14 ప్రభాతవార్త



భవిష్యత్తుకు గ్యారెంటీ పథకానికి అపూర్ణ ఆదరణ లభిస్తుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు మహాశక్తి పేరిట వాహనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఒక్కొక్క కుటుంబానికి అన్నదాత ద్వారా 20వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా 36వేలు, తల్లికి వందనం ద్వారా 30వేలు, యువగళం నిధి ద్వారా 36వేలు ఇలా ఒక్కొక్క కుటుంబానికి లక్షా 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలెండర్లు, స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత కొళాయి ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఎంఎస్‌పల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటనకు మహిళలు ప్రజలు భారీగా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బిసి కార్యదర్శి కొండ శంకర్‌రెడ్డి, ఎంఎస్‌పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్‌పాడి, కొత్తకోట శ్రీకాంత్, బుడ్డెపు శ్రీరాములు, బుడ్డెపు భాస్కరరావు, వాసాల రమేష్, పైల సూర్యనారాయణరెడ్డి, వంశీతో పాటు మండల నాయకులు బంగారు కురయ్య, మాదిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

కురుపాం, జూలై 14 ప్రభాతవార్త

కురుపాం నుంచి ఒడిసాకు తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం కురుపాం మండల మూలిగూడ కూడలి వద్ద అక్రమంగా రెండో ఆటోలతో రవాణా చేసుత్న్న 40 బస్తాలలో రెండు వేల కేజీల పిడిఎస బియ్యంను పట్టుకున్నారు. విజిలెన్స్ అధికారులతో పాటు డిప్యూటీ తహాశీల్దార్ రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలు మార్చండి



ఇచ్ఛాపురం, జూలై 14 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 22 వార్డు బలరాంపేటలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ కోరారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో స్తంభం పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో విద్యుత్ ప్రమాదం గురయ్యే అవకాశం ఉందని సిమెంట్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరారు.

# నిరుపేద కుటుంబానికి వితరణ



ఇచ్ఛాపురం, జూలై 14 ప్రభాతవార్త

మండలం భిర్లంగి తోటూరు గ్రామానికి చెందిన ఇటుకలబట్టీలో పని చేసే నిరుపేద కుటుంబాలకు బెల్లువడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థికసహాయం చేసింది. 50కిలోల బియ్యం వారం రోజులకు సరిపడే కూరగాయలు, నూనె, ఇతర కిరాణాసామాగ్రి మరియు 3వేల రూపాయల నగదును అందజేశారు. వీరికి ఆధార్‌కార్డు, రైస్‌కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉండడంతో వలంటీర్ల సహాయంతో సచివాలయం ద్వారా ఆధార్‌కార్డులు ఏర్పాటు చేసి మ్యాపింగ్ చేయించి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు.

# పీజీసెట్‌లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ర్యాంకులు



ఇచ్ఛాపురం, జూలై 14 ప్రభాతవార్త

విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలో నిర్వహించిన పీజీసెట్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించారు. రక్షికుమారి పండా 206 ర్యాంకు సాధించారు. దల్లి భవానీ 418 ర్యాంకు సాధించారు. పొన్నంగి శివాజీ 36వ ర్యాంకు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడీ, అధ్యాపకులు శివకుమార్, దేవరాజు, గణపతి, సీతమ్మ, రామకృష్ణ జెన్నా, సంతోష్‌కుమార్ తదితరులు అభినందించారు.

# బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఇచ్ఛాపురం, జూలై 14 ప్రభాతవార్త

ఈదుపురం కంద్రవార్డు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను బదిలీపై వెళ్లడంతో సన్మానించారు. రేణుకాకుమారి గౌడో కొళిగాం పాఠశాలనకు ఎన్.విస్వాతి టెక్కలి పాఠశాలకు ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన శ్రీనివాస్ పూండి కొళిగాంనకు బదిలీపై వెళ్లారు. వీరిని హెచ్ఎం బి.రామారావు, ఎస్ఎంసి చైర్మన్ గౌరవ్ హరిబెహర,రామచంద్ర బెహర, భాస్కర్‌పాడి, సురేష్‌పాడి, గీతాంజలి మహర్ణ, సబితకుమారి పట్నాయక్, తదితరులు ఘనంగా సన్మానించారు.

# గంటల తరబడి రోడ్డు చుట్టూ తిరిగిన ఎలుగుబంటి

మందస, జూలై 14 ప్రభాతవార్త



మండలంలో లోహరిబంద పంచాయతీలో యశోదనగర్ మెట్టవద్ద గల రోడ్డు చుట్టూ ఎలుగుబంటి చక్కర్లు కొడుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తోంది. ఈ విషయాన్ని ప్రజలు అటవీశాఖ అధికారులకు తెలియజేయగా డిఎఫ్ఓ నిషాకుమారి సంఘటన స్థలానికి చేరుకుని ఎందుకిలా జరుగుతుందని క్రమంగా వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. డిఎఫ్ఓ నిషాకుమారితో పాటు మిగతా అధికారులు మురళీకృష్ణనాయుడు, రాజశేఖర్, మందస రాము సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# కోడి గుడ్డా... పక్షి గుడ్డా

## ఆశ్చర్యపోయిన దేవదాసురెడ్డి



కంచిలి, జూలై 14 ప్రభాతవార్త

కంచిలి పంచాయతీ మఠం కంచిలిలో గల అంగన్వాడీ సెంటర్‌లో పంపిణీ అయిన కోడిగుడ్లను చూసి ఆశ్చర్యపోయారు. ఇది కోడిగుడ్డా, పక్షి గుడ్డా అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న గుడ్లలో నాణ్యత లేకపోవడంతో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలకు ఇలానే గుడ్లు పంపిణీ చేస్తారా అని ప్రశ్నించారు. అలాగే మండలంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపర్చుకోవాలని సంబంధిత శాఖా అధికారులు పర్యవేక్షణ కరువైందని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సరుకుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. వెంటనే అధికారులు తిన్న గుడ్లను వెంటనే తిరిగి పట్టుకుపోయి నాణ్యమైన పెద్ద గుడ్లు పంపిణీ చేయాలని కోరారు. పాలు గుడ్లు కొన్ని చోట్ల మార్కెట్‌కు తరులుతుందని తన దృష్టికి వచ్చిందని ఇటువంటివి జరిగితే చర్యలు తప్పవని అన్నారు.

# నేడు నడుకూరులో జగనన్న సురక్ష

వీరఘట్టం, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని నడుకూరు, చిదిమి గ్రామాల్లో ఈ నెల 15 శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.జయంతి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండలస్థాయి అధికారులంతా ఉదయం 10 గంటలకు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# ఎన్‌జిఓల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

కోటబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల ఎన్‌జిఓల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా సంతబొమ్మాళి ఎంపిడిఓ కార్యాలయ ఏఓ గురువెల్లి ఉమాసుందరి, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ రికార్డు అసిస్టెంట్ ఆర్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కోటబొమ్మాళి మండల పరిషత్ జూనియర్ సహాయకులు లకినేని షన్ముఖరావు, సంయుక్త కార్యదర్శిగా బోరుభద్ర జెడ్పీహెచ్ఎస్ జూనియర్ సహాయకులు బి.కమలకుమారి, కోశాధికారిగా కోటబొమ్మాళి జెడ్పీహెచ్ఎస్ బాలికల రికార్డు అసిస్టెంట్ ఎం.భారతి, జిల్లా కౌన్సిలర్లుగా కోటబొమ్మాళి మండల పరిషత్ సీనియర్ సహాయకులు వి.వెంకటరావు, కోటబొమ్మాళి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ సీనియర్ సహాయకులు టివి.నీలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా నరసన్నపేట ఆర్‌డబ్ల్యుఎస్ సీనియర్ సహాయకులు ఎస్.శాంతారావు, పలాస పంచాయతీరాజ్ సీనియర్ సహాయకులు ఎల్.శ్రీనివాసరావులు వ్యహరించారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు ఎన్‌జిఓలు హర్షం వ్యక్తం చేశారు.

# వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి..



'చావు కూడ ఆపెళ్లిలాంటిదే బ్రదర్'.. అని పాడుకున్నంత ఈజీకాదు జీవితపు అంతమఘట్టం. ఈ భూమ్మీద నుంచి గౌరవప్రదంగా నిష్క్రమించాలనే ఉంటుంది. ఎవరికైనా. కానీ అనాథల మాటేంటి? అయినవాళ్ల ఆదరణలేని అభాగ్యుల సంగతేంటి? అలాంటి వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి సగౌరవంగా సాగనంపుతున్నారు వర్షవర్మ.. మానవతకు నిలువెత్తు రూపం లాంటి ఓ సేవామూర్తి స్ఫూర్తి తెలుసుకుందాం..

కొవిడ్ రెడో దశ. నా ప్రాణ స్నేహితురాలు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందై ఆసుపత్రిలో చనిపోయింది. ఇంటికి తీసుకెళదామంటే సాయంత్రం వరకు అంబులెన్స్ దొరకలేదు. కొందరు బయపడితే.. ఇంకొందరు చాలా పెద్దమొత్తం డబ్బులు అడిగారు. చివరకు 4 కి.మీ. దూరంలోని ఇంటికి తీసుకెళ్లడానికి రూ. 25వేలు ఇవ్వాల్సొచ్చింది. మేమంటే ఎలాగోలా చెల్లించాం. ఆసుపత్రి ఖర్చుతో చితికిపోయిన వారికిది అదనపు భారమేగా అనిపించింది. ఇలాంటి వాళ్లకి సాయపడాలని అద్దెకు వాహనాన్ని తీసుకొని అంబులెన్స్, శవాలు తీసుకెళ్లే వాహనాలు ఏర్పాటు చేశా' అంటారు 44 ఏళ్ల వర్ష. ఈవిడది లఖ్‌నవూ. చావు భయంతో సొంతవాళ్ల దేహాలను ఆసుపత్రుల్లో, రోడ్ల పక్కన వదిలేస్తున్న సంఘటనలు చూశాక వాళ్ల దహన కార్యక్రమాలూ ఆవిడే చూసుకోవడం మొదలుపెట్టారు. 'తొలి దహన కార్యక్రమం తర్వాత కొద్దిరోజులు అన్నం సహిచలేదు. నిద్ర కరవైంది. నిజానికి డాక్టర్ అవ్వాలనుకున్న నేను.. ఓ యాక్సిడెంట్‌లో చనిపోయిన వ్యక్తిని చూసి ఆలోచన మానుకున్నా. ఆ ట్రామా నుంచి బయటపడటానికి కొన్ని నెలలు పట్టింది. నన్ను అమ్మానాన్న ఆటలవైపు మళ్లించడానికీ అదే కారణ'మనే వర్ష జూడోలో జాతీయస్థాయి క్రీడాకారిణి, రచయిత్రి.

**ఆమె బాధ చూసి......** నిజానికి ఆమె సేవా ప్రయాణం చిన్నప్పట్నుంచే ప్రారంభమైంది. అమ్మా నాన్నల్ని చూసి 16వ ఏట నుంచే మతిస్థిమితం లేనివారు. ఇల్లులేని వృద్ధులను ఆదరించి ఆశ్రమాల్లో చేర్చడం, ఆహారం వైద్యసాయం అందివ్వడం చేసేవారు. 2015లో 'ఏక్ కోషిష్ ఐసే భీ' సేవాసంస్థని ప్రారంభించినామె. కొవిడ్ నుంచి అంతిమ సంస్కార కార్యక్రమాల్నీ దానిలో చేర్చారు. 'లఖ్‌నవూ మెడికల్ హబ్. ఎక్కడెక్కడ్నుంచో చికిత్సకు వస్తుంటారు. నయమయ్యాక అంబులెన్స్ అవసరమైనా, చనిపోయాక శరీరాన్ని తీసుకోవాలన్నా పేదవాళ్లకి తలకు మించిన భారం. అనాథలు, వైద్యపరీక్షల కోసం శరీరాలు ఇచ్చినవాళ్లు. ఎవరికైనా సరే అంతిమ యాత్ర గౌరవంగా జరగాలి. దాదాపు 5వేల అంత్యక్రియలు చేశా. వారివారి మతాలు కనుక్కొని మరీ నిర్వహిస్తా'నని ఆవిడ చదువుకు దూరమైన పేదపిల్లలను స్కూలు బాట పట్టిస్తున్నారు. కొవిడ్ సమయంలో తండ్రికి అంత్యక్రియలు చేస్తూ రోదిస్తున్న అమ్మాయిని ఊరడిస్తోంటే. 'నిన్న తమ్ముడు, ఈ రోజు నాన్న.. ఇప్పుడే అన్నయ్యా చనిపోయాడన్న వార్తొచ్చింది. అమ్మెలాగుందో తెలియదు. ఒంటరిగా మిగిలా'నని వెక్కి వెక్కి, ఏడ్చింది. కొవిడ్ తర్వాత అలాంటి ఎందరినో చూశాక ఒంటరైన పిల్లలకు ఆదారం చూపించడం, చదువు చెప్పించడం ప్రారంభించానంటారు. తన సేవలకు ఎన్నో పురస్కారాలందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ జాబితాలోనూ చోటు దక్కించుకున్నారు.

**డబ్బే కానక్కర్లేదు....** 'మొదట్లో నా సొంతడబ్బులే తర్వాత సోషల్ మీడియా సాయం తీసుకునేదాన్ని. డబ్బు రూపేణానే కాదు.. మాట, వస్తు ఇలా తోచిన రూపంలో సాయపడమనేదాన్ని. ఇతర ఎన్‌జిఓలు, ప్రభుత్వంతోనూ కలిసి నడుస్తున్నా'నసే వర్ష కౌన్సెలింగ్, గృహహింస, డ్రగ్ అడిక్షన్ వంటి ఎన్నో అంశాల్లో తోడ్పడుతున్నారు. 'మావారు ఇంజినీర్, కొవిడ్ సమయంలో నాకేమైనా అవుతుందేమోనని భయపడ్డారు. సాయానికి రమ్మన్నా 'నువ్వు కావాలంటే చావు.. మాకు చావాలని లేద'నేవారు. అప్పుడు కాస్త బాధపడేదాన్ని. కానీ మా అమ్మాయి మాత్రం నిన్ను చూస్తే గర్వంగా ఉంది అంది. ఆమాట, నా నుంచి సాయం పొందిన నిస్సహాయుల కళ్లల్లో కనిపించే ఆనందమే నాకు బలాన్నిస్తుంటాయి. వాటి ముందు ఏదైనా చిన్నదేనంటారు వర్ష. ఉత్తర్‌ప్రదేశ్‌కే పరిమితమైన సేవల్ని దేశావ్యాప్తం చేయడం ఆమె కలట. ❑

# సాంత్వననిచ్చే కలబంద !



పెరట్లో పెంచుకునే కలబంద.. సౌందర్య పోషణలో కీలకంగా పని చేస్తోంది. అందుకే ఇప్పుడు జెల్‌లూ, సబ్బులూ, షాంపూలూ.. అన్నీ దీని మేళవింపుతోనే. మరి దీన్ని మనం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకుందాం..

- కలబందలోని యాంటీ ఆక్సిడెంట్‌లూ, పోషకాలు చర్మాన్ని శుభ్రపరచడమే కాకుండా కావాల్సిన పోషణను అందిస్తాయి. ఇందుకోసం కలబంద గుజ్జులో అరచెంచా ఓట్‌మీల్, చెంచా తేనె కలిపి ముఖానికి రాసి ఆరనివ్వండి. ఆపై చల్లటి నీళ్లతో కడిగేస్తే మోము మెరిసిపోతుంది.
- వయసు మళ్లిన వారిలా ముఖంపై గీతలూ, ముడతలూ వేధిస్తోంటే..కలబంద గుజ్జులో కాస్త పెరుగు కలిపి ముఖానికి రాసేయండి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య దూరమవుతుంది.
- మొటిమలు వచ్చినా, అవి పోయాక వాటి మచ్చలు కనిపించినా.. అమ్మాయిల్లో ఆందోళన మొదలవుతుంది. వీటిని తగ్గించడంలో కలబందకు మించింది లేదంటారు సౌందర్య నిపుణులు కలబంద గుజ్జులో రెండు చుక్కల గులాబీనూనె కలిపి ముఖానికి రాయండి. దీన్ని కాసేపు అలానే వదిలేస్తే సరి. చర్మానికి పోషణ అంది ఉపశమనం కలుగుతుంది.
- . అలోవెరా జెల్ సూర్యకాంతి వల్ల కమిలి పోయిన చర్మానికి సాంత్వనను చేకూరుస్తుంది. అతినీల లోహిత కిరణాల వల్ల దెబ్బతిన్న చర్మాన్ని బాగుచేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గిస్తాయి. గాయాలు మానేలా చేస్తాయి.❑

# వర్షంలో స్టయిల్‌గా పాంచోస్..





చిటపట చినుకులను ఆనందించాలి. తడవకుండా మెరిసిపోవాలి. కొత్తగా ఉండాలి. స్టయిల్‌గా కనిపించాలి. మబ్బు పట్టిన సమయమైనా ముసురు పట్టిన రోజులైనా డ్రెస్‌కు అడ్రెస్‌గా ఉంటూ టెన్షన్ ఫ్రీగా గడిపేయాలనుకునేవారికి డిజైనర్ వాటర్ ప్రూఫ్ పాంచోస్ రెడీ టూ వేర్‌గా ఆకట్టుకుంటున్నాయి.







## చెలి చిట్కా

బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది

# ఆరోగ్య భాగ్యం


# చెవి నుండి చీము కారడం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

చెవి నుండి బైటికి వచ్చే ఏదైనా స్రావాన్ని 'ఓటోరియా' లేదా 'ఇయర్ డిస్‌ఛార్జ్' అంటారు. ఇది 17% పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది బాలికల కన్నా బాలురుల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

**కారణాలు :** స్ట్రెప్టోకాకస్ న్యూమోనియా, హెచ్ ఇన్‌ఫ్లుయెంజా మీజిల్స్ వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎక్కువగా మధ్యచెవి ఇన్ఫెక్ట్ అయి స్రావాలు వస్తాయి. చిన్నప్పుడు తల్లిదండ్రుల్లో ఈ చెవి సమస్య ఉన్నప్పుడు పెద్దయ్యాక వారి పిల్లలకు వచ్చే ఆస్కారం ఎక్కువ. అపరిశుభ్రత, జనసమర్థ్యమునాన మురికి వాడల్లో నివసించే పిల్లలు, బాటిల్‌లో పాలు త్రాగే పిల్లలో , పొగ త్రాగేవారి పిల్లల్లో క్రానిక్‌గా, తీవ్రంగా ఈ సమస్య ఉంటుంది. పసిపిల్లలకు వస్తే వ్యాధి తీవ్రత ఎక్కువ రోజులుండడం కాకుండా తిరగబెట్టే అవకాశం అధికమే. ఇది వానకాలంలో, చలికాలంలో ఎక్కువగా, తరుచుగా వస్తుంది. జలుబు చేసినపుడు నీటిలో మునగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్ వంటి సూక్ష్మ జీవులు యుస్టేషియన్ ట్యూబ్ ద్వారా గొంతు నుంచి చెవిలోకి ప్రవేశించే అవకాశం ఉండి చెవిలోని ఇయర్ డ్రమ్ వెనుక ఉన్న చిన్న స్థలంలో నీరు, చీము చేరి నిండిపోవడంతో ఇయర్ డ్రమ్‌పై ప్రెషర్ పెరిగి నొప్పి, చీము కారడం ఉంటుంది. కర్ణభేరి పగిలినపుడు, కర్ణభేరికి రంధ్రం పడినపుడు వెలుపలి చెవికి ఫంగల్ ఇన్ఫెక్షన్‌స వచ్చినప్పుడు, పుర్రె ఎముకలు ఫ్రాక్చర్ అయినపుడు, గ్రహణం మొర్రివంటి పుట్టుకలో అంగవైకల్యం ఉన్న పిల్లల్లో, స్విమ్మర్స్ ఇయర్ ఉన్న, కోలీస్టయటోమా, కేన్సర్ ట్యూమర్స్, మాలిగ్నెంట్ ఎక్స్‌టర్నల్ ఓటైటిస్ ఉన్నప్పుడు చెవి నుండి స్రావాలు కారుతుంటాయి.



**రకాలు :** ఒక చెవి లేదా రెండు చెవుల నుండి స్రావాలు కన్పించవచ్చు సాధారణంగా 5 రకాల స్రావాలు చెవిలో కన్పిస్తాయి.

**1. చెవి గుబిలి :** ఇది చెవిలో సహజ సిద్ధంగా ఉత్పత్తి అయ్యే ద్రవం. ఇది తెలుపు, పసుపు, గోధుమ రంగులో చెవిని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడానికి, ఇన్ఫెక్షన్ నుండి రక్షించడానికి చెవుల్లోని సెరూమిన్ గ్రంథులుత్పత్తి చేస్తాయి. ఇవి ఈత కొట్టేటప్పుడు, తలస్నానం చేసినప్పుడు, నీటిలో మునిగినప్పుడు, చెవిలో నీళ్ళు పోయినప్పుడబు కారుతున్నట్లు ఉంటుంది.

**2. నీళ్ల వంటి ద్రవం..** ఈతకొట్టడం, తలస్నానం చేయడం, నదులు, తీర్థాలు, జలపాతాల్లో మునగడం వల్ల, వర్షాకాలంలో తడవడం వల్ల చెవిలోకి నీళ్ళు పోతాయి. వెలుపలి, మధ్య చెవి నుండి తడిగా ఉంటుంది. ఒక్కోసారి చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు, దెబ్బలు, ఆక్సిడెంట్స్ వల్ల కూడా చెవి నుండి క్లియర్ ఫ్లూయిడ్ వస్తుంది. మధ్య చెవిలోకి పోయిన ద్రవం ఇన్ఫెక్షన్ కలిగించి చీముగా మారుతుంది.

**3. రక్తం :** చెవిలో పిన్నులు పెట్టి త్రిప్పడం వల్ల గీరుకుపోవడం వల్ల, కర్ణభేరి పగలడం వల్ల, చెవి ఇన్ఫెక్షన్స్ వల్ల, చెవి దగ్గరగా పేలుడు, టపాకాయలు వంటి భారీ శబ్దాలు, లేడ్ స్పీకర్ శబ్దాలు, అరుపులు, చెవి మీద కొట్టినా, చెవిలో సెగ్గడ్డలున్నా, క్రింది పడినా, ఆక్సిడెంట్స్, తలకు గాయాలు, ఫ్రాక్చర్స్ అయినా, గాలి ప్రెషర్ వల్ల కూడా చెవి నుంచి రక్తం వస్తుంది.

**4. చీము :** మధ్య చెవి ఇన్ఫెక్షన్స్, జలుబు, ఫ్లూ, టాన్సిలైటిస్ మస్టాయిడైటిస్, చీము గడ్డలు, న్యూమోనియా, గొంతు నొప్పి, గవద బిళ్లలవాపు, డిప్తీరియా వంటి వ్యాధుల వల్ల చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్న ప్పుడు చెవి నుండి చిక్కగా చీము కారడంతో పాటు నొప్పి, జ్వరం, వికారం, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి.

**5 మ్యూకస్:** స్కూబాడ్రైవింగ్, ఎక్కువగా ఈతకొట్టే పిల్లలు, ఎగ్జిమా, సోరియాసిస్, ఎలర్జీ, ల్యూపస్, డెర్మటైటిస్ వంటి చర్మవ్యాధులున్నప్పుడు, చెవిలో నీళ్లు పోయినప్పుడు జలుబు, అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు జిగురు వంటి మ్యూకస్ స్రావం కన్పిస్తుంది. ❑

# సొరకాయ దోశ..



**కావలసినవి :** మీడియం సైజు సొరకాయ- ఒకటి, బియ్యప్పిండి- ఒకటిన్నర కప్పు, బొంబాయి రవ్వ-అరకప్పు, ఉప్పు-రుచికి సరిపడా, నీళ్లు-నాలుగు కప్పులు, ఉల్లిపాయ-ఒకటి (సన్నగా తరగాలి), పచ్చిమిర్చి-రెండు (సన్నఆ తరగాలి), జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-రెండు టేబుల్ స్పూన్లు, ఆయిల్-దోశ వేయించడానికి సరిపడా.

**తయారీ ...**
- ముందుగా సొరకాయ తొక్క తీసి శుభ్రంగా కడగాలి, తరువాత గింజలు తీసేసి ముక్కలుగా తరగాలి.
- ముక్కలను మెత్తగా పేస్టులా చేసుకోవాలి.
- ఈ పేస్టుని ఒక పెద్దగిన్నెలో వేసి బియ్యప్పిండి, బొంబాయి రవ్వ, రుచికిసరి పడా ఉప్పు, నాలుగు కప్పుల నీళ్లపోసి బాగా కలపాలి.
- ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర, జీలకర్ర వేసికలిపి ఇరవై నిమిషాల పాటు పక్కన పెట్టాలి.
- తరువాత వేడెక్కిన పెనం మీద కొద్దిగా ఆయిల్ చల్లుకుని దోశలా పోసుకోవాలి. దోశను రెండువైపనుల క్రిస్పీగా కాల్చితే సొరకాయ దోశ రెడీ. ❑

# ఆత్మవిశ్వాసాన్ని వీడొద్దు..



**అధికారులు, సహోద్యోగులు,** క్లైంట్స్ నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ కొన్నిసార్లు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. అప్పటివరకు పడిన కష్టమంతా ఆవిరి అయినట్లు అనిపిస్తుంది. ఇటువంటి విమర్శలొచ్చినప్పుడు పరిస్థితిని సవాలుగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. ధైర్యంగా ముందడుగు వేయాలని సూచిస్తున్నారు. నెగెటివ్ ఫీడ్‌బ్యాక్‌తో ఆత్మ విశ్వాసం తగ్గే అవకాశం ఎక్కువ. మన నైపుణ్యాలపై దాడి చేసినట్లు అనిపిస్తుంది. అయితే అన్ని రకాల ఫీడ్‌బ్యాక్ కుంగుబాటుకు గురిచేయదు. కొన్ని నిర్మాణాత్మక విమర్శలు మనల్ని మనం మరింత అభివృద్ధి చేసుకోవడానికి కూడా ఉపయోగపడతాయి. ప్రొఫెషనల్ కెరియర్‌లో ఇటువంటి విమర్శలుంటేనే నైపుణ్యాలను మరింత మెరుగుపరుచు కోవచ్చు. ఏయే చోట్ల లేదా ఎటువంటి సందర్భాల్లో వెనకబడ్డామో ఈ విమర్శలద్వారా తెలుసుకోవచ్చు. వాటి నుంచి బయటపడే విధానాలనూ గుర్తించగలిగితే ఎదుగుదలకు సాయపడతాయి.

**నిశ్శబ్దంగా..** విమర్శలొచ్చినప్పుడు ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించాలి. ప్రతి స్పందనను వారెదుట ప్రదర్శించకూడదు. తాత్కాలిక ఎమోషన్స్‌కు ప్రాధాన్యతనిస్తే ఆఫీస్‌లో ప్రొఫెషనల్ రిలేషన్స్ దెబ్బ తింటాయి. ఎదుటివారితో కమ్యూనికేషన్ దూరమవుతుంది. అవతలి వారు తమ విమర్శలను ఏ స్థాయిలో చెప్పినా వాటిని పూర్తిగా వినడం మంచిది. ఒంటరిగా ఉన్నప్పుడు తిరిగి జ్ఞాపకం తెచ్చుకొని సమీక్షించుకోవడం నేర్చుకోవాలి. ఇలా చేసినప్పుడు మనసు ఉద్వేగం చెందదు. చేయాల్సిన పనిపైన ఏకాగ్రత పోదు.

**వివరణ...** విమర్శ ఎదురవగానే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవనవసరం లేదు. విమర్శిస్తున్న వారిని వాటిపై వివరణ అడగడం మంచిది. అప్పుడే అపార్థాలు తొలగుతాయి. అవతలివారేం చెబుతున్నారో పూర్తిగా విన్న తర్వాత మీ అభిప్రాయాన్ని మీరు పాటించే విధానాలను వివరించాలి. అప్పుడే విమర్శలకు మరోసారి తావుండదు.

**పొరపాటును..** ఏదైనా పొరపాటు జరిగితే దాన్ని ధైర్యంగా స్వీకరించాలి. అవతలివారిపై రుద్దడానికి ప్రయత్నించి తప్పించుకోవాలని చూడకూడదు. దానికి పూర్తిగా మనం బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అప్పుడే పరిష్కారం ఆలోచించడానికి కూడా వీలుంటుంది. భవిష్యత్తులో అటువంటి పొరపాటు మరోసారి చేయకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. అంతేకాదు ఈ ప్రవర్తనతో కెరియర్‌లో ఎదుగుదలతోపాటు అవతలివారి మనసులో నమ్మకాన్ని సంపాదించొచ్చు. ❑

# భారతం పంచమవేదం

**మహాభారతం** మనకెన్ని పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యవసానలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. మహాభారతం మనకెన్ని పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యసనాలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. కనుక అలా కావద్దని సూచిస్తుంది. దాయాదులు స్నేహంగా ఉండాలే గానీ ప్రతీకారాలకు పోతే దుర్యోధనుడిలా నాశనమైపోతారన్న నీతి బోధపడుతుంది. ధృతరాష్ట్రుడిలా మితిమీరిన పుత్రప్రేమ చూపితే అనాథల్లా మిగులుతారని పాఠం చెబుతుంది. భీష్ముడంతటి వీరుడైనా, విద్యావంతుడైనా చెడుపక్షాన నిలబడితే శిఖండి వంటి అల్పుడు కూడా హతమార్చగలడని బోధిస్తుంది. మహావీరుడైన కర్ణుడు చెడు స్నేహం వల్ల మరణం పాలైన నీతిని ఉద్బోధిస్తుంది. తనకు తెలిసిన సగం విద్యతో పద్మవ్యూహంలోకి పరుగులు తీసిన అభిమన్యుడి మరణం తొందరపాటు ఎన్నటికీ హితం కాదన్న నీతిని ఉపదేశిస్తుంది. పరిచారికా వృత్తిలో ఉన్న ద్రౌపది వివాహిత అని తెలిసి కూడా రాజాధికార గర్వంతో ఆమెని అనుభవించాలని ప్రయత్నించి చనిపోయాడు కీచకుడు. రక్షించాల్సిన యజమాని భక్షించాలని చూస్తే నీచమరణం తప్పదనే హెచ్చరిక అది. ఇలా ఉద్బోధలో, ఎన్నెన్ని పాఠాలో!



అలాగే విదుర నీతి, సంజయరాయబారం, భీష్మహితం, భగవద్గీత. ఇలా ధర్మోపదేశాలు, సత్యావిష్కరణలతో మహాభారతం పంచమవేదమయ్యింది. కనుకనే చదివితే భారతమే చదవాలన్న నానుడి పుట్టింది. ❑

ఆధ్యాత్మికం

## కొండలను అక్రమంగా తవ్వేస్తున్నారు

**-లక్షల్లో ఆర్జిస్తున్న అక్రమదారులు**
**-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



ఆమదాలవలస, జూలై 14 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలంలో కొండలను కొందరు అక్రమార్కులు కొండను పూర్తిగా తవ్వేసి సైలాడ రెవెన్యూ పరిధిలోని చిట్టివలస సమీపంలో కొండలా పూర్తిగా కరిగిపోతున్నాయి. కొందరు గుత్తేదారులు ఇష్టానుసారంగా వీటిని తవ్వేసి ట్రాక్టర్లతో తలరిస్తూ అధిక మొత్తంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. సైలాడ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 183లో 230 ఎకరాలకు పైగా కొండలు ఉన్నాయి. వీటిని సంగమేశ్వరస్వామి కొండలుగా పిలుస్తారు. గాజుల కొల్లివలస, సైలాడ, దివంజిపేట, చిట్టివలస ప్రాంతాల వరకూ ఈకొండ విస్తరించి ఉన్నాయి. ఈ గ్రామాలకు అనుసరించి ఒక పక్క ఎర్ర కొండలు, మరోపక్క నల్ల కొండలు ఉంటాయి. ఈ రెండు కొండలను గుత్తేదారులు జెసిబిలతో పట్టపగలు తవ్వేస్తున్నా అడిగేవాడు లేడని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఈ కొండను జగనన్న కాలనీకి పూర్తిగా తవ్వేసి లేఅవుట్‌కు వినియోగించి ఇతర ప్రాంతాల నుంచి తెచ్చినట్లు నమోదు చేసి బిల్లులు స్వాహా చేశారనే విమర్శలు వున్నాయి. ఈ కంకరకు విపరీతంగా గిరాకీ ఉండడంతో గుత్తేదారులు ఒక ట్రాక్టర్ మట్టి రూ.1800లోడు పలుకుతుంది. ఈ మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈకొండ రూపురేఖలు లేకుండా గుత్తేదారులు చేశారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యహరించడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ కొండకు అనుసరించి సచివాలయం ఉన్నప్పటికి గుత్తేదారులు ఏ మాత్రం తగ్గడం లేదని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం కొల్లివలసలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ఉన్నప్పటికి అధికారులు అందరూ వస్తున్నారని గుత్తేదారులకు తెలిసినప్పటికి ఎప్పటిలాగే ఆ కొండను తవ్వి ట్రాక్టర్లు ద్వారా యధావిధిగా మట్టిని తరలించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అప్పట్లో శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఈ కొండను పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కాని ఈ కొండ నేడు పూర్తిగా రూపురేఖలు లేకుండా పోయిందని పరిసర ప్రాంత ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లాకలెక్టర్ చొరవ తీసుకుని ఈకొండను తవ్వుతున్న అక్రమదారులపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోండి : ఎంపీపీ



నందిగాం, జూలై 14 ప్రభాతవార్త

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అందుబాటులో ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖాధికారి శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్‌లో కొన్ని చోట్ల రైతులు వేసిన వరి విత్తనాలు మొలకెత్తలేదని దీనిపై వివిఎలు ద్వారా గ్రామాల్లో సమాచారం సేకరించాలని సూచించారు. అలాగే రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు పలువురు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ బస్సు యాత్రను జయప్రదం చేయాలి

పలాస, జూలై 14 ప్రభాతవార్త




పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 16వ తేదీన జరగనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు లోడగల కామేష్ కోరారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసి రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచకపాలనను అంతమొందించడానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో బస్సు యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పర్చాలనే ఉద్దేశ్యంతో నడుం బిగించారు. కావున నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## మందసలో జగనన్న సురక్ష



మందస, జూలై 14 ప్రభాతవార్త

మండలం బెల్లుపటియా, హోన్నాళి, సిద్ధిగాం పంచాయతీలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిర్ణయం మేరకు సర్పంచ్‌లు గున్న రమణ, అగ్గున రమణమ్మ, అనసూయ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రమ్మతో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు. నిస్వార్ధంగా గత నాలుగేళ్ల సిఎం జగనన్న సంక్షేమ పాలనలో 90శాతం అర్హులైన వారికి డిబిటి ద్వారా బటన్ నొక్కి పథకాలు అందించడం జరుగుతుంది. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతనిధులు, గ్రామ ప్రజల సమక్షంలో బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసి సాంకేతిక కారణాలను సరిచేసి 11 రకాలైన సర్టిఫికేట్‌లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జగన్నాయకులు, హోన్నాళి ఎంపీటీసీ మల్లికో సుశీల, ఈఓపిఆర్‌డి ప్రకాష్, సచివాలయం సిబ్బంది వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంకితభావం కలిగిన ప్రజాసేవకుడు డాక్టర్ కణితి

శ్రీకాకుళం, జూలై 14 ప్రభాతవార్త



తన నియోజకవర్గంలో డాక్టర్ కణితి విశ్వనాధం ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడానికి అవిశ్రాంతంగా పని చేసి అంకితభావం కలిగిన ప్రజాసేవకుడని పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఏప్రిల్ 15న డాక్టర్ కణితి విశ్వనాధం మరణించగా వారిని కోల్పోయినందుకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పార్లమెంట్‌లోఎంతో గౌరవించబడ్డారని, తన పని ద్వారా మన సమాజానికి గణనీయమైన కృషి చేశారని అన్నారు. డాక్టర్ కణితి విశ్వనాధం గౌరవార్ధం రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఆయన స్మృతిని గౌరవించుకోవడానికి పార్లమెర్ లోక్‌సభ ద్వారా అతని కుటుంబ సభ్యులకు మరియు ప్రియమైనవారికి సానుభూతిని తెలియజేయడానికి ఒక్క క్షణం మౌనం పాటించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కోరినట్లు తెలిపారు. ఇది ఒక గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషికి సంతాపాన్ని తెలియజేయడానికి, అతను వదిలిపెట్టిన వారసత్వానికి నివాళులు అర్పించడం మన కర్తవ్యమని తెలిపారు. శాస్త్రవేత్తలకు, ఇంజనీర్లుకు అభినందనలు:దేశ ప్రతిష్టను పెంపొందించేలా చంద్రునిపైకి పయనం అవుతున్న చంద్రయాన్3ను దిగ్విజయంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశించిన సందర్భంగా ఈ అద్భుతమైన మిషన్‌లో పాలుపంచుకున్న ప్రతి శాస్త్రవేత్తకు, ఇంజనీర్లుకు పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుభాభివందనలు తెలిపారు.

## అన్ని రకాలైన చెల్లింపులు ఆన్‌లైన్‌లో చెల్లించవలెను

శ్రీకాకుళం, జూలై 14 ప్రభాతవార్త

రవాణాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు వాహనదారులందరూ ఆ శాఖకు సంబంధించిన అన్ని రకాలైన చెల్లింపులు, చెక్‌పోస్టు వద్ద చెల్లించే చెల్లింపులు (తాత్కాలిక పర్మిట్లు, వాలంటరీ టాక్స్‌లు, అపరాధ రుసుంలు) కూడా అన్‌లైన్‌లో ద్వారా మాత్రమే చెల్లించాలని జిల్లా ఉపరవాణాశాఖ కమీషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు సద్వినియోగం చేసుకోండి

నరసన్నపేట, జూలై 14 ప్రభాతవార్త



నిరేపేదలకు వైద్యసేవలు అందించే దిశగా ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నరసన్నపేట మండలం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శిరీష తెలిపారు. శుక్రవారం తామరాపల్లి సచివాలయంలో వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశామన్నారు. అలాగే శిబిరానికి రాలేని రోగులకు ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేపట్టామని స్పష్టం చేశారు.

## వలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలు సరికావు

**ఎమ్మెల్యే రెడ్డి శాంతి**




పాతపట్నం, జూలై 14 ప్రభాతవార్త

ఇటీవల బహిరంగ సమావేశంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో అప్పటి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను, ఇబ్బందులను తెలుసుకున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలను సకాలంలో అవినీతి రహితంగా రాజకీయాలకు అతీతంగా అందించేందుకే బృహత్తరమైన వలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామస్వరాజ్యాన్ని అందించారని చెప్పారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సుమారు 1500 మంది వలంటీర్ల తరపున ఒక మహిళా ఎమ్మెల్యేగా పవన్‌కళ్యాణ్ తక్షణమే వలంటీర్లందరికీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల అపహరణకు వలంటీర్ల డేటాను సాకుగా చూపుతూ విమర్శలు చేయడం వల్ల వలంటీర్లు, వారికుటుంబాల మనోభావాలను దెబ్బ తీస్తున్నారి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కొండాల అరు ్జనుడు, వైకాపా నాయకులు బి.నారాయణమూర్తి, ఎరుకోల వెంకటరమణ, మద్దు తాతయ్య, మంచు చంద్రయ్య, తూలుగు ప్రవీణ్, మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.


## ట్రిబుల్ ఐటీలో సత్తా చాటిన డీజీపురం విద్యార్థినులు

సంతబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థునులు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఈ పాఠశాలలో టెన్త్ టాపర్స్‌గా నిలిచి 574 మార్కులు సాధించిన కానూరు సాధనప్రియ నూజివీడు ట్రిబుల్ ఐటీలో సీటు దక్కించుకుంది. అలాగే 573 మార్కులు సాధించిన కింజరాపు కావ్యశ్రీ, 561 మార్కులు సాధించిన కొన్న చాందిని శ్రీకాకుళం క్యాంపస్ నందు సీట్లు సాధించారు. వీరంతా రైతు కుటుంబానికి చెందిన పేద విద్యార్థులు పాఠశాల హెచ్‌ఎం కోత చైతన్య, ఉపాధ్యాయులు విద్యార్థునులను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందడం గొప్ప విషయమని అక్కడ కూడా మరింత బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, సిఆర్‌పి గిరి, రోజా దయాసాగర్, కమిటీ సభ్యులు, విద్యార్థినిలను, తల్లిదండ్రులను అభినందించారు.







## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

**టెక్కలి ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి**

సంతబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలో నువ్వులాడ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉమ్మిలాడ సర్పంచ్ కెల్లి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దువ్వాడ వాణి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు లేవని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నారని ఆమె అన్నారు. పేదలే ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందంచే ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలు ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, మండల గృహసారధుల కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, ఎస్‌బి కొత్తూరు సర్పంచ్ ఉప్పాడ సునీత, పంచాయతీ విస్తరణాధికారి శశిభూషణరావు, పలువురు సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషితోనే గొట్టిపల్లి ఏరియా అభివృద్ధి సాధ్యం



కొత్తూరు, జూలై 14 ప్రభాతవార్త

పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి కృషితోనే మారుమూల గిరిజన గొట్టిపల్లి ఏరియా అధికంగా అభివృద్ధి చెందినట్లు ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గొట్టిపల్లి ఏరియాకు చెందిన పలువురు గిరిజనులు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గొట్టిపల్లి ఏరియాలో వైకాపా ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సహాయ సహకారంలతో మారుమూల గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరిగాయని గొట్టిపల్లి ఏరియా వైకాపా నేతలు, ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇటీవల గొట్టిపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గైర్హాజరై బహిష్కరిస్తున్నట్లు ప్రతికా ప్రకటన చేయడం పట్ల ఏరియాకు చెందిన పలువురు గిరిజన వైకాపా నేతలు తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అండతో జగన్మోహన్‌రెడ్డి సహకారంతో గిరిజన ప్రజలందరి సహకారంతో గొట్టిపల్లి సర్పంచ్‌గా గెలిచి టీడీపీతో చేతులు కలిపి పంచాయతీ నిధులు ఆరు లక్షలున్నా ఖర్చుకు నోచుకోని పరిస్థితిలో ఉన్న సర్పంచ్ మాకొద్దు అంటూ ప్రజలందరూ ఈ సందర్భంగా బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో పాలు పంచుకోకపోవడం సర్పంచ్ విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల పర్యటనలో గడపగడపకు మన ఫ్రభుత్వం కార్యక్రమంలో మండలంలోనే అత్యధికంగా 1827 ధృవపత్రాలు జారీ చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని నెట్‌వర్క్ లేని ప్రాంతంలో ఇంతటి సంక్షేమం అందించడం గొప్ప విషయమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలు, ప్రజల బాగోగులు తెలుసుకోవడం చరిత్రలో ఇదే మొదటిసారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిమ్మక మోహనరావు, మాజీ సర్పంచ్ సొంబురు, వైస్ సర్పంచ్ నిమ్మక చినబాబు, ఆర్‌బికె కన్వీనర్ రంగయ్య, వార్డు మెంబర్లు సవర బంగారుబాబు, నిమ్మక నరసింహులు, నిమ్మక కురువయ్య, సవర నాగేశ్వరరావు, కడగాన శ్రీను, వాలంటీర్లు, ఎం.భాస్కరరావు, ఎ.ఆనంద్, కారిగూడ పంచాయతీ సర్పంచ్ లోది ఉపసర్పంచ్ సింహాద్రి మాజీ సర్పంచ్ సవర అప్పారావులు కూడా పాల్గొన్నారు.

## అమ్మవారికి చీర, సారే సమర్పించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూలై 14 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామదేవత శ్రీనీలమణి దుర్గ అమ్మవారికి చీర, సారేను సమర్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా 150మంది ముత్తయిదువులకు పసుపు, కుంకుమలతో పాటు చీరలను కుటుంబ సభ్యుల చేత అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలగ మండల ఛైర్మన్ వాసుదేవరావు మరియు పాలక మండలి సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపీపీ



సోంపేట, జూలై 14 ప్రభాతవార్త

మండలం కొర్లాం గ్రామ పంచాయతీ పరిధిలో డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ వారి సౌజన్యంతో కొర్లాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను పునర్నిర్మాణం చేసి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ కొర్లాం పిహెచ్‌సి గతంలో కాకుండా ఇప్పుడు అన్ని రకాల మందులు, 68 రకాల పరీక్షలు, కార్పోరేట్ స్థాయిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నందున వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేసి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేటట్టు చేయాలని అన్నారు. ఈ కార యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ హెడ్ శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పవన్‌కుమార్ చౌదరి, అసోసియేషన్ డైరెక్టర్ జోగారావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.సురేష్, సర్పంచ్‌లు జోగారావు, శంకర్, శ్రీకృష్ణ, మోహన్, పాపారావు, ఢిల్లీ, వైద్యాధికారులు బి.సౌజన్య, వందిత తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు

సోంపేట, జూలై 14 ప్రభాతవార్త



అధికారుల తప్పుడు నివేదికల వలన ప్రకృతి సహజసిద్ధమైన మండలం బారువ బీల సాగుభూముల్లో 2010 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతులిచ్చింది. ఈ ప్రతిపాదనను పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఉద్యమం దేశ రాజధాని జంతర్ మంతర్‌లో బహిరంగ సభగా మారింది. ఈ సభలో ఈ ప్రాంత ప్రజలు సమస్యలను ప్రకృతిపరమైన బీల చిత్తడి నేలల సారాన్ని ఈ ప్రాంత ఉద్యమ నాయకులు మాదిన రాఘవయ్య, తెప్పల ధర్మారావు, బీన ఢిల్లీరావు సభకు అధ్యక్షత వహించిన మేధాపాట్కర్, అగ్నివేష్‌కు వివరించారు. ఈ ఉద్యమాన్ని అణచి వేయాలని పోలీసులు 2010 జూలై 14న జరిపిన కాల్పుల్లె గొనప కృష్ణమూర్తి, గున్న జోగారావు, బెందాళం కృష్ణమూర్తిలు అమరులయ్యారు. అమరవీరుల వర్ధంగా సందర్భంగా బీలలో ఉన్న వారి విగ్రహాలకు అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ సీపాన గుణవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బీసీల అభ్యున్నతికి పాల్పడిన ఆర్.కృష్ణయ్య, జ్యోతిరాజ్ పూలే ఫ్లేక్సీలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మోటార్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు పిట్ట హేమసుందరరావు, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మోహనరావు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు మెరుగైన సేవలు



ఆమదాలవలస, జూలై 14 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్గి అందుబాటులోకి తీసుకు వచ్చారని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో గాజుల కొల్లివలస గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఈకార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సచివాలయ పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించే వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ అమర్‌నాథ్, ఈఓపిఆర్‌డి లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి దుప్పల పార్ధసారధి, బగాది నాగరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## అడవులే అన్నింటికి మూలాధారం : ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యశస్వి

పాతపట్నం, జూలై 14 ప్రభాతవార్త



స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో భూమిని రక్షించుట అనే పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వన్యప్రాని సంరక్షణ మరియు అడవులను కాపాడుట అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యశస్వి, బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడు తమ కనీస అవసరాలను తీర్చుకునే విధంగా తమకు తామే ముందుకు వచ్చి అడవులను కాపాడుకోవాలని, అన్నింటికీ మూలాధారం అడవులేనని వారు పర్యావరణ ప్రాముఖ్య గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమకు ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగరాజు, ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశక్తి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మహిళా నాయకులు



కోటబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మహాశక్తి అవగాహన కార్యక్రమం, మహాశక్తి ప్రచార రథ యాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ అవగాహన కార్యక్రమానికి మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు. అనంతరం టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను కలుసుకున్నవారిలో రాష్ట్ర టీడీపీ మహిళా నాయకురాలు వెలమల విజయలక్ష్మి, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, కోటబొమ్మాళి మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, డి.అన్నపూర్ణ, తదితరులు కలుసుకున్నారు.వీరందరూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూలై 14 ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. 11 రకాల వివిధ ధృవపత్రాలు అవసరమైన వారికి ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నప్పటికి ఇంకా ప్రజలకు చేరువై వారి సమస్యలు పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని వారు అన్నారు. అర్హులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దుక్క రోజారామకృష్ణరెడ్డి, సర్పంచ్ ఆర్.సావిత్రమ్మ, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, శివారెడ్డి, విఆర్వో రాము, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్న వారిలోఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.